మన
# నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A4284

www.manananationalistvoice.com epaper.manananationalistvoice.com



రిపోర్టర్లు కావలెను
మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 నంబర్లకు
వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.



ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 203 | 29 బుధవారం, జూలై 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం




## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

- ప్రజావాణిని పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్,జూలై28మన కర్తవ్యం**

ప్రజా సమస్యలకు వేగవంతమైన పరిష్కారం అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని హైదరాబాద్ జిల్లా ఇంచార్జి, బీసీ సంక్షేమం మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం ప్రజా భవన్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. ప్రజావాణికి వచ్చిన ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించి, సంబంధిత అధికారులతో నేరుగా ఫోన్‌లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రధానంగా భూ సమస్యలు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, 2ఃఊఐ గృహాలు, రెవెన్యూ, మున్సిపల్, సంక్షేమం తదితర వివిధ శాఖలకు సంబంధించిన ఫిర్యాదులపై సమీక్ష నిర్వహించి, అర్హులైన ప్రతి దరఖాస్తుదారుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రవాసి ప్రజావాణి ద్వారా విదేశాల్లో ఉపాధి, ఉద్యోగాలు, ఇతర కారణాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న తెలంగాణ ప్రజల వినతులను కూడా మంత్రి పరిశీలించి, సంబంధిత శాఖల సమన్వయంతో వీలైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజావాణిలో ప్రజల నుంచి ప్రతిరోజూ అందుతున్న వినతులు, వాటి పరిష్కార స్థితి, శాఖల వారీగా తీసుకుంటున్న చర్యలపై మంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు.

## బిఆర్ఎస్ పాలనపై కవిత క్షమాపణలు స్వాగతిస్తున్నాం

కెసిఆర్ అసెంబ్లీకి వస్తే గౌరవిస్తాం: శ్రీధర్ బాబు

**హైదరాబాద్,జూలై28మన కర్తవ్యం**



బీఆర్ఎస్ పాలనపై టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత క్షమాపణలు చెప్పడాన్ని స్వాగతిస్తున్నామని పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. గత పాలకులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేయాలని కవితకు ఆయన స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో ఇష్టాగోష్టిగా మాడారు. బీఆర్ఎస్ నేతలు డబుల్ 420 అని అభివర్ణించారు.బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి రావాలని తాము కోరుకుంటున్నామని అన్నారు. అసెంబ్లీకి వస్తే ఆయన మర్యాదకు ఇబ్బంది రానివ్వమని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. హైడ్రా మంచిదని సాధారణ ప్రజలు చెబుతున్నారని తెలిపారు.

## హామీల అమలులో కమిటీలదే కీలక పాత్ర

హామీలు అమలయ్యేలా చూడాల్సిన బాధ్యత వారితే

హామీల అమలు కమిటీల సమావేశంలో స్పీకర్ ప్రసాద్ కుమార్

**హైదరాబాద్,జూలై28మన కర్తవ్యం**



పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వ హామీల అమలు కమిటీల పాత్ర చాలా గొప్పదని శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శాసనసభ సమావేశాల సందర్భంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే విదంగా చూడాల్సిన బాధ్యత హామీల కమిటీదని అన్నారు. ఆవిధంగా పనిచేయాలని సూచిస్తున్నాను. నియామాల కమిటీ శాసనసభ సక్రమమైన, సమర్ధవంతమైన ,ప్రజాస్వామ్య బద్ధమైన నిర్వాహణలో అత్యంత కీలకమైన పాత్రను పోషిస్తుందన్నారు. శాసనసభ భవనంలోని స్పీకర్ ఛాంబర్ లో మంగళవారం శాసనసభ ప్రభుత్వ హామీల అమలు కమిటీ , శాసనసభ యొక్క నియమాల కమిటీ , శాసనసభ యొక్క నైతిక విలువల కమిటీల ప్రారంభ సమావేశం జరిగింది. శాసన సభాపతిగడ్డం ప్రసాద్ కుమార్ , శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, శాసనసభ హామీల అమలు కమిటీ చైర్మన్ పటోళ్ల సంజీవరెడ్డి, సభ్యులు జె. అనిరుధ్ రెడ్డి, జారే ఆదినారాయణలు హాజరయ్యారు. రూల్స్ కమిటీ సమావేశానికి కమిటీ సభ్యులు దానం నాగేందర్, తూడి మెఘారెడ్డి, భూక్యా మురళి నాయక్, హాజరయ్యారు. శాసనసభ నైతిక విలువల కమిటీ చైర్మన్ రేపూరి ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి ,కౌన్సిల్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు, అసెంబ్లీ సెక్రటరీ రేండ్ల తిరుపతి పాల్గొన్నారు.

## భూ వివాదాల్లేని తెలంగాణ నిర్మాణంలో రీ-సర్వే కీలక ఘట్టం

- ప్రజలకు పూర్తి అవగాహన కల్పిస్తూ గ్రామసభలు నిర్వహించాలి
- రీసర్వేకు కలెక్టర్లు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి
- నిర్ధేశిరచిన గడువులోగా రీసర్వే పూర్తి చేయాలి
- అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశం



**హైదరాబాద్,జూలై28మన కర్తవ్యం**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన భూముల రీ-సర్వే కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో అమలు చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార / పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు ప్రతి భూమికి స్పష్టమైన హద్దులు, ప్రతి సర్వే నంబర్‌కు భూదార్ గుర్తింపు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలోని తన కార్యాలయంలో రీ-సర్వే జరుగుతున్న గ్రామాల్లో పురోగతి, ప్రజల స్పందన, ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై రెవెన్యూ, సర్వే అధికారులతో మీక్షించారు.



## పరీక్షల సంస్కరణల బిల్లుకు మద్దతు ఇస్తాం

గతంలో జరిగిన తప్పలపై వివరణ ఇవ్వాల్సిందే

మహిళా బిల్లుతో డీలిమిటేషన్ చేర్చి గందరగోళం చేస్తున్నారు

అధికారంలోకి రాగానే హైడ్రాను బంగాళాఖాతంలో వేస్తాం

మీడియా సమావేశంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

**న్యూఢిల్లీ,జూలై28మన కర్తవ్యం**

మంచి ఉద్దేశంతో పరీక్షల సంస్కరణల బిల్లు తీసుకొస్తే బీఆర్ఎస్ మద్దతు ఇచ్చి స్వాగతిస్తుందని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పష్టం చేశారు. మంగళవారం న్యూఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కొత్త బిల్లులు తీసుకురావడానికి ముందు గత తప్పుల నుంచి ఏమి నేర్చుకుందో ప్రజలకు చెప్పాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఎన్డీయే ప్రభుత్వ హయాంలో ఐదుసార్లు పేపర్ లీక్‌లు జరిగాయని.. అందులో ధర్మేంద్ర ప్రధాన్ విద్యాశాఖ మంత్రిగా మూడుసార్లు జరిగాయని వివరించారు. ప్రస్తుతం దేశానికి జవాబుదారీతనం, పారదర్శకత , దీర్ఘకాలిక సంస్కరణలు అవసరమని పేర్కొన్నారు.

## రైతుకు సాంకేతికత చేరవేయడమే లక్ష్యం

- వందఎపిసోడ్లు పూర్తి చేసుకున్న రైతునేస్తం
- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

**హైదరాబాద్,జూలై28మన కర్తవ్యం**

రైతు చెంతకు నూతన సాంకేతికతే 'రైతునేస్తం' లక్ష్యమని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం రైతునేస్తం 100వ ఎపిసోడ్‌ను ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పాల్గొని ప్రసంగించారు. రైతు - శాస్త్రవేత్త - అధికారుల అనుసంధానానికి దేశంలోనే తొలి డిజిటల్ వేదిక రైతునేస్తమని అన్నారు. 2024 మార్చి 6న ప్రారంభమైన రైతునేస్తం.. నేడు 100 ఎపిసోడ్లు పూర్తి చేసుకుందని తెలిపారు. ఇప్పటివరకు 27.30 లక్షల మందికి పైగా రైతులకు ప్రయోజనం చేకూరినట్లు వెల్లడించారు. ప్రతి మంగళవారం రైతుల ప్రశ్నలకు ప్రత్యక్షంగా శాస్త్రవేత్తలు సమాధానాలు ఇస్తున్నారని మంత్రి తెలిపారు. ఎల్-నినో సవాళ్లను ఎదుర్కోవడంలో రైతునేస్తం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అధిక నీరు అవసరమయ్యే వరి సాగుపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయిల్ పామ్, ఉద్యాన, తక్కువ నీటితో సాగయ్యే పంటలపై దృష్టి సారించాలన్నారు.




## భవిష్యత్‌లో పేపర్ లీకులకు అడ్డుకట్ట

గతంలో లీకులు జరిగినా చర్యలు తీసుకోని ప్రభుత్వాలు

లోక్‌సభలో బిల్లుపై చర్చలో కేంద్రమంత్రి జితేంద్ర సింగ్

**న్యూఢిల్లీ,జూలై28మన కర్తవ్యం**



భవిష్యత్‌లో పేపర్ లీక్‌లు అరికట్టేందుకే యాంటీ పేపర్ లీక్ బిల్లును తీసుకువస్తున్నట్లు కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ స్పష్టం చేశారు. మంగళవారం యాంటీ పేపర్ లీక్ బిల్లుపై లోక్‌సభలో చర్చలో మాట్లాడుతూ.. దేశ చరిత్రలోనే ఈ చట్టం ఒక మైలురాయిగా నిలుస్తుందని జితేంద్ర సింగ్ అభివర్ణించారు. విద్యార్థుల భవిష్యత్ కోసం మోదీ కృషి చేస్తున్నారని వివరించారు. దేశవ్యాప్తంగా పేపర్ లీక్‌లు జరుగుతున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలోనూ ఆర్ఆర్‌బీ పేపర్ లీక్ అయ్యిందని గుర్తు చేశారు.

## రాజీనామాకు ముందు...ధర్మేంద్ర శాఖ మార్పు

## ఊహాగానాలు తోసిపుచ్చిన బిజెపి ప్రతినిధి

**న్యూఢిల్లీ,జూలై28మన కర్తవ్యం**




కేంద్ర మాజీ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు ముందు శాఖను మారుస్తారని అనేక వార్తలు, ఊహాగానాలు వచ్చాయి. ముఖ్యంగా ఆయనను మరో శాఖకు మార్చాలని ప్రభుత్వం ప్రతిపాదిం చిందని, దానిని కాక్రోచ్ జనతా పార్టీ తిరస్కరించడంతోనే ఆయన రాజీనామా చేయాల్సి వచ్చిందని ప్రచారం జరిగింది. అయితే, ఈ వార్తలను భాజపా ఖండించింది. అవి పూర్తిగా నిరాధారమైనవని, కల్పితమైనవని పేర్కొంది. ఈ అంశంపై భాజపా అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ప్రజల్లో గందరగోళం సృష్టించేందుకు కొందరు ఉద్దేశపూర్వకంగా చేసిన ప్రయత్నమే ఇది అని అన్నారు. ప్రధాన్ మంత్రిత్వ శాఖ మారుస్తామన్న ప్రతిపాదనేదీ కేంద్రం చేయలేదని తెలిపారు. ఇవన్నీ నిరాధార కథనాలేనని కొట్టిపారేశారు. కేవలం సంచలనాల కోసం ఇలాంటి అసత్య వార్తలను వ్యాప్తి చేయవద్దని హితవు పలికారు. నీట్ పేపర్‌లీక్‌పై ఆందోళనల నేపథ్యంలో జులై 25న ప్రధాన్ తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.

# ప్రశ్నపత్రాల లీకేజీలకు కారకులను కఠినంగా శిక్షించాలి

అప్పట్లో గ్లోబరీనాపై చర్యలు తీసుకోకపోవడంతో సమస్య

గ్లోబరీనా అక్రమాలు సీబీఎస్ఈకి విస్తరించాయి

కేసీఆర్ పెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.8 వేల కోట్లు

ఇకనుంచి సకాలంలో ఫీజుల చెల్లింపునకు చర్యలు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి

02





# జర్నలిజం ముసుగులో బెల్ట్ షాప్

ఇలాంటి వ్యక్తుల వల్ల జర్నలిజ వ్యవస్థకే మచ్చ

నాపై ఆరోపణలు చేసిన నాయకుల గత చరిత్ర ప్రజల అందరికీ తెలుసు

నా ఎదుగుదలను ఓరువలేకనే నాపై తప్పుడు ఆరోపణలు

రాజకీయ కుట్రలో భాగంగానే దేవేందర్ నగర్ లో అఖిలపక్షం సమావేశం

తప్పుడు ఆరోపణలతో బెదిరిస్తే భయపడే ప్రసక్తే లేదు?

ఈ అఖిలపక్ష నాయకులు బెల్ట్ షాప్ లపై ఎందుకు ప్రశ్నించలేదు?

నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్న ప్రతి ఒక్కరిపై త్వరలో పరువు నష్టం కేసు నమోదు చేస్తాను.. కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జేన్న రాజు...

**మన కర్తవ్యం మేడిపల్లి జూలై 28**

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని దేవేందర్ నగర్ కాలనీ లోని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జెన్న రాజు, పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,కొంతమంది రాజకీయ నాయకులు నాపై తప్పుడు ఆరోపణలు చేస్తూ గత నెల రోజుల కింద ఈ దేవేందర్ నగర్ కాలనీలో ఒక ఇంటి గృహప్రవేశం కార్యక్రమంలో జరిగిన సంఘటన దానికి నాకు సంబంధం ఉందని నోటికొచ్చినట్లు, మాట్లాడుతూ.. రాజకీయ నాయకులు మాట్లాడుతున్నారని. నాపై తప్పుడు ఆరోపణలు చేస్తూ పోలీసుల పై ఒత్తిడి చేసి కుట్రతో నాపై కేసు నమోదు చేయించారని. ఆదివారం రోజున దేవేందర్ నగర్ కాలనీ లో అఖిలపక్షం పేరుతో సమావేశం ఏర్పాటు చేసి వివిధ పార్టీల నాయకులను పిలిపించి, నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్న ప్రతి ఒక్కరిపై త్వరలో పరువు నష్టం, కేసు నమోదు వేస్తా అని అన్నారు. నేను మా తమ్ముడు ఈ దాడి జరిగిన సంఘటనలో లేము అని గత నెల క్రిందనే పత్రిక సమావేశంలో తెలపడం జరిగింది. అయినా కొంతమంది బోడుప్పల్ రాజకీయ నాయకులు కుట్రతో, నా ఎదుగుదలను చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారం చేస్తున్నారు. గొడవ జరగడానికి కారణం ఒక 65 సంవత్సరాలు వృద్ధుడు యాకయ్య, గృహప్రవేశం ఇంటి యజమానితో గొడవ ఎందుకు వచ్చిందో ఒక్క రాజకీయ నాయకుడు ఇప్పటివరకు నిజాయితీగా చెప్పలేదు. ఆ వృద్ధుడిపై దాడి జరిగిన సంఘటన కొంతమంది మహిళలు మీడియా ద్వారా కూడా ప్రకటించినారు. ఆ వృద్ధుడు గృహప్రవేశం ఇంటి యజమానిని తిట్టిన సిసి ఫొటోస్ ఎందుకు బయటకు పెట్టడం లేదు. ఆ వృద్ధుడిపై దాడి జరిగిన సిసి ఫొటోస్ వీడియోలు, ఎందుకు బయట పెట్టకుండా రిపోర్టర్ ముసుగులో ఉన్న వ్యక్తి ఆ బెల్ట్ షాప్ యజమాని రాజకీయం చేస్తూ, తప్పుడు ఆరోపణలు సృష్టించి, నిజం బయటపడితే బెల్ట్ షాప్ పై కేసు నమోదు అవుతుంది. దేవేందర్ నగర్ లో అఖిలపక్షం పేరుతో సమావేశం ఏర్పాటు చేసి ఇక్కడికి వచ్చిన రాజకీయ నాయకులు గతంలో దాడులు చేయలేదా, వాటి యొక్క వివరాలు నా దగ్గర ఉన్నాయి, కబ్జాలు చేసి అమ్ముకున్న పత్రాలు కూడా ఉన్నాయి, ఇక్కడికి వచ్చి పేద ప్రజల ముందు ఏమి ఎరగనట్టు నిజాయితీగా ఉన్నట్టు, వారిపై ఎలాంటి కేసులు లేనట్లు, నోటికొచ్చినట్లు మాట్లాడుతే... బెదిరిస్తే భయపడే ప్రసక్తేలేదని , రిపోర్టర్ ముసుగులో



బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న వ్యక్తిపై మరియు నాయకులపై త్వరలో మీ బండారమంతా మీ అవినీతి అంతా బయట పెట్టి తేల్చుకుంటా, అని తెలిపారు. అఖిలపక్షం సమావేశంలో దేవేందర్ నగర్ కాలనీ లోని నివసించే ప్రజలు లేరు. ఒక పదిమంది, తప్ప , బోడుప్పల్ లోని మిగతా కాలనీ వాళ్ళంతా రావడం జరిగింది. ఇక్కడ గల్లీకో బెల్ట్ షాపు ఉన్న సంగతి ప్రతి రాజకీయ నాయకునికి తెలుసు గొడవ ఎందుకు వచ్చింది...? ఆ సమస్య ఎత్తడం లేదు. విష్ణు గౌడ్, రిపోర్టర్ కాదు ఒక బెల్ట్ షాపు నడుపుకునే యజమాని, ఆ విషయం ప్రతి రాజకీయ నాయకునికి తెలిసిన అయినా, నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. ఎందుకంటే ఇక్కడ కొంతమందికి గతంలో రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు తో కొనుక్కున్నవారు. వారి యొక్క స్థలాలను, బోడుప్పల్ కు సంబంధించిన కొంతమంది రాజకీయ నాయకులు వాటిని తప్పుడు సంతకాలతో నోటరీ ద్వారా మళ్లీ అమ్ముకొని సొమ్ము చేస్తూంటారు. గతంలో కొనుక్కున్న రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ యజమానులు, నా దగ్గరికి వచ్చి ఇండ్లు కట్టియమని అడుగుతే వారి యొక్క స్థలంలో ఇండ్లు నిర్మించడం జరిగింది. బోడుప్పల్ రాజకీయ నాయకులు వాళ్లు చేసిన నోటరీ కొనుక్కున్నవారు. స్థలం దగ్గరికి రానివ్వకుండా వెళ్లగొట్టడంతో, ఈ బోడుప్పల్ రాజకీయ నాయకులు కొంతమంది, నాపై కక్ష కట్టి నా రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేకనే ఈ ఆరోపణలు చేస్తున్నారు. త్వరలో ఆధారాలతో వీరి బండారం బయటపెడతా అని పత్రిక సమావేశంలో తెలిపారు.

## ధాన్యం కొనుగోళ్లలో 700 కోట్ల కుంభకోణం!

## - బీజేపీ రాష్ట్ర నాయకులు గొట్టి ముక్కుల సురేష్ రెడ్డి సంచలన ఆరోపణలు

**సుల్తానాబాద్ జులై-28 మన కర్తవ్యం**

సుల్తానాబాద్, పెద్దపల్లి నియోజకవర్గంలో హెచ్ టీ గోదాముల ద్వారా కేవలం ఒకే సంవత్సరంలో కరీఫ్, రబీ సీజన్ లకు సంబంధించిన ధాన్యం కొనుగోళ్లలో సుమారు ఏడు వందల కోట్ల మేర భారీ కుంభకోణం జరిగిందని బీజేపీ రాష్ట్ర నాయకులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి ఆరోపించారు.సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఎస్ఆర్ గార్డెన్స్‌లో బీజేపీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ, ధాన్యం రవాణా చేసే ప్రతి రెండు వందల తొంభై క్వింటాళ్ల లోడ్‌కు పద్దెనిమిది వేల చొప్పున అక్రమంగా వసూలు చేస్తున్నారని, స్థానిక ఎమ్మెల్యే అండదండలతో రైస్ మిల్లర్లు, గోదాం నిర్వాహకులు, ప్రభుత్వ అధికారులు కుమ్మక్కై రైతులను దోచుకుంటున్నారని విమర్శించారు. ఎఫ్‌సీఐ అన్ని ఖర్చులు భరిస్తున్నప్పటికీ రైతులపై అదనపు భారం ఎందుకు మోపుతున్నారని ప్రశ్నించారు. ఒక్కో లారీపై రైతు పద్దెనిమిది వేల వరకు నష్టపోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.సీఎంఆర్ ధాన్యాన్ని గోదాముల లో అన్‌లోడ్ చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న నిర్వాహకులపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించిన ఆయన, గోదాముల వద్ద జరుగుతున్న అక్రమ వసూళ్లు అధికారులకు కనిపించడం లేదా అని నిలదీశారు. అధికారులు కుమ్మక్కు కాకపోతే సీఎంఆర్ అప్పగించని రైస్ మిల్లులపై, ధాన్యాన్ని స్వీకరించని గోదాం నిర్వాహకులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కొనుగోలు కేంద్రం నుంచి గోదాం వరకు, వడ్ల గింజ బియ్యంగా మారే ప్రతి దశలో అవినీతి, అక్రమాలు, దోపిడీ జరుగుతున్నాయని ఆరోపించిన సురేష్ రెడ్డి, ఎఫ్‌సీఐ నిధులను దుర్వినియోగం చేసి వందల కోట్ల రూపాయలు దోచుకున్న వారిపై సమగ్ర దర్యాప్తు జరగాలని కోరారు.ఈ వ్యవహారానికి సంబంధించిన ఆధారాలను ఈడీ, సీబీఐ, విజిలెన్స్, కేంద్ర ప్రభుత్వం, న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లి భారతీయ జనతా పార్టీ తరఫున పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. దోషులకు శిక్ష పడే వరకు వెనక్కి తగ్గబోనని, ఎలాంటి బెదిరింపులకు లొంగబోనని, రైతుల హక్కుల కోసం చివరి వరకు పోరాడతానని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్, కాసాగోని నిర్మల, మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులు రఫీక్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు అరుణ్ రంజా, కొల్లూరి సంతోష్, బండారి లత, మెండే శంకరయ్య, కొమ్మిడి రాజేందర్ రెడ్డి, మల్కా భాగ్యలక్ష్మి, ఉషణ అన్వేష్, పెరక రమేష్, ఏనుగు రాజిరెడ్డి, మారం రమేష్, దాసరి వెంకటేష్, నల్లవెల్లి శంకర్, వడ్లకొండ శశివర్ధన్, శాలిగంటి కొమురయ్య, దాసరి చందు, వీరగోని కిరణ్, కొత్తూరు సంపత్, సుబ్బని సురేష్, రమేష్ గౌడ్, శేఖర్ మాస్టర్, ఈర్ల ప్రశాంత్, ఎనెంక వెంకటేష్, కరెంగుల హరీష్ తదితరులు పాల్గొన్నారు..



## ప్రశ్నపత్రాల లీకేజీలకు కారకులను కఠినంగా శిక్షించాలి

మొదటిపేజీ తరువాయి

**న్యూఢిల్లీ,జూలై28మన కర్తవ్యం**

ప్రశ్నపత్రాలలీకేజీలకు కారణమైన వాళ్లను కఠినంగా శిక్షించాలని ముఖ్యమంత్రి .రేవంత్ రెడ్డి అన్నారు. పరీక్షలను ఆన్‌లైన్‌లో నిర్వహించినప్పుడు పెద్దగా సమస్యలు లేవని, ఆఫ్‌లైన్‌లో నిర్వహించినప్పుడే సమస్యలు వస్తున్నాయన్నారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిసిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. అనుమతి లేకుండానే దేశంలో కోచింగ్ కేంద్రాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని, అవి ప్రశ్నాపత్రాలు లీక్ అవ్వడానికి వేదికలుగా మారుతు న్నాయని సీఎం విమర్శించారు. ఈ విషయంలోజాతీయస్థాయిలో ఒక విధానాన్ని రూపొందించాల్సిన అవసరమున్నదని సీఎం అభిప్రాయపడ్డారు. యూనివర్సిటీల మీద ఆధిపత్యం చెలాయించాలనే ప్రయత్నాన్ని కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని సీఎం సూచించారు. విద్యను వీలైనంతవరకు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనే ఉంచితే తప్పిదాలకు అవకాశం తక్కువగా ఉంటుందని, ఈ అంశంపై పార్లమెంట్ చర్చ జరగాల్సి ఉందన్నారు. సభలో చర్చ జరిగితే రాహుల్ గాంధీ అన్ని అంశాలపైమాట్లాడతారని సీఎం తెలిపారు. ప్రశ్నా పత్రాలలీకేజీల నివారణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం చేసే చట్టాన్ని చూసి తర్వాత రాష్ట్రంలో ఏం చేయాలనేదిచూస్తామని సీఎం ఒక ప్రశ్నకుబదులిచ్చారు. యూపీఎస్సీ విధానంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి నియామకాలు చేపట్టడంతోనే తాము పారదర్శకంగా పరీక్షలను నిర్వహించామని సీఎం తెలిపారు. విద్యార్థులకు నష్టం వాటిల్లకుండా, వారికి నమ్మకం, విశ్వాసం కలిగించేలా పారదర్శకంగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు సీఎం చెప్పారు. గ్లోబరీనావటి సంస్థలు నాడు అక్రమాలకు పాల్పడినా గత ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడంతో వాళ్లు సీబీఎస్ఈ పరీక్షలవరకు విస్తరించి, వాటిని గందరగోళంచేశారని సీఎం విమర్శించారు. ఇలాంటి సంస్థల పట్ల కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సీఎం తెలిపారు.

## దళితబంధు రెండో విడత నిధులు వెంటనే విడుదల చేయాలి

కాళేశ్వరం జలాలతో ఎండిపోతున్న పంటలను కాపాడాలి

జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**కరీంనగర్/హుజురాబాద్ జులై 28 మన కర్తవ్యం ప్రతినిధి**

హుజూరాబాద్ నియోజకవర్గంలో అపరిష్కృతంగా ఉన్న పలు ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ కరీంనగర్ జిల్లా కలెక్టర్‌కు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మంగళవారం వినతిపత్రం అందజేశారు. దళితబంధు నిధుల విడుదల, సాగునీటి సరఫరా, దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులపై కలెక్టర్‌తో ఆయన ప్రత్యేకంగా చర్చించారు. దళితులు సమాజంలో గౌరవంగా జీవించాలనే ఉద్దేశ్యంతో మాజీ సీఎం కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే ఈ సందర్భంగా గుర్తుచేశారు. బీఆర్ఎస్ హయాంలో వేలాది మంది దళితులు స్వయం ఉపాధి పొందారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రెండో విడత నిధులను పూర్తిగా నిలిపివేసి లబ్ధిదారులను తీవ్ర నిరాశకు గురిచేసిందని మండిపడ్డారు. ప్రభుత్వం కాలయాపన చేయకుండా వెంటనే అర్హులైన వారందరికీ రెండో విడత నిధులు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే వర్షాభావ పరిస్థితులతో సాగునీరు అందక ఇబ్బంది పడుతున్న రైతాంగాన్ని వెంటనే ఆదుకోవాలని కలెక్టర్‌ను కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని కన్నెపల్లి పంపుల ద్వారా అన్నారం, సుందిళ్ల, ఎల్లంపల్లి, నందిమేడారం, మిడ్ మానేరులకు తక్షణమే నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలన్నారు. కాలువల మరమ్మతులు చేపట్టి సాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. నిత్యం భారీ ఇసుక లారీలు తిరుగుతుండటంతో హుజూరాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల్లోని ప్రధాన రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయని ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. గుంతలమయమైన రోడ్ల వల్ల ప్రజలు, రైతులు, విద్యార్థులు ప్రాణ అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తోందని, వెంటనే ఆయా మండలాల్లోని రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని, నియోజకవర్గ ప్రజల హక్కుల సాధన కోసం ప్రభుత్వంపై నిరంతరం ఒత్తిడి తెస్తూనే ఉంటానని కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు.



## ఇబ్రహీంపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ని కలిసిన టీజీఎస్పీ 3వ బెటాలియన్ అధికారులు

**తుర్కయంజాల్, 28 జులై మన కర్తవ్యం**

రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, ని ఈరోజు తొర్రూర్ లోని క్యాంపు కార్యాలయంలో టీజీఎస్పీ 3వ బెటాలియన్ అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. బెటాలియన్ కమాండెంట్ సయ్యద్ జమీల్ బాష , అసిస్టెంట్ కమాండెంట్లు ఎం.వీరయ్య, ఆర్.పాండులు, రిజర్వ్ ఇన్ స్పెక్టర్లు రవీందర్, యుగేందర్, శేఖర్, యూనిట్ వైద్యాధికారి డా. రవి తో పాటు ఇతర సిబ్బంది మ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ. నాగన్ పల్లి రోడ్డు నుంచి బెటాలియన్ గేటు వరకు హెచ్ఎండీఏ నిధులతో ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో నిర్మించిన అప్రోచ్ రోడ్డు పనులు పూర్తయినట్లు తెలిపారు. దీనికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఆగస్టు 3వ తేదీన అప్రోచ్ రోడ్డు ప్రారంభోత్సవానికి, అదే రోజు నుంచి నిర్వహించనున్న బెటాలియన్ అంతర్గత స్పోర్ట్స్ మీట్ ప్రారంభోత్సవానికీ ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆహ్వానించారు. అలాగే గత డిసెంబర్ లో గ్రేటర్ హైదరాబాద్ పరిధి విస్తరణ నేపథ్యంలో బెటాలియన్ పెరిఫరీ 8 కిలోమీటర్ల లోపు ఉండడంతో, సిబ్బందికి ఇంటి అద్దె భత్యం – హెచ్ ఆర్ ఏ పెంపుకు సంబంధించిన ఫైల్ జిల్లా కలెక్టర్ వద్ద పెండింగ్ లో ఉన్న విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఫోన్ ద్వారా కలెక్టర్ తో మాట్లాడి, హెచ్ ఆర్ ఏ ఫైల్ ను త్వరితగతిన నోటిఫై చేయాలని కోరారు. ఎమ్మెల్యే సానుకూల స్పందన, చొరవ పట్ల బెటాలియన్ అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## కొత్తపేటలో నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు - సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్

**బయ్యారం,మన కర్తవ్యం ,జులై 28.**

బయ్యారం మండలం కొత్తపేట పంచాయతీలో 7వ వార్డులో విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడుతుండటంతో ప్రజల ఇబ్బందులను గుర్తించిన వార్డు సభ్యురాలు పసుపులేటి స్రవంతి సమస్యను గ్రామ సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్ దృష్టికి తెచ్చారు.వెంటనే స్పందించిన సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్ సంబంధిత విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి 25 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయించి సమస్యను పరిష్కరించారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలను సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మెరుగైన విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఈ కోటేశ్వరరావు, డిఈ హరిలాల్,ఏడిఈ రమేష్,ఉప సర్పంచ్ రావి వీరభద్రం,వార్డ్ సభ్యులు స్రవంతి,ఏఈ రఫీఉద్దీన్,సబ్ ఇంజనీర్ సందీప్,లైన్ మెన్ సాగర్,కాంగ్రెస్ నాయకులు ధనసరి వీరభద్రం,దేశిని రాంబాబు,రవి మోహన్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## కోయగూడెం జిపిలో బ్లీచింగ్ పౌడర్ ప్యాకెట్లు పంపిణి - సర్పంచ్ లింగా నాయక్

**బయ్యారం,మన కర్తవ్యం ,జులై 28.**

బయ్యారం మండలం కోయగూడెం గ్రామ పంచాయతీలలో పారిశుధ్యం మెరుగు పరచడానికి,వ్యాధులు రాకుండా ఉండటానికి బ్లీచింగ్ పౌడర్ ప్యాకెట్లను పంపిణీ కార్యక్రమం సర్పంచ్ లింగా నాయక్ ప్రారంభించారు.గ్రామ కార్యదర్శి, సర్పంచ్ పర్యవేక్షణలో పంచాయతీ సిబ్బంది తో కలిసి పంపిణీ ప్రక్రియను చేపట్టారు.ప్రతి ఇంటికి,మురికి వాడలకు బ్లీచింగ్ ప్యాకెట్లు అందించడం ద్వారా నేరుగా పారిశుధ్య పనులకు ఇబ్బంది లేకుండా చేశారు.గ్రామంలో మురుగు కాలువలు, రోడ్లపై శుభ్రత కోసం బ్లీచింగ్ చల్లి దోమలు రాకుండా నివారణ చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి, ఉప సర్పంచ్,వార్డు సభ్యులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఒకేసారి ఐదు ఉద్యోగాలు సాధించిన యువకుడికి సన్మానం

- యువత అంజన్ కుమార్ ని ఆదర్శంగా తీసుకోవాలి.
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి.

**మంచాల, 28 జులై మన కర్తవ్యం**

రంగారెడ్డి జిల్లా, ఒకేసారి ఐదు ఉద్యోగాలు సాధించిన ఆరుట్ల గ్రామస్తుడు చిందం అంజన్ కుమార్ ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. మంచాల మండలం ఆరుట్ల గ్రామానికి చెందిన చిందం సుగుణమ్మ కృష్ణయ్యల కుమారుడు అంజన్ కుమార్ ఒకేసారి ఐదు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించగా మంగళవారం వారం రోజున కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, ఆ యువకుడిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, నిరుపేద కుటుంబంలో జన్మించిన అంజన్ కుమార్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని తెలంగాణ గ్రామీణ బ్యాంకు క్లర్క్, హైకోర్టు ఫీల్డ్ అసిస్టెంట్, రెండు రైల్వే ఎన్ టీ పి సి ఉద్యోగాలు టీ జి ఎస్ ఆర్ టీ సి సూపరింటెంట్ ఇలా ఒకేసారి ఐదు ప్రభుత్వ కొలువులు సాధించడం గర్వకారణం అని అన్నారు నేటి యువత అంజన్ కుమార్ ని ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఎదగాలని అన్నారు చెడు వ్యసనాల బారిన పడకుండా సన్మార్గంలో నడుస్తూ ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆదిశగా కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిమల్ల చంద్రయ్య మార సురేష్ వస్పరి కుమార్ ఎండి అశ్రఫ్ కోరె పాండు తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ కార్డు ఈ-కేవైసీకి మిగిలింది 2 రోజులు మాత్రమే - తహసీల్దార్ నాగరాజు

**బయ్యారం,మన కర్తవ్యం ,జులై 28.**



రేషన్ కార్డుల ఈ–కేవైసీ పూర్తి చేయడానికి జూలై 31 వరకు మాత్రమే గడువు ఉందని తహసీల్దార్ నాగరాజు అన్నారు.ఈ ప్రక్రియ పూర్తి చేయకపోతే రేషన్ సరుకులు నిలిచిపోయే అవకాశం ఉందని,రేషన్ కార్డు దారులు ఈ–కేవైసీకి 2 రోజులు మాత్రమే మిగిలి ఉందని ఈ రెండు రోజుల్లో ఈ–కేవైసీ చెయ్యని వారు సమీపంలోని రేషన్ షాప్ ను సంప్రదించి బయోమెట్రిక్ వేలిముద్ర ద్వారా ఈ–కేవైసీ పూర్తి చేయాలన్నారు. గడువులోగా ఈ–కేవైసీ చేయించకపోతే రేషన్ పంపిణీలో ఇబ్బందులు తలెత్తుతాయని అధికారులు అంటున్నారు.

# రూ.72.69 లక్షల సైబర్ మోసం




తూప్రాన్, జూలై 28 (మన నేషనలిస్ట్ ప్రతినిధి):

**యూట్యూబ్ ప్రకటనతో మొదలైన పరిచయం... నకిలీ ట్రేడింగ్ యాప్‌తో నిరుద్యోగిని మోసం చేసిన సైబర్ నేరగాళ్లు తూప్రాన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు... ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసుల హెచ్చరిక**

యూట్యూబ్‌లో కనిపించిన స్టాక్ మార్కెట్ పెట్టుబడుల ప్రకటనను నమ్మిన తూప్రాన్ పట్టణానికి చెందిన ఓ వ్యక్తి సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకుని ఏకంగా రూ.72,69,973 కోల్పోయిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనపై తూప్రాన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, తూప్రాన్ పట్టణానికి చెందిన కమ్మరి విఠలాచారి (47) అనే నిరుద్యోగి ఈ నెల 28న మధ్యాహ్నం తూప్రాన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గత నెల జూన్ 19న యూట్యూబ్‌లో స్టాక్ మార్కెట్ పెట్టుబడులకు సంబంధించిన ప్రకటనను చూసిన ఆయన, »»N114-Elite Chat Hub అనే వాట్సాప్ గ్రూపులో చేరారు. ఆ గ్రూపులో ఉన్న వ్యక్తులు తమను స్టాక్ మార్కెట్ నిపుణులుగా పరిచయం చేసుకొని, ఒక నకిలీ ట్రేడింగ్ యాప్‌ను అసలైన ఖజూర్‌శీఇ యాప్‌గా నమ్మించి డౌన్‌లోడ్ చేయించారు. ఆ యాప్‌లో చూపించిన నకిలీ లాభాలను చూసి నమ్మిన విఠలాచారి, పెట్టుబడులు, వివిధ చార్జీలు, ఇతర రుసుముల పేరుతో నిందితులు సూచించిన బ్యాంకు ఖాతాలకు విడతల వారీగా మొత్తం రూ.72,69,973 బదిలీ చేశారు. అనంతరం పెట్టుబడి మొత్తాన్ని తిరిగి ఉపసంహరించుకునేందుకు ప్రయత్నించగా, మరిన్ని నగదు చెల్లించాలని నిందితులు డిమాండ్ చేశారు. ఇప్పటికే చెల్లించిన మొత్తాన్ని కూడా తిరిగి ఇవ్వకుండా మోసం చేసినట్లు బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనపై బాధితుడు ముందుగా లిచీజఞా (నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్)లిలో ఫిర్యాదు నమోదు చేయగా, అనంతరం తూప్రాన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. ప్రజలకు పోలీసుల సూచనలు యూట్యూబ్, వాట్సాప్, టెలిగ్రామ్, సోషల్ మీడియా ద్వారా వచ్చే అధిక లాభాల హామీలను నమ్మవద్దని పోలీసులు సూచించారు. గుర్తింపు లేని ట్రేడింగ్ యాప్‌లు, పెట్టుబడి ప్లాట్‌ఫారమ్‌లలో పెట్టుబడులు పెట్టే ముందు వాటి విశ్వసనీయతను తప్పనిసరిగా పరిశీలించాలని తెలిపారు. తక్కువ సమయంలో భారీ లాభాలు వస్తాయని చెప్పే ప్రకటనలు ఎక్కువగా సైబర్ మోసగాళ్ల ఉచ్చులేనని హెచ్చరించారు. ఎవరైనా ఇటువంటి ఆన్‌లైన్ ఆర్థిక మోసాలకు గురైతే వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్కు ఫోన్ చేయాలని, అలాగే www.cybercrime.gov.inలో ఫిర్యాదు నమోదు చేసి సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.




# ప్రతి ఓటూ విలువైందే అర్హులెవరూ నష్టపోకుండా చూడాలి

## - స్వచ్ఛమైన ఓటరు జాబితా తోనే బలమైన ప్రజాస్వామ్యం - బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

కరీంనగర్ మన నేషనలిస్ట్

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు కరీంనగర్ నార్త్ జోన్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఎస్ ఐ ఆర్' ప్రవాస్ అభియాన్' (ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ) కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటరు జాబితా సవరణ అత్యంత కీలకమన్నారు. స్వచ్ఛమైన ఓటరు జాబితా ద్వారానే బలమైన ప్రజాస్వామ్యం సాధ్యపడుతుందని తెలిపారు. బూత్ స్థాయిలో సమన్వయంతో పనిచేస్తూ అర్హులైన వారి ఓటు నమోదు అయ్యేలా చూడాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు. ఎస్ ఐ ఆర్ పూర్తయ్యేవరకు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలన్నారు. భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ, ప్రజలకు సేవ చేయడమే పరమావధిగా పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియ వేగవంతంగా జరుగుతున్న తరుణంలో బీఎల్ఏ-2లు, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్‌చార్జీలు, ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు ప్రతి బూత్ స్థాయిలో సమీక్షలు నిర్వహించి,. ప్రతి ఓటరును వ్యక్తిగతంగా సంప్రదించి అవసరమైన సమాచారం అందించాలని తెలిపారు. ఓటరు జాబితా ప్రక్షాళనకు గడువు చాలా తక్కువగా ఉన్నందున, ప్రతి కార్యకర్త దీనిని కేవలం పార్టీ కార్యక్రమంగా కాకుండా ఒక పవిత్రమైన ప్రజాసేవగా భావించి అంకితభావంతో పని చేయాలని సూచించారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదలైన తర్వాత కూడా జాబితాలో పేర్లు లేని అర్హులైన ఓటర్ల వివరాలను తక్షణమే ఫారం-6 ద్వారా నమోదు చేయించాలని, స్వయంగా అందుబాటులో లేని ఓటర్లు ఆన్‌లైన్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకునేలా కార్యకర్తలు తగిన చొరవ తీసుకోవాలన్నారు.. ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లకు అవగాహన కల్పించడం ద్వారా ఎ ఒక్కరూ తమ ఓటు హక్కును



కోల్పోకుండా చూడాలని,ఓటరు జాబితా పూర్తిగా పారదర్శకంగా, ఎటువంటి తప్పులు లేకుండా ఉండేలా ప్రతి కార్యకర్త బాధ్యత తీసుకోవాలన్నారు. మేయర్ కోలగని శ్రీనివాస్ మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణపై ప్రజలకు, ఓటర్లకు ఉన్న సందేహాలను నివృత్తి చేయడానికి ఓటరు జాబితా ఫైనల్ డ్రాఫ్ట్ వచ్చేవరకు అర్హులైన ప్రతి ఒక్క ఓటు నమోదు కోసం బిజెపి శ్రేణులు కృషి చేయాలన్నారు. ప్రవాస్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పరివార్ క్షేత్రాలతో విశ్వహిందూ పరిషత్ బాధ్యులు కోమళ్ల రాజేందర్ రెడ్డి, ప్రాంత సేవ ప్రముఖ్ తోట రాజేందర్, విహెచ్ పి జిల్లా సహ కార్యదర్శి రాగి సత్యనారాయణ నగర కార్యదర్శి లను కలిశారు. ఈ కార్యక్రమంలో మేయర్ కొలగాని శ్రీనివాస్, కార్పొరేటర్లు బండారి వేణు, సోమిడి వేణు కో ఆప్షన్ మెంబెర్ చిగిరి వెంకటమ్మ , సాదినేని మునీందర్ , చిగురు రవీంద్ర , నార్త్ జోన్ అధ్యక్షులు పాదం శివరాజ్ , మీడియా కన్వీనర్ కటకం లోకేష్ , అడిచర్ల రాజు, బోయిని శ్రీనివాస్ , గిన్నె శ్రీనివాస్, జక్కుల నిఖిల్ , వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# మామిళ్ళగూడెం 45వ డివిజన్‌లో ఇంటింటి సర్వేలో పాల్గొన్న దీపక్ చౌదరి

ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ జూలై 28

మంగళవారం 45వ డివిజన్‌లో జరుగుతున్న ఎస్ఐఆర్ (సర్) కార్యక్రమంలో భాగంగా ఖమ్మం అర్బన్ డీసీసీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి ఇంటింటికి వెళ్లి ప్రజలను స్వయంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎన్యూమరేషన్ ఫారాలు అందని వారు ఎవరైనా ఉన్నారా, ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారా, ఇంకా దరఖాస్తు చేయాల్సిన వారు ఎవరైనా ఉన్నారా అనే వివరాలను ప్రతి కుటుంబాన్ని అడిగి తెలుసుకుంటూ అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ప్రక్రియ పూర్తయ్యేలా, ఎవరికీ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ వివరాలను సకాలంలో నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.



# దోమల మందు పిచికారి చేయించిన రమాదేవి

ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ జూలై 28

రఘునాధపాలెంమండలం వేపకుంట్ల గ్రామం లో సోమవారం గ్రామంలో దోమల మందు పిచికారి చేయించిన గ్రామ సర్పంచ్ రమాదేవి రాజా గ్రామంలో ఉన్న వర్షాకాలం సీజన్ వ్యాధులు రావడంతో గ్రామంలో వర్షాకాలం వచ్చే వ్యాధులను వరికట్టే విధంగా గ్రామ సర్పంచి గ్రామపంచాయతీ సిబ్బందితోపిచికారి చేయించడం జరిగింది ఉప సర్పంచ్ అశ్విని గురవయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది సందీప్, శ్రీను గ్రామస్తులు పాల్గొన్నారు



# కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో ఘనంగా ప్రారంభమైన 'వన మహోత్సవం'

## - నగరాన్ని 'క్లీన్ అండ్ గ్రీన్ సిటీ'గా తీర్చిదిద్దడమే లక్ష్యం
## - నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

కరీంనగర్ మన నేషనలిస్ట్

కరీంనగర్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నగరాన్ని పచ్చదనంతో నింపే లక్ష్యంతో చేపట్టిన 'వన మహోత్సవం' కార్యక్రమాన్ని 53వ డివిజన్ సాయి నగర్‌లో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ఘనంగా ప్రారంభించారు. నగరాన్ని కేవలం 'క్లీన్ సిటీ'గానే కాకుండా క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నగర మేయర్ తెలిపారు. వన మహోత్సవం ప్రారంభోత్సవంలో భాగంగా సాయి నగర్‌లో ఒకే రోజు సుమారు 500 మొక్కలను నాటారులి. నగరవ్యాప్తంగా ప్రతి ఇంటికి రెండు చొప్పున పూల లేదా పండ్ల మొక్కలను పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమం ద్వారా నగరంలోని గృహాలకు లి3 లక్షల మొక్కలను పంపిణీ చేయడంతో పాటులి, వివిధ డివిజన్లలో సుమారు లక్ష మొక్కలను నాటే లక్ష్యాన్ని నగరపాలక సంస్థ నిర్దేశించుకుంది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ఈ సంవత్సరం లిఎల్‌నినో ప్రభావంలి కారణంగా వర్షపాతం తగ్గే అవకాశం ఉందని, భవిష్యత్తులో పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న అనుకూల సమయంలో మొక్కలు నాటితే అవి సులభంగా పెరిగే అవకాశముందని పేర్కొన్నారు. నగర ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తూ, కరీంనగర్‌ను 'క్లీన్ అండ్ గ్రీన్ సిటీ' గా తీర్చిదిద్దేందుకు నగరపాలక సంస్థకు సహకరించాలని మేయర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొంపెల్లి శ్వేత రమన్, వంగల పవన్ కుమార్, కాలనీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు,మహిళలు , స్థానికులు మరియు డివిజన్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కార్మిక రైతు వ్యతిరేక విధానాలు వ్యతిరేకిద్దాం!

## - సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి - తాండ్ర అంజయ్య

సుల్తానాబాద్ జులై 28 మన నేషనలిస్ట్

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ముద్రించిన కరపత్రాలను మంగళవారం సుల్తానాబాద్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తాండ్ర అంజయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులకు నష్టం చేసి యజమానులకు లాభం చేసే నాలుగు లేబర్ కోడ్స్ ను తెచ్చిందని వాటిని వెంటనే రద్దు చేయాలని, గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మార్చి గతంలో ఇచ్చే నిధులను తగ్గించి అందులో యంత్రాలతో పని చేయించుకోవచ్చు అనే నిబంధనలు తేవడం మూలంగా గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు ఉపశమనంగా ఉన్న వంద రోజుల పని నిర్వీర్యం అవుతుందన్నారు. విద్యుత్తు సంస్కరణల పేరుతో రైతులకు, గృహజ్యోతి వినియోగదారులకు తదితర పేద ప్రజలకు అందిస్తున్న ఉచిత కరెంటును రద్దు చేసే దుర్మార్గమైన రెండు వేల ఇరవై ఐదు విద్యుత్తు సవరణ చట్టం తెచ్చారని అన్నారు. రైతులకు నష్టం చేస్తూ కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహించే విధంగా కొత్త నిబంధనలతో విదేశాల నుంచి ధాన్యాలను దిగుమతి చేసుకుంటున్నారని, దీనితో ఇక్కడ పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేకుండా పోతుందని అన్నారు. ఇప్పటికే గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచారని, వీటితో పేద, సామాన్య మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. ఇలాంటి కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై గ్రామాల్లో, పట్టణ వార్డుల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తామని అన్నారు, ఆగస్టు పదవ తేదీన జరిగే జైలు బరో కార్యక్రమంలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, పేద ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్ గుమస్తాల సంఘం అధ్యక్షులు మాతంగి రాజమల్లు, రైస్ మిల్ ఆపరేటర్ల సంఘం ప్రధాన కార్యదర్శి నౌవుండ్ల బ్రహ్మాచారి , సంపత్, శంకర్, సదయ్య, రవి, స్వామి, వేణు, కిరణ్, నవీన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు..




# బీసీ బాలికల హాస్టల్‌ను సందర్శించిన సర్పంచ్ బిసు ధనలక్ష్మి చందర్ గౌడ్

మన నేషనలిస్ట్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూలై 28

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూర్ (ఎం) మండల కేంద్రంలోని బీసీ బాలికల హాస్టల్‌ను ఆత్మకూర్ గ్రామ సర్పంచ్ బిసు ధనలక్ష్మి చందర్ గౌడ్,డిబిసిడీఓ సుబ్బారెడ్డి తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం అన్ని రకాల వసతులు కల్పిస్తూ,వారి విద్యాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. అనంతరం హాస్టల్‌లోని విద్యార్థినులకు దుప్పట్లు పంపిణీ చేశారు. విద్యార్థులు అందుబాటులో ఉన్న ప్రభుత్వ సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్,వార్డు సభ్యులు బూడిద శేఖర్,బీసీ బాలికల హాస్టల్ వార్డెన్ స్వప్న,బీసీ బాలుర హాస్టల్ వార్డెన్ సునీల్ కుమార్,ఎస్సీ బాలికల హాస్టల్ వార్డెన్ ప్రసన్న,



# కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో ఘనంగా ప్రారంభమైన 'వన మహోత్సవం'

- నగరాన్ని 'క్లీన్ అండ్ గ్రీన్ సిటీ'గా తీర్చిదిద్దడమే లక్ష్యం
- నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్ మన నేషనలిస్ట్**

కరీంనగర్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నగరాన్ని పచ్చదనంతో నింపే లక్ష్యంతో చేపట్టిన 'వన మహోత్సవం' కార్యక్రమాన్ని 53వ డివిజన్ సాయి నగర్‌లో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ఘనంగా ప్రారంభించారు. నగరాన్ని కేవలం 'క్లీన్ సిటీ'గానే కాకుండా క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నగర మేయర్ తెలిపారు. వన మహోత్సవం ప్రారంభోత్సవంలో భాగంగా సాయి నగర్‌లో ఒకే రోజు సుమారు 500 మొక్కలను నాటారులి. నగరవ్యాప్తంగా ప్రతి ఇంటికి రెండు చొప్పున పూల లేదా పండ్ల మొక్కలను పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమం ద్వారా నగరంలోని గృహాలకు లి3 లక్షల మొక్కలను పంపిణీ చేయడంతో పాటులి, వివిధ డివిజన్లలో సుమారు లక్ష మొక్కలను నాటే లక్ష్యాన్ని నగరపాలక సంస్థ నిర్దేశించుకుంది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ఈ సంవత్సరం లిఎల్‌నినో ప్రభావంలి కారణంగా వర్షపాతం తగ్గే అవకాశం ఉందని, భవిష్యత్తులో పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న అనుకూల సమయంలో మొక్కలు నాటితే అవి సులభంగా పెరిగే అవకాశముందని పేర్కొన్నారు. నగర ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తూ, కరీంనగర్‌ను 'క్లీన్ అండ్ గ్రీన్ సిటీ' గా తీర్చిదిద్దేందుకు నగరపాలక సంస్థకు సహకరించాలని మేయర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొంపెల్లి శ్వేత రమన్, వంగల పవన్ కుమార్, కాలనీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు,మహిళలు , స్థానికులు మరియు డివిజన్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మామిళ్ళగూడెం 45వ డివిజన్‌లో ఇంటింటి సర్వేలో పాల్గొన్న దీపక్ చౌదరి

**ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ జూలై 28**

మంగళవారం 45వ డివిజన్‌లో జరుగుతున్న ఎస్ఐఆర్ (సర్) కార్యక్రమంలో భాగంగా ఖమ్మం అర్బన్ డీసీసీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి ఇంటింటికి వెళ్లి ప్రజలను స్వయంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎన్యూమరేషన్ ఫారాలు అందని వారు ఎవరైనా ఉన్నారా, ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారా, ఇంకా దరఖాస్తు చేయాల్సిన వారు ఎవరైనా ఉన్నారా అనే వివరాలను ప్రతి కుటుంబాన్ని అడిగి తెలుసుకుంటూ అవగాహన కల్పించారు.అర్హులైన ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ప్రక్రియ పూర్తయ్యేలా, ఎవరికీ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ వివరాలను సకాలంలో నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.



# కార్మిక రైతు వ్యతిరేక విధానాలు వ్యతిరేకిద్దాం!

- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి - తాండ్ర అంజయ్య

**సుల్తానాబాద్ జులై 28 మన నేషనలిస్ట్**

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ముద్రించిన కరపత్రాలను మంగళవారం సుల్తానాబాద్ లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తాండ్ర అంజయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులకు నష్టం చేసి యజమానులకు లాభం చేసే నాలుగు లేబర్ కోడ్స్ ను తెచ్చిందని వాటిని వెంటనే రద్దు చేయాలని, గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మార్చి గతంలో ఇచ్చే నిధులను తగ్గించి అందులో యంత్రాలతో పని చేయించుకోవచ్చు అనే నిబంధనలు తేవడం మూలంగా గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు ఉపశమనంగా ఉన్న వంద రోజుల పని నిర్వీర్యం అవుతుందన్నారు. విద్యుత్తు సంస్కరణల పేరుతో రైతులకు, గృహజ్యోతి వినియోగదారులకు తదితర పేద ప్రజలకు అందిస్తున్న ఉచిత కరెంటును రద్దు చేసే దుర్మార్గమైన రెండు వేల ఇరవై ఐదు విద్యుత్తు సవరణ చట్టం తెచ్చారని అన్నారు. రైతులకు నష్టం చేస్తూ కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహించే విధంగా కొత్త నిబంధనలతో విదేశాల నుంచి ధాన్యాలను దిగుమతి చేసుకుంటున్నారని, దీనితో ఇక్కడ పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేకుండా పోతుందని అన్నారు. ఇప్పటికే గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచారని, వీటితో పేద, సామాన్య మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. ఇలాంటి కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై గ్రామాల్లో, పట్టణ వార్డుల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తామని అన్నారు, ఆగస్టు పదవ తేదీన జరిగే జైలు బరో కార్యక్రమంలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, పేద ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రైస్ మిల్ గుమస్తాల సంఘం అధ్యక్షులు మాతంగి రాజమల్లు, రైస్ మిల్ ఆపరేటర్ల సంఘం ప్రధాన కార్యదర్శి నౌవుండ్ల బ్రహ్మచారి , సంపత్, శంకర్, సదయ్య, రవి, స్వామి, వేణు, కిరణ్, నవీన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు..



# ప్రతి ఓటూ విలువైందే అర్హులెవరూ నష్టపోకుండా చూడాలి

- స్వచ్ఛమైన ఓటరు జాబితా తోనే బలమైన ప్రజాస్వామ్యం - బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**కరీంనగర్ మన నేషనలిస్ట్**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు కరీంనగర్ నార్త్ జోన్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఎస్ ఐ ఆర్' ప్రవాస్ అభియాన్' (ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ) కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటరు జాబితా సవరణ అత్యంత కీలకమన్నారు. స్వచ్ఛమైన ఓటరు జాబితా ద్వారానే బలమైన ప్రజాస్వామ్యం సాధ్యపడుతుందని తెలిపారు. బూత్ స్థాయిలో సమన్వయంతో పనిచేస్తూ అర్హులైన వారి ఓటు నమోదు అయ్యేలా చూడాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు. ఎస్ ఐ ఆర్ పూర్తయ్యేవరకు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలన్నారు. భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ, ప్రజలకు సేవ చేయడమే పరమావధిగా పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియ వేగవంతంగా జరుగుతున్న తరుణంలో బీఎల్ఏ-2లు, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్‌చార్జీలు, ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు ప్రతి బూత్ స్థాయిలో సమీక్షలు నిర్వహించి,. ప్రతి ఓటరును వ్యక్తిగతంగా సంప్రదించి అవసరమైన సమాచారం అందించాలని తెలిపారు.ఓటరు జాబితా ప్రక్షాళనకు గడువు చాలా తక్కువగా ఉన్నందున, ప్రతి కార్యకర్త దీనిని కేవలం పార్టీ కార్యక్రమంగా కాకుండా ఒక పవిత్రమైన ప్రజాసేవగా భావించి అంకితభావంతో పని చేయాలని సూచించారు.డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదలైన తర్వాత కూడా జాబితాలో పేర్లు లేని అర్హులైన ఓటర్ల వివరాలను తక్షణమే ఫారం-6 ద్వారా నమోదు చేయించాలని, స్వయంగా అందుబాటులో లేని ఓటర్లు ఆన్‌లైన్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకునేలా కార్యకర్తలు తగిన చొరవ తీసుకోవాలన్నారు.. ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లకు అవగాహన కల్పించడం ద్వారా ఎ ఒక్కరూ తమ ఓటు హక్కును



కోల్పోకుండా చూడాలని,ఓటరు జాబితా పూర్తిగా పారదర్శకంగా, ఎటువంటి తప్పులు లేకుండా ఉండేలా ప్రతి కార్యకర్త బాధ్యత తీసుకోవాలన్నారు. మేయర్ కోలగని శ్రీనివాస్ మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణపై ప్రజలకు, ఓటర్లకు ఉన్న సందేహాలను నివృత్తి చేయడానికి ఓటరు జాబితా ఫైనల్ డ్రాఫ్ట్ వచ్చేవరకు అర్హులైన ప్రతి ఒక్క ఓటు నమోదు కోసం బిజెపి శ్రేణులు కృషి చేయాలన్నారు. ప్రవాస్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పరివార్ క్షేత్రాలతో విశ్వహిందూ పరిషత్ బాధ్యులు కోమళ్ల రాజేందర్ రెడ్డి, ప్రాంత సేవ ప్రముఖ్ తోట రాజేందర్, విహెచ్ పి జిల్లా సహ కార్యదర్శి రాగి సత్యనారాయణ నగర కార్యదర్శి లను కలిశారు. ఈ కార్యక్రమంలో మేయర్ కొలగాని శ్రీనివాస్, కార్పొరేటర్లు బండారి వేణు, సోమిడి వేణు కో ఆప్షన్ మెంబెర్ చిగిరి వెంకటమ్మ , సాదినేని మునీందర్ , చిగురు రవీంద్ర , నార్త్ జోన్ అధ్యక్షులు పాదం శివరాజ్ , మీడియా కన్వీనర్ కటకం లోకేష్ , అడిచర్ల రాజు, బోయిని శ్రీనివాస్ , గిన్నె శ్రీనివాస్, జక్కుల నిఖిల్ , వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# లక్కీడ్రా తీసి గిఫ్ట్ ఇస్తాం.. అంటే ఫోన్ నెంబర్ ను ఇవ్వకండి

- పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తాశిల్దార్
- మాచన రఘునందన్

**హైదరాబాద్: మన నేషనలిస్ట్**



సరదాగా సినిమా కు వెళ్ళినా.. పెట్రోల్ బంకు లో కూడా.. "సార్..మీ ఫోన్ నెంబర్ ఇస్తారా..?!లక్కీ డ్రా తీసి గిఫ్ట్ ఇస్తాం. అని చెప్పే వాళ్లకి ఫోన్ నెంబర్లు ఇవ్వద్దని వినియోగదారుల వ్యవహారాలు,పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటి తాశిల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు.సోమవారం నాడు ఆయన హైదారాబాద్ లో మాట్లాడుతూ.. కొన్ని వ్యాపార సంస్థలు తెలివిగా ,సార్వత్రిక ప్రదేశాల లో జనం వద్ద నుంచి ఫోన్ నెంబర్లను సేకరించి,ఆ తర్వాత "మీ కు లక్కీ డ్రా లో గిఫ్ట్ వచ్చింది" అంటూ పలు రకాల మోసాలకు పాల్పడే అవకాశం ఉందని రఘునందన్ హెచ్చరించారు.పెట్రోల్ బంకులు, సినిమా టాకీస్ ల వద్ద జనం జాగృతం గా ఉండి. తమ ఫోన్ నెంబర్ లను ఇవ్వకుండా జాగ్రత్త గా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని రఘునందన్ సూచించారు. డెక్కన్ రిసార్ట్స్ అనే సంస్థ హాలిడే ప్యాకేజ్ పేరిట సికింద్రాబాద్ క్లాక్ టవర్ వద్ద ఉన్న నవకేతన్ కాంప్లెక్స్ లో.."దుకాణం" తెరిచి వేలాది మంది నుంచి ఫోన్ నెంబర్లను సేకరించి వారినుంచి కోట్ల రూపాయలు దోచుకుని మోసం చేసిందన్నారు.ఈ మేరకు సికింద్రాబాద్ మార్కెట్ పోలీసు లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినా ఫలితం లేదని రఘునందన్ వివరించారు.మధ్యతరగతి, దిగువ మధ్య తరగతి ప్రజలు ఎక్కువగా..ఫ్రీ గిఫ్ట్ లకు ఆశ పడి..మోసపోతున్నారని రఘునందన్ స్పష్టం చేశారు. అందుకే ఎక్కడ పడితే..అక్కడ ఎవరికి పడితే వారికి ఫోన్ నంబర్ లు ఇవ్వడం కూడదని రఘునందన్ సూచించారు.రియల్ ఎస్టేట్ వెంచర్ ల వాళ్ళు అధికంగా..నిరుద్యోగులకు ఆశ చూపి,టార్గెట్స్ పెట్టీ బిజినెస్ చేస్తున్నారని రఘునందన్ వివరించారు.ఎక్కడైనా సరే డబ్బు తో..వ్యవహారం విషయం లో..ఆచితూచి అడుగువేయాలని రఘునందన్ హితవు చెప్పారు.విద్యార్థికులు సైతం కొందరి మాయ మాటలను నమ్మి మోసపోతున్నారని..అలా కాకుండా అప్రమత్తంగా..ఉండాలని ఏ మాత్రం ఎమరుపాటుగా ఉండకూడదని రఘునందన్ జనబాహుల్యాన్ని జాగృతం చేశారు.

# జల సిరి తో గ్రామాలకు జీవం అదనపు కలెక్టర్ హరి సింగ్

**పెన్ పహాడ్ జూలై 28 మన నేషనలిస్ట్ :**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జల సిరి కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరుల అభివృద్ధికి దోహదపడుతోంది. చెరువులు, కుంటలు, కాలువల పునరుద్ధరణతో వర్షపు నీటిని నిల్వ చేసే సామర్థ్యం పెరుగుతోంది అని సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ హరి సింగ్ అన్నారు. మంగళవారం పెన్ పహాడ్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జానయ్య అధ్యక్షతన జరిగిన జల సిరి అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ హరి సింగ్ ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఇంకుడు గుంత నిర్మించుకోవడం వలన భూమిలోకి నీరు పోయి జలాలు పెరిగే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు.జల సిరి కార్యక్రమం ద్వారా భూగర్భ జలాల మట్టం మెరుగుపడడంతో రైతులకు సాగునీటి అందుబాటు పెరిగే అవకాశం ఏర్పడుతోంది తాగునీటి సమస్యలు తగ్గడంతో పాటు పశువులకు కూడా నీటి కొరత నివారించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు.వర్షపు నీరు వృథా కాకుండా సంరక్షించడమే జలశ్రీ ప్రధాన లక్ష్యం. గ్రామాల అవసరాలకు అనుగుణంగా నీటి వనరులను అభివృద్ధి చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు కూడా ఈ కార్యక్రమం తోడ్పడుతోంది. ప్రజల భాగస్వామ్యంతో నీటి వనరులను కాపాడితే జలశ్రీ లక్ష్యాలు మరింత ఫలప్రదంగా మారుతాయని ఆయన సూచించినారు . భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించాలంటే ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణలో భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందని వారన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజశేఖర్ రెడ్డి, ఏపీఓ రవి, మండల వైద్యాధికారి రాజేష్, ఏవో అనిల్ కుమార్, ఎంపీ ఓ రాజేష్, ఏపిఎం అంజయ్య, వివిధ గ్రామాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# కార్పొరేటర్ల శిక్షణా కార్యక్రమంలో వైద్యుల

**కరీంనగర్ మన నేషనలిస్ట్**




హైదరాబాదులోని జూబ× గచ్చిబౌలి ఆడిటోరియంలో జరిగిన కార్పొరేటర్ల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ ఈ సందర్భంగా మాట్లా డుతూ 2019 చట్ట సవరణ అవసరమని ఉదా హరణకు సెల్ఫ్ అసెస్మెంట్ హౌస్ నంబర్ లో జరుగుతున్న అవకాశాలు అదేవి ధంగా ప్రజాప్రతినిధుల అధికారాల్లో గురించి సంబంధిత అధికారులకు చెప్పడం జరిగింది

# దోమల మందు పిచికారి చేయించిన రమాదేవి

**ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ జూలై 28**

రఘునాథపాలెంమండలం వేపకుంట్ల గ్రామం లో సోమవారం గ్రామంలో దోమల మందు పిచికారి చేయించిన గ్రామ సర్పంచ్ రమాదేవి రాజా గ్రామంలో ఉన్న వర్షాకాలం సీజన్ వ్యాధులు రావడంతో గ్రామంలో వర్షాకాలం వచ్చే వ్యాధులను వరికట్టే విధంగా గ్రామ సర్పంచి గ్రామపంచాయతీ సిబ్బందితోపిచికారి చేయించడం జరిగింది ఉప సర్పంచ్ అశ్విని గురవయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది సందీప్, శ్రీను గ్రామస్తులు పాల్గొన్నారు



# బీసీ బాలికల హాస్టల్‌ను సందర్శించిన సర్పంచ్ బిసు ధనలక్ష్మి చందర్ గౌడ్

**మన నేషనలిస్ట్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూలై 28**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూర్ (ఎం) మండల కేంద్రంలోని బీసీ బాలికల హాస్టల్‌ను ఆత్మకూర్ గ్రామ సర్పంచ్ బిసు ధనలక్ష్మి చందర్ గౌడ్,డిబిసిడీఓ సుబ్బారెడ్డి తో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం అన్ని రకాల వసతులు కల్పిస్తూ,వారి విద్యాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. అనంతరం హాస్టల్‌లోని విద్యార్థినులకు దుప్పట్లు పంపిణీ చేశారు.విద్యార్థులు అందుబాటులో ఉన్న ప్రభుత్వ సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్,వార్డు సభ్యులు బూడిద శేఖర్,బీసీ బాలికల హాస్టల్ వార్డెన్ స్వప్న,బీసీ బాలుర హాస్టల్ వార్డెన్ సునీల్ కుమార్,ఎస్సీ బాలికల హాస్టల్ వార్డెన్ ప్రసన్న, హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఢిల్లీ జంతర్ మంతర్ సాక్షిగా రాహుల్ గాంధీ బూటకపు డ్రామాలు

- ఓటర్ల జాబితా ప్రక్షాళన దెబ్బకు కాంగ్రెస్ విలవిల.
- దొంగ ఓట్లు గల్లంతవుతున్నాయనే భయంతోనే గగ్గోలు.
- అటు ఢిల్లీలో రాహుల్ ఫ్లాప్ షో.. ఇటు తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి వైఫల్యాలు.

ఖమ్మం వేదికగా కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగిన డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి.

**ఖమ్మం, బ్యూరో మన నేషనలిస్ట్ జూలై 28.**

ఢిల్లీలోని జంతర్‌మంతర్ వేదికగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపడుతున్న నిరసనలు రాజకీయ ఉనికిని కాపాడుకునేందుకు చేస్తున్న బూటకపు డ్రామాలేనని బీజేపీ జాతీయ నాయకుడు, కర్ణాటకతమిళనాడు రాష్ట్రాల ఇన్‌చార్జి డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియతో దొంగ ఓట్లు తొలగిపోతున్నాయనే భయంతోనే కాంగ్రెస్ పార్టీ నిరాధార ఆరోపణలు చేస్తోందని ఆరోపించారు. జాతీయ స్థాయిలో రాహుల్ గాంధీ, రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. మంగళవారం ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గంలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావుతో కలిసి డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి పరిశీలించారు. అంతకుముందు ఖమ్మం నగరంలోని రోటరీ నగర్ శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ, రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.జంతర్‌మంతర్ వేదికగా కాంగ్రెస్ చేపడుతున్న దీక్షలు, నిరసనలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం కావని, రాజకీయ ప్రచారం కోసం నిర్వహిస్తున్న కార్యక్రమాలేనని పొంగులేటి అన్నారు. ప్రజల మద్దతు కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ కెమెరాల ముందు కనిపించేందుకు మాత్రమే ఆందోళనలను ఆశ్రయిస్తోందని ఆరోపించారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో ప్రజలకు ఉపయోగపడే ప్రత్యామ్నాయ విధానాలు లేవని, దేశ ప్రతిష్ఠను దెబ్బతీసే రాజకీయాలకే ప్రాధాన్యం ఇస్తున్నారని విమర్శించారు. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రక్రియ ద్వారా నకిలీ, అక్రమ ఓటర్లు జాబితా నుంచి తొలగిపోతుండటంతో కాంగ్రెస్‌లో ఆందోళన మొదలైందన్నారు. దశాబ్దాలుగా పెరిగిన దొంగ ఓట్ల వ్యవస్థకు చెక్ పడుతోందనే భయంతోనే ఎస్ఐఆర్‌పై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. నిజమైన ఓటర్ల హక్కులను పరిరక్షించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని, ఖమ్మం జిల్లాలో దీనికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని చెప్పారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని డాక్టర్ పొంగులేటి ఆరోపించారు. ఆరు గ్యారంటీలు, ఇతర ఎన్నికల హామీలు అమలులోకి రాకపోవడంతో ప్రజలు తీవ్ర నిరాశకు గురయ్యారని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి మందగించిందని, శాంతిభద్రతల పరిస్థితి క్షీణించిందని, ప్రభుత్వం కేవలం ప్రచార ఆర్భాటాలు, రాజకీయ కక్షసాధింపులకే పరిమితమైందని విమర్శించారు.జాతీయ స్థాయిలో రాహుల్ గాంధీ, రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను మభ్యపెట్టే రాజకీయాలకు పాల్పడుతున్నారని పొంగులేటి సుధాకర్ రెడ్డి ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారం కంటే రాజకీయ లబ్ధిపైనే కాంగ్రెస్ దృష్టి కేంద్రీకరించిందని అన్నారు.





రాబోయే రోజుల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు గోంగూర వెంకటేశ్వరరావు, రుద్ర ప్రదీప్, గుత్తా వెంకటేశ్వర్లు,నున్న రవికుమార్ , శీలం పాపారావు, శాసనాల సాయిరాం, శ్యామ్ రాథోడ్ , పమ్మీ అనిత, వీరవల్లి రాజేష్, కొనతం లక్ష్మీనారాయణ, మంద సరస్వతి, ఆర్ వి ఎస్ యాదవ్, బండ్ల రీగన్ ప్రతాప్, కొణతం లక్ష్మీనారాయణ, కుమిలి శ్రీనివాస్, తాజ్నూత్ భద్రం, గడీల నరేష్, నక్క రవి గౌడ్,వెంకటనారాయణ యాదవ్, పిట్టల వెంకట నరసయ్య, గుత్తా వంశీ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఖమ్మం లో లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా పర్యటన

**ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ జూలై 28**



జమ్మూ & కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా నేడు ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. అందులో భాగంగా ఉదయం 11.30 గంటలకు హైదరాబాద్ నుంచి రోడ్డు మార్గంలో వచ్చి ఖమ్మం కార్పొరేషన్, మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ దగ్గర లో ఎన్ ఎస్పీ కాలనీలోని నూతన శివాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 12.15 గంటలకు వెలుగుమట్లలోని కానరీ ఇంటర్నేషనల్ స్కూల్‌లో జరిగే కార్యక్రమానికి హాజరవుతారు. తర్వాత మధ్యాహ్నం 3.20 గంటలకు ఖమ్మం రూరల్ మండలం, గొల్లగూడెం గ్రామం లోని నామ ముత్తయ్య వరమ్మల స్మృతి వనాన్ని సందర్శించి నివాళులర్పిస్తారు. సాయంత్రం 4 గంటలకు హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమవుతారు.

# కారు లారీ ఢీకొని,తృటిలో తప్పిన పెను ప్రమాదం

**సుల్తానాబాద్, జూలై 28 మన నేషనలిస్ట్**

సుల్తానాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మంగళవారం కారు, లారీ ఢీకొన్న ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో రెండు వాహనాలు స్వల్పంగా దెబ్బతిన్నప్పటికీ, వాహనాల్లో ప్రయాణిస్తున్న వారికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో పెను ప్రమాదం తృటిలో తప్పింది.ప్రమాదం కారణంగా ప్రధాన రహదారిపై కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకుని, వాహనాలను తొలగించి ట్రాఫిక్ పునరుద్ధరించారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.



# వాతావరణం పరిస్థితులకు అనుగుణంగా వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి

- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**మన నేషనలిస్ట్ ఆలేరు జూలై 28**

యాదాద్రి భువనగిరి జిల్లా మంగళవారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామం లో క్లస్టర్ రైతు వేదిక లో నిర్వహించిన ప్రత్యామ్నాయ పంటల పై అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పాల్గొని రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం గణనీయంగా తగ్గిన నేపథ్యంలో రైతులు ముందస్తు ప్రణాళికతో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేపట్టాలని సూచించారు.నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని అధిక నీటి అవసరం ఉన్న వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగలిగే,మార్కెట్ లో మంచి డిమాండ్, లాభదాయకత ఉన్నప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు త్రాగునీరు,సాగునీరు ప్రతి ఒక్కరికీ అత్యంత ముఖ్యమైన అంశాలని, అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. నీటి లభ్యతను బట్టి పంటల ఎంపిక చేసుకోవాలని,వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు తీసుకుని పంటల సాగు చేపట్టాలని రైతులకు సూచించారు.ప్రత్యామ్నాయ పంటల సాగుతో నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు రైతులకు మెరుగైన ఆదాయం వచ్చేలా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవసరమైన సాంకేతిక సూచనలు,మార్కెట్ సమాచారంఅందించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.రైతులు సంప్రదాయ పంటలపైనే ఆధారపడకుండా జొన్నలు, పెసలు, మినుములు,కంది ఆముదం,ఆయిల్ ఫామ్ వంటి పంటలపై దృష్టి సారించి, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా లాభదాయకమైన పంటలను ఎంచుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. రైతు వేదిక లో ఏర్పాటు చేసిన విత్తన మేళాలను రైతులు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి





రమణారెడ్డి,మున్సిపల్ కమిషనర్,తహసీల్దార్ వ్యవసాయ అధికారులు , సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వీబీ జీ రామ్ జీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**మన నేషనలిస్ట్ జిల్లా ప్రతినిధి నిర్మల్..**

వీ బీ జీ రామ్ జీ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని దేగాం గ్రామ సర్పంచ్ సిరం సుష్మరెడ్డి సూచించారు.జల సిరి కార్యక్రమం లో భాగంగా మంగళవారం దేగాం గ్రామం లో వీ బీ రాంజీ పథకం లో నీటి కుంట నిర్మాణ పనులను ప్రారంభించిన సందర్భంగా ఆమె మాట్లాడారు.ఎల్ ని నో ప్రభావంతో వర్షా బావ పరిస్థితులు తలుత్తున్నాయని నీటి నిలువ చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో పంట పొలాల్లో నీటి కుంటల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు ఉపయోగించుకోవాలని చెప్పారు. అదేవిధంగా వర్షపు నీటిని, మురికి నీటిని నిలువ ఉంచేందుకు ప్రతి ఇంట ఉపాధి హామీ పథకంలో ఇంకుడు గుంతల నిర్మాణం చేపడతే భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. నీటిని కాపాడుకునేందుకు ప్రభుత్వం జలసిరి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. నీటిని పొదుపు చేయడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.



# చారు మజుందార్ విప్లవ స్ఫూర్తి నేటి యువతకు మార్గదర్శకం

వర్ధంతి సందర్భంగా సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ నివాళులు.. సామాజిక న్యాయం కోసం యువత ముందుకు రావాలని సాంబయ్య పిలుపు

**జనగామ జిల్లా, జులై 28 (మన నేషనలిస్ట్):**

భారత విప్లవోద్యమ చరిత్రలో చారు మజుందార్ పోషించిన పాత్ర చిరస్మరణీయమని, ఆయన ఆలోచనలు, పోరాట స్ఫూర్తి నేటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ జనగామ జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య పేర్కొన్నారు. చారు మజుందార్ వర్ధంతి సందర్భంగా మంగళవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పార్టీ మండల కార్యదర్శి కొనకటి కళింగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు దొంగరి సోమయ్య చారు మజుందార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో సాంబయ్య మాట్లాడుతూ, 1967 నక్సల్బరి ఉద్యమం భారత విప్లవోద్యమ చరిత్రలో ఒక కీలక మలుపుగా నిలిచిందని పేర్కొన్నారు. దోపిడీ వ్యవస్థలకు వ్యతిరేకంగా పోరాట స్ఫూర్తిని రగిలించడంలో చారు మజుందార్ విశిష్ట పాత్ర పోషించారని అన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో దేశంలో నిరుద్యోగం, పేదరికం, సామాజిక అసమానతలు వంటి సమస్యలు కొనసాగుతున్నాయని పేర్కొంటూ, యువత ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, సమానత్వం కోసం చైతన్యవంతంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు కుల, మత, ప్రాంతీయ విభజనలకు అతీతంగా సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తూర్పాటి సారయ్య, కార్తీక్, పెద్ది రాహుల్, పొన్ను నాగేష్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని చారు మజుందార్‌కు ఘనంగా నివాళులర్పించారు.



# వక్ఫ్ భూమిలో అక్రమ టెలికమ్యూనికేషన్ టవర్ ఏర్పాటు?

చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు దర్గా కమిటీ వినతి

**వరంగల్ జిల్లా జూలై 27: మన నేషనలిస్ట్ ప్రతినిధి.**



హజ్రత్ జిందా బిక్కన్ దర్వేష్ దర్గా, మసీదుకు చెందిన రక్షిత వక్ఫ్ భూమిలో అక్రమంగా టెలికమ్యూనికేషన్ టవర్ ఏర్పాటు చేశారని ఆరోపిస్తూ, సంబంధిత బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దర్గా కమిటీ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదకు విజ్ఞప్తి చేసింది. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.దర్గా కమిటీ తెలిపిన వివరాల ప్రకారం, వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలం ఉరుస్ జాగీర్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 273, 274, 275, 276లో ఉన్న నోటిఫై చేయబడిన వక్ఫ్ భూమిలో తెలంగాణ వక్ఫ్ బోర్డు నుంచి ఎలాంటి చట్టబద్ధ అనుమతి, లిఖితపూర్వక సమ్మతి, చెల్లుబాటు అయ్యే లీజు ఒప్పందం లేదా నిరభ్యంతర పత్రం (ఎన్‌ఓసీ) లేకుండానే వాణిజ్య అవసరాల కోసం టెలికమ్యూనికేషన్ టవర్ ఏర్పాటు చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.వక్ఫ్ బోర్డు అనుమతి లేకుండా వక్ఫ్ ఆస్తిలో నిర్మాణాలు చేపట్టడం, వాణిజ్య అవసరాలకు వినియోగించడం వక్ఫ్ చట్ట నిబంధనలకు విరుద్ధమని కమిటీ పేర్కొంది. ఇది వక్ఫ్ ఆస్తి హక్కుల ఉల్లంఘనతో పాటు పవిత్ర ధార్మిక ఆస్తిపై అక్రమ ఆక్రమణగా పరిగణించాల్సిన అంశమని అభిప్రాయపడింది.అంతేకాకుండా, భారీ లోహ నిర్మాణాలతో ఏర్పాటు చేసిన టెలికమ్యూనికేషన్ టవర్ కారణంగా వక్ఫ్ ఆస్తికి నష్టం వాటిల్లే అవకాశం ఉందని కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది. టవర్ ఏర్పాటుకు సంబంధించిన అనుమతులు, ఒప్పందాలు, సంబంధిత పత్రాలను సమగ్రంగా పరిశీలించి, అక్రమంగా ఏర్పాటు చేసినట్లు తేలితే టవర్‌ను తక్షణమే తొలగించి, బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరింది. ప్రజావాణి కార్యక్రమంలో అందిన ఈ ఫిర్యాదుపై సంబంధిత శాఖల ద్వారా సమగ్ర విచారణ జరిపించి, వాస్తవాలను నిర్ధారించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని దర్గా కమిటీ విజ్ఞప్తి చేసింది. ప్రస్తుతం ఈ ఫిర్యాదుపై జిల్లా యంత్రాంగం పరిశీలన చేపట్టనున్నట్లు సమాచారం. ిగమనిక: ఈ కథనంలోని “అక్రమ టవర్ ఏర్పాటు“ అనే ఆరోపణలు దర్గా కమిటీ ఫిర్యాదులో చేసిన ఆరోపణల ఆధారంగా మాత్రమే పేర్కొనబడ్డాయి. సంబంధిత అధికారుల విచారణ అనంతరం వాస్తవాలు తేలాల్సి ఉంది.

# విస్నూర్‌లో ఘనంగా వనమహోత్సవం

- ఈతచెట్లు నాటడంతో హరిత సందేశం

ప్రొబేషనరీ సీఐ, ఎస్సై, సర్పంచ్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణకు పిలుపు

**జనగామ, జూలై28 (మన నేషనలిస్ట్ ):**

పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని, భావితరాలకు స్వచ్ఛమైన ప్రకృతిని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పాలకుర్తి ప్రొబేషనరీ సీఐ సంతోష్, ఎస్సై కె. పద్మ పిలుపునిచ్చారు. జనగామ జిల్లా పాలకుర్తి మండలం విస్నూర్ గ్రామంలో వనమహోత్సవం సందర్భంగా మంగళవారం ఈత చెట్లను నాటి హరిత సందేశాన్ని ప్రజల్లో విస్తరించారు.వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రొబేషనరీ సీఐ సంతోష్ మాట్లాడుతూ, వాతావరణ సమతుల్యతను కాపాడుకోవడంలో మొక్కల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. చెట్ల పెంపకం వల్ల వర్షపాతం పెరగడంతో పాటు భూగర్భ జలాలు పరిరక్షించబడతాయని పేర్కొన్నారు. ఎస్సై కె. పద్మ మాట్లాడుతూ, ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షిస్తే పచ్చదనం మరింత విస్తరిస్తుందని తెలిపారు. గ్రామ సర్పంచ్ బాలగాని రజితయాకయ్య గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ నార్లపురం శ్రీనివాస్, గౌడ కుల పెద్దలు, గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొని ఈత మొక్కలను నాటారు. అనంతరం మొక్కల సంరక్షణపై అవగాహన కల్పిస్తూ గ్రామాన్ని హరితవనంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వనమహోత్సవం సందర్భంగా గ్రామంలో పెద్ద ఎత్తున చేపట్టిన మొక్కల నాటకం కార్యక్రమం స్థానికులను ఆకట్టుకోగా, పర్యావరణ పరిరక్షణకు గ్రామస్థులంతా తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తామని ప్రతిజ్ఞ చేశారు.



మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక
RNI : TGTEL/25/A4284


# స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి!

## - మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ

**సుల్తానాబాద్, జూలై-28 మన నేషనలిస్ట్**

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు కృష్ణ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ తో కలిసి నాలుగో వార్డులోని పూసాల రోడ్డును సందర్శించారు. ఈ సందర్భంగా సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్ లకు ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగమైన ఫారాలను త్వరితగతిన పూర్తి చేసి, అర్హులైన ప్రతి ఓటరికి సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం మున్సిపల్ పరిధిలోని పలు వార్డులను సందర్శించి స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ కార్యక్రమం పురోగతిని పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు..



# రాష్ట్ర స్థాయిలోనూ సత్తా చాతిన వాలీబాల్ ఛాంపియన్లకు ఎస్సై ఉదయ్ అభినందనలు

**వెల్గటూర్ జూలై28 (మన నేషనలిస్ట్)**

ఇటీవల ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన జగిత్యాల జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో వెల్గటూర్ జట్టు అద్భుత ప్రదర్శనతో ఛాంపియన్‌గా నిలిచింది. ఈ అపూర్వ విజయాన్ని సాధించిన క్రీడాకారులను వెల్గటూర్ ఎస్సై ఉదయ్ కుమార్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేకంగా అభినందించారు.విజేతలకు శాలువాలు కప్పి,జ్ఞాపికలను అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్సై ఉదయ్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. క్రీడాకారులకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, వారికి అండగా నిలుస్తామని భరోసా కల్పించారు.క్రీడాకారుల విజ్ఞప్తి మేరకు త్వరలోనే వారికి జెర్సీలను (క్రీడా దుస్తులను) అందజేస్తామని హామీ ఇచ్చారు.రాబోయే రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలలోనూ వెల్గటూర్ జట్టు ఇదే క్రీడాస్ఫూర్తిని కొనసాగించి గెలుపొందాలని ఆయన ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో ఉపసర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు గంధ్ర ప్రతాప్ రావు,జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ గంధ్ర శ్రీకాంత్ రావు, వెల్గటూర్ వాలీబాల్ యూత్ క్లబ్ అధ్యక్షుడు నక్క సురేష్ పాల్గొన్నారు.వీరితో పాటు క్రీడాకారులు మూగల సంతోష్,మ్యాకల్ వికాస్, గుమ్ముల రాహుల్, మోతె సాయి, మంద ప్రేమ్ సాగర్, పోతు శ్రీకాంత్ తదితరులు ఈ సన్మాన కార్యక్రమంలో పాలుపంచుకున్నారు.



# ఎంపీడీవోకు ఎస్ఆర్‌డీఎస్ ఉద్యోగుల వినతిపత్రం

## మూడు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి

## ఆగస్టు 15 లోపు పే-స్కేల్ అమలు చేయకుంటే 16 నుండి సమ్మె

**పెన్‌పహాడ్, జూలై 28 మన నేషనలిస్ట్ :**

గత కొంతకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఏ. జానయ్యకు ఏపీఓ రవి ఎస్ఆర్‌డీఎస్ సిబ్బంది కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ.. రూరల్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ పరిధిలోని ఎస్ఆర్‌డీఎస్ - ఎఫ్‌టీఈ (ఖీజు) ఉద్యోగులుగా గత రెండు దశాబ్దాలుగా గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలలో నిరంతరం సేవలందిస్తున్నామని తెలిపారు. అయితే, గత ఏడాది కాలంగా వేతనాలు 3 నుండి 4 నెలలు ఆలస్యంగా ఇస్తున్నారని, ప్రస్తుతం కూడా మూడు నెలల జీతాలు పెండింగ్‌లో ఉండటంతో తాము, తమ కుటుంబాలు తీవ్ర ఆర్థిక, మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండ్ల అద్దెలు, స్కూల్ ఫీజులు, కరెంట్ బిల్లులు, బ్యాంకు ఈఎంఐలు (జుఏ×ం) చెల్లించలేక అవస్థలు పడుతున్నామని, కనీసం ఆఫీసులకు రావడానికి పెట్రోల్ ఖర్చులు కూడా లేని పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు.

**ప్రధాన డిమాండ్లు ఇవే:**

ఎస్ఆర్‌డీఎస్ ఎఫ్‌టీఈ ఉద్యోగులకు 2026 ఆగస్టు 15వ తేదీలోపు పే-స్కేల్ అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలి.రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగుల తరహాలోనే ప్రతి నెల 1వ తేదీన వేతనాలు చెల్లించాలి.పెండింగ్‌లో ఉన్న 3 నెలల వేతనాలను తక్షణమే విడుదల చేయాలి.సెలవు దినాల్లో విధులు నిర్వహిస్తున్నందుకు గాను తగిన ప్రయోజనాలు కల్పించాలి.క్యాడర్ స్ట్రెంత్ ఖరారు, పదోన్నతులు, బదిలీల పాలసీని అమలు చేయాలి.ముఖ్యమంత్రి ఆదేశించినప్పటికీ అధికారులు పే-స్కేల్ ప్రతిపాదనలను నిర్లక్ష్యం చేస్తున్నారని సిబ్బంది మండిపడ్డారు. తమ న్యాయమైన డిమాండ్లను ఆగస్టు 15 లోపు పరిష్కరించని పక్షంలో, ఆగస్టు 16 నుండి రాష్ట్రవ్యాప్తంగా దశలవారీ ఆందోళనలు, నిరసనలు మరియు సమ్మెకు దిగుతామని ఉద్యోగులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్‌డీఎస్ ఉద్యోగులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# మా ఎంపీ జోలికొస్తే.. ఖబర్దార్

- కళ్లుండీ చూడలేని కబోదులా..?
- నిత్యం ప్రజల్లోనే ఉంటూ ఎంపీ రఘురాం రెడ్డి చేస్తున్న అభివృద్ధి కనిపించడం లేదా?
- 130 ప్రశ్నలతో పార్లమెంటులో ప్రజాగళం
- రూ.6.45 కోట్లకు పైగా సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు ఆరోగ్య భరోసా
- రైల్వే, రహదారులు, కొత్తగూడెం ఎయిర్‌పోర్టుపై నిరంతర ప్రయత్నం
- తప్పుడు పోస్టులతో వికృతానందం పొందొద్దు.. మళ్లీ పునరావృతమైతే ఊరుకోం..
- బీఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్ నేతల హెచ్చరిక

**ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ జూలై 28**

ఖమ్మం: ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి రెండేళ్లుగా ప్రజల మధ్య ఉంటూ, నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తుంటే.. అవేమీ కనిపించనట్లు బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలకు దిగడం దారుణమని టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, ఐఎన్‌టీయూసీ నేత విప్లవ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు మొగిలిచర్ల సైదులు, జంగిపల్లి ప్రసాద్, పమ్మి రాజేష్, యాకూబ్ పాషా తదితరులు మండిపడ్డారు. సోమవారం ఖమ్మంలో వారు మాట్లాడుతూ.. కొందరు తమ ఎంపీపై తప్పుడు పోస్టులు పెట్టి వికృతానందం పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తున్న నిరాడంబర, నికార్సైన కాంగ్రెస్ నేతపై అవాస్తవ వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు. మరోసారి ఇలాంటి అసత్య ప్రచారాలకు పాల్పడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఏడు పార్లమెంట్ సమావేశాలు.. 130 ప్రశ్నలు.ఎంపీగా ఎన్నికైన నాటి నుంచి రఘురాం రెడ్డి పార్లమెంటులో నియోజకవర్గ సమస్యలను బలంగా వినిపిస్తున్నారని నాయకులు తెలిపారు. గడిచిన 24 నెలల్లో జరిగిన మొత్తం ఏడు పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొని 130 ప్రశ్నల ద్వారా ప్రజా సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లారని పేర్కొన్నారు. పార్లమెంటులో రికార్డు స్థాయి హాజరుతో చురుగ్గా వ్యవహరిస్తున్న ఎంపీని విమర్శించే ముందు ఆయన పనితీరును తెలుసుకోవాలని సూచించారు.

**ఉభయ జిల్లాల సమస్యలపై గళం**

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు సంబంధించిన కీలక సమస్యలను పార్లమెంటులో ప్రస్తావించిన ఘనత రఘురాం రెడ్డిదని పేర్కొన్నారు. కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ పునరుద్ధరణకు కేంద్ర ఆర్థిక సాయం కోరడంతో పాటు పోలవరం ప్రాజెక్టు కారణంగా ముంపు సమస్య ఎదుర్కొంటున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మారుమూల గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలని కేంద్రాన్ని కోరారని తెలిపారు.ఉభయ జిల్లాల్లో మిర్చి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కేంద్రం దృష్టికి తీసుకెళ్లారని చెప్పారు. క్షణికావేశంలో గడ్డి మందు (పారాక్వాట్) తాగి పలువురు ప్రాణాలు కోల్పోతున్న నేపథ్యంలో దానిని నిషేధించాలని పార్లమెంటులో కోరిన విషయాన్ని గుర్తుచేశారు. చారిత్రక నేలకొండపల్లి బౌద్ధ క్షేత్రాన్ని ప్రముఖ పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసి, అవసరమైన నిధులు కేటాయించాలని కేంద్రాన్ని కోరారని వివరించారు. రహదారులు.. రైల్వేల కోసం..కేంద్రంతో సంప్రదింపులు నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధి కోసం కేంద్ర మంత్రులు, ఉన్నతాధికారులను ఎంపీ పలుమార్లు కలిశారని నాయకులు తెలిపారు. 2024 నవంబర్ 27న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి ఖమ్మం-విజయవాడ జాతీయ రహదారి పనులు, కొత్తగూడెం జాతీయ రహదారి,డోర్నకల్-మిర్యాలగూడ రైల్వే లైన్ అలైన్‌మెంట్ మార్పు తదితర అంశాలపై చర్చించారని పేర్కొన్నారు. అదే ఏడాది డిసెంబర్ 4న రైల్వే బోర్డు ఛైర్మన్ సతీష్ కుమార్‌ను కలిసి డోర్నకల్-మిర్యాలగూడ రైల్వే లైన్‌తో పాటు నియోజకవర్గంలోని ఇతర రైల్వే సమస్యలపై వినతిపత్రాలు అందజేశారని తెలిపారు.



**కొత్తగూడెం ఎయిర్‌పోర్టుకు ప్రత్యేక చొరవ**

కొత్తగూడెంలో విమానాశ్రయం ఏర్పాటు ప్రతిపాదనను ముందుకు తీసుకెళ్లేందుకు ఎంపీ ప్రత్యేక చొరవ చూపారని నాయకులు చెప్పారు. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా బృందంతో క్షేత్రస్థాయి పరిశీలన జరిగేలా కృషి చేశారని పేర్కొన్నారు. రైల్వేలు, జాతీయ రహదారులు, విమానాశ్రయం వంటి దీర్ఘకాలిక అభివృద్ధి అంశాలపై కేంద్రంతో సమన్వయం చేస్తూ ముందుకు సాగుతున్న ఎంపీపై నిరాధార ఆరోపణలు చేయడం సరికాదన్నారు.

**రూ.31.42 కోట్లతో అభివృద్ధికి బాట.**

నియోజకవర్గ అభివృద్ధికి అందుబాటులో ఉన్న నిధులను సమర్థంగా వినియోగిస్తున్నారని వారు వివరించారు. ఎంపీ లాడ్స్ కింద రూ.9.42 కోట్లు, ఎంజీఎన్ఆర్ఈజీఎస్ కింద రూ.18 కోట్లు, ఎస్‌డీఎఫ్ కింద రూ.4 కోట్ల చొప్పున మొత్తంగా రూ.31.42 కోట్ల మేర నిధులతో అభివృద్ధి పనులకు చొరవ చూపారని తెలిపారు. 176 పనులు చేపట్టి సీసీ రోడ్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, చేతిపంపుల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇచ్చారని పేర్కొన్నారు. ఖానాపురం వద్ద రూ.3.47 కోట్లతో కొత్త వంతెన నిర్మాణానికి ఎంపీ ప్రత్యేక చొరవ చూపారని వివరించారు.

**1,905 మందికి రూ.6.45 కోట్ల ఆరోగ్య భరోసా..**

పేదలకు వైద్య చికిత్స విషయంలో ఎంపీ రఘురాం రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని నాయకులు తెలిపారు. ఎంపీ సిఫారసుతో ఇప్పటివరకు 1,864 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.6,45,81,500 ఆర్థిక సాయం అందిందన్నారు. అత్యవసర వైద్య చికిత్స కోసం మరో 41 మందికి రూ.79,80,000 విలువైన ఎల్ఓసీలు మంజూరయ్యాయని తెలిపారు. మొత్తంగా 1,905 మందికి రూ.6.45 కోట్లకు పైగా వైద్య సహాయం అందేలా కృషి చేశారని పేర్కొన్నారు.

**అభివృద్ధిని చూసి మాట్లాడండి**

"ప్రజల మధ్య తిరుగుతూ వారి సమస్యలను తెలుసుకోవడం.. వాటిని పార్లమెంటులో వినిపించడం.. కేంద్ర మంత్రులు, అధికారులను కలిసి పరిష్కారానికి ప్రయత్నించడం.. అందుబాటులో ఉన్న నిధులతో గ్రామాల్లో పనులు చేపట్టడం.. పేదలకు వైద్య సాయం అందించడం.. ఇవన్నీ ప్రజాప్రతినిధి పనితీరుకు నిదర్శనాలు కావా?" అని నాయకులు ప్రశ్నించారు. రాజకీయ విమర్శలు చేయడంలో తప్పులేదని, కానీ వాస్తవాలను వక్రీకరించి వ్యక్తిగతంగా ఎంపీ ప్రతిష్ఠను దెబ్బతీసేలా తప్పుడు పోస్టులు పెట్టడం సమంజసం కాదన్నారు. "కళ్లుండీ అభివృద్ధిని చూడలేని కబోదులుగా మారొద్దు. విమర్శించే ముందు వాస్తవాలు తెలుసుకోండి. ప్రజల కోసం పనిచేస్తున్న ఎంపీపై అసత్య ప్రచారం మరోసారి పునరావృతమైతే ఊరుకునేది లేదు.. ఖబర్దార్" అని బీఆర్ఎస్ నాయకులను హెచ్చరించారు.అభివృద్ధి, ప్రజాసేవే లక్ష్యంగా రఘురాం రెడ్డి సాగిస్తున్న ప్రస్థానం ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలను మరింత ప్రగతి పథంలోకి తీసుకెళ్తుందని వారు పేర్కొన్నారు.

# కుమారుని జ్ఞాపకార్థం చిన్నారులకు కుర్చీలు అందజేత

**మన నేషనలిస్ట్ /చిన్నశంకరంపేట జులై 28**

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట్ మండలం సూరారం గ్రామంలో అంగన్వాడి పిల్లలకు కుర్చీలు బాహకరించడం జరిగింది సూరారం గ్రామానికి చెందిన బుజ్జన్న నిహాల్ ఐదు సంవత్సరాల వయసు గల అబ్బాయి గత నాలుగు నెలల కింద హార్ట్ ఎటాక్ తో మరణించడం జరిగింది. అతని జ్ఞాపకార్థం వారి తండ్రి విజయ్ మరియు తాత నరహరి కలిసి అంగన్వాడి పిల్లలకు రంగు రంగుల కుర్చీలు ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిలుక నాగరాజు గ్రామపంచాయతీ కార్యదర్శి నాంపల్లి గ్రామ జిపిఓ లు రాజు మహేష్ పంచాయతీ పాలకవర్గ సభ్యులు జ్యోతి మహిపాల్ అంగన్వాడి టీచర్లు స్వప్న అనిత రేణుక తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# పేద విద్యార్థులు హాస్టల్లో చదువుతారు

## - స్థానిక సర్పంచ్ చంద్రశేఖర్

**మన నేషనలిస్ట్ /చిన్న శంకరంపేట: జులై 28**

పేద విద్యార్థులకు నోటు పుస్తకాలతో పాటు ఇతర సామాగ్రిని హాస్టల్ వార్డెన్ తులసిరాం ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ కంజర్ల చంద్రశేఖర్ అందించారు. మంగళవారం చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్లో విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు. పేద విద్యార్థులు హాస్టల్లో ఉంటూ ఉన్నత చదువులు చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ తులసి రామ్, బిక్షపతి శ్రీనివాస్,పాల్గొన్నారు.



# కేంద్ర & రాష్ట్ర ప్రభుత్వాలపై రైతుల పక్షాన గళం విప్పిన అశ్వాపురం మండల బీ ఆర్ ఎస్ పార్టీ

**(మన నేషనలిస్ట్) జులై 28, పినపాక ప్రతినిధి.**

అశ్వాపురం : ఈ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం నందు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు & పినపాక మాజీ శాసనసభ్యుడు శ్రీ రేగా కాంతారావు గారి ఆదేశాల మేరకు మండల బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, గత 10 సంవత్సరాల పాలనలో రైతులకు పుష్కలంగా దొరికిన యూరియా రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో పూర్తిస్థాయిలో యూరియా దొరకపోవడం చాలా బాధాకరం యాప్ ద్వారా రైతులు యూరియాని తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ షాపుల్లో లేని యూరియా యాప్ ల ద్వారా ఎలా వస్తుందని ఆయన అన్నారు. అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డిఏపీ 20/20 పత్తిబివరి పంట మరియు అన్ని రకాల పంటల రైతులకు గాని ఇంతవరకు అందించిన పాపాన పోలేదు డి ఏ పి 20/20 లను ప్రభుత్వం సమకూర్చకపోవడంతో రైతులు ప్రైవేట్ దుకాణాలలో కొనుగోలు చేసుకునే పరిస్థితి ఏర్పడినది. ఎలినో ప్రభావం వల్ల అరకొరా పడుతున్న వర్షాలకు రైతులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు ఈనాటి కూడా రైతు పి ఏ సి ఎస్ సొసైటీ కేంద్రాలలో స్టాక్ కొరకు ఇండెంట్ పెట్టినా గాని ఏ యొక్క సొసైటికి డి ఏ పి 20/20 కట్టలు ఈనాటి వరకు రైతులకి అందుబాటులో లేని దుస్థితి. అటువంటి పరిస్థితిలో ప్రవేట్ పెర్టిలేజర్ వ్యాపారస్తులను రైతుల ఆశ్రయించగా వాటికి కొన్ని లింక్ లు పెట్టి రైతుల గుండెల్లో గుదిబండ బడేలా ఆర్థిక భారం మోపుతూ ఈ పద్ధతిలోనే ప్రైవేట్ దుకాణాలలో డి ఏ పి 20/20బి1300 రూ"లతో రైతు కొనుగోలు చేసిన దానికి అనుగుణంగా 900 రూపాయలతో మరొక ప్రోడక్ట్ కొనుగోలు చేస్తేనే కలిపి ఇస్తామని ప్రైవేట్ దుకాణదారులు రైతులకు నడ్డి వీరిచే పరిస్థితి ఏర్పడినది అని ఆయన మండిపడ్డారు. ఈ యొక్క పరిస్థితిని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు దృష్టిలో పెట్టుకొని యూరియా & డిఏపి 20-20 లను రైతులకు



సకాలంలో అందించాలని అదేవిధంగా ప్రైవేట్ దుకాణాలపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని ప్రధాన ప్రతిపక్ష బీ ఆర్ ఎస్ పార్టీ గా డిమాండ్ చేస్తున్నాము. లేని సందర్భంగా మండల పరిధిలో ఉన్నటువంటి వ్యవసాయ కార్యాలయాల నందు రైతులతో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించిబిరోడ్డు రాస్తారోకో కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి,మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి,జాలే రామకృష్ణరెడ్డి,కందుల కృష్ణార్జునరావు,మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,సూదిరెడ్డి గోపిరెడ్డి,నియోజకవర్గం యస్ సి సెల్ అధ్యక్షులు వెన్న అశోక్ కుమార్,మండల యువజన అధ్యక్షుడు గద్దాల రామకృష్ణ,నెల్లిపాక సర్పంచ్ మంద్రు రామకృష్ణ,కళ్యాణపురం ఉపసర్పంచ్ చల్లా రాజేష్,గొర్రె ముచ్చ వెంకటరమణ,నజీర్ సోను,శెట్టిపల్లి శేఖర్,మురికిపూడి అశోక్,పవన్,తదితర నాయకులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**భూగర్భ జలాల సంరక్షణకు విస్తృతంగా ఫామ్ పాండ్ లు నిర్మించుకోవాలి:**

**కొట్ల (కె) గ్రామంలో ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశంలో పాల్గొన్న కలెక్టర్**

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.**

మన నేషనలిస్ట్ జిల్లా ప్రతినిధి....

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందించేలా ప్రభుత్వం కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, నిర్మల్ గ్రామీణ మండలం కొట్ల (కె) గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన లబ్ధిదారు మూడ నాగవ్వ కు చెందిన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశంలో పాల్గొన్నారు. లబ్ధిదారురాలు, అధికారులతో కలిసి రిబ్బను కత్తిరించి గృహ ప్రవేశం చేశారు. అనంతరం ఇంటిని మొత్తాన్ని పరిశీలించారు. ఇప్పటివరకు అందిన డబ్బుల వివరాలు వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గుడిసెలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇంటిని నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. హట్ సర్వేను పరిశీలించారు. అంతకుముందు గ్రామ శివారులో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను పరిశీలించారు. ఇండ్లకు సంబంధించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కల్పించిన వసతులను వాకబు చేశారు. విద్యుత్, త్రాగు నీరు, డ్రైనేజీ వంటి మౌళిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో మాట్లాడుతూ, గ్రామస్తుల వినతి మేరకు కేటాయింపు పూర్తి అవగా మిగిలిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అర్హులకు అందిస్తామన్నారు. ఇళ్ల స్థలాలు లేని అర్హులైనపేదలకుడబుల్బెడ్రూమ్ఇళ్లుఅందేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. సొంత స్థలాలు ఉన్న ఇళ్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు





నిర్మిస్తామని తెలిపారు. గ్రామంలో నిర్మిస్తున్న ఫామ్ పాండ్ ను పరిశీలించారు. రైతులంతా ఫామ్ పాండ్ ల నిర్మాణాలకు ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడి శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్ రవి బాబు, ఎంపీడీఓ సుధాకర్, సర్పంచ్ దుమాల రాజు, ఉప సర్పంచ్ రఘు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# యశోద హాస్పిటల్ లో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని పరామర్శించిన దొంతి మాధవరెడ్డి

వరంగల్/నర్సంపేట. మన నేషనలిస్ట్ ప్రతినిధి జూలై 28.

గుండెపోటుతో అస్వస్థకు గురై హైదరాబాద్ యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి పరామర్శించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.



# ఫామ్ పాండ్ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హెమంత కేశవ్ పాటీల్

**- ఆగస్టు నెలాఖరులోపు పనులు పూర్తి చేయాలి**

**- జిల్లా కలెక్టర్ హెమంత కేశవ్ పాటీల్ అధికారులకు ఆదేశం**

నాగర్ కర్నూల్, జూలై 28, మన నేషనలిస్ట్

నాగర్‌కర్నూలు జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని కోడేరు మండలంలో వీబీ-జీ రామ్ జీ వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ గ్రామీణ పథకం ద్వారా చేపడుతున్న ఫామ్ పౌండ్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మంగళవారం కోడేరు గ్రామ పరిధిలో నిర్మాణంలో ఉన్న పనులను పరిశీలించారు. మండల కేంద్రానికి చెందిన రైతు రవీందర్ తన 30 కుంటల వ్యవసాయ భూమిలో నిర్మిస్తున్న ఫామ్ పౌండ్ పనుల పురోగతిని కలెక్టర్ స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల ప్రగతిపై ఆరా తీసిన కలెక్టర్, పనులు ఏ దశలో ఉన్నాయని, ప్రస్తుతం ఎంత మంది కూలీలు పనిచేస్తున్నారని అధికారులను ప్రశ్నించారు. పనులను వేగవంతం చేసి ఆగస్టు నెలాఖరులోపు నాణ్యతతో పూర్తి పనుల్లో ఎలాంటి జాప్యం చోటుచేసుకోకుండా నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు. అనంతరం రైతు రవీందర్‌తో మాట్లాడిన కలెక్టర్, ఫామ్ పౌండ్ నిర్మాణం పూర్తయిన తర్వాత అందులో ఏ రకమైన చేపల పెంపకం చేపట్టాలని భావిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. చేపల పెంపకానికి సంబంధించి సాంకేతిక సూచనలు, ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలు లేదా ఇతర అవసరాలపై ఏవైనా సందేహాలు, సమస్యలు ఉంటే సంబంధిత మత్స్యశాఖ, వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి అవసరమైన మార్గదర్శకాలకు పెంపొందించుకోవాలన్నారు. పనుల వద్ద విధులు నిర్వహిస్తున్న కూలీలతో కూడా కలెక్టర్ మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వి.బి.జి రాంజీ పనులకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయో తెలుసుకుని, కూలీలకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వ్యవసాయానికి అనుబంధంగా చేపల పెంపకాన్ని ప్రోత్సహించే ఫామ్ పౌండ్లు రైతులకు అదనపు ఆదాయ వనరుగా ఉపయోగపడతాయని, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల ద్వారా రైతులు ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని, ఇందుకోసం అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్ణీత గడువులోపు పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత శాఖల అధికారులు మండల స్థాయి అధికారులు ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.



# కోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

**రోగులకు ,సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలి,**

**అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి,**

**రెగ్యులర్ స్టాఫ్ నర్స్ నియామకానికి చర్యలు తీసుకుంటామని హామీ,**

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన కలెక్టర్**

నాగర్ కర్నూల్, జూలై 28, మన నేషనలిస్ట్

ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు సమర్థవంతంగా అందించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అన్నారు. మంగళవారం కొల్లాపూర్ నియోజకవర్గంలోని కోడేరు మండల కేంద్ర ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, రోగులకు చికిత్స అందించే విధానం, మౌలిక సదుపాయాలు, మందుల లభ్యత, ప్రసూతి సేవలు, ల్యాబ్ సేవలు, పరిశుభ్రత, సిబ్బంది పనితీరు వంటి పలు అంశాలను కలెక్టర్ పరిశీలించి సంబంధిత వైద్యాధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఆసుపత్రికి చేరుకున్న జిల్లా కలెక్టర్‌కు వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్, ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, రోగుల సంఖ్య, అందుబాటులో ఉన్న వైద్య సిబ్బంది, ఔషధ నిల్వలు తదితర అంశాలను వివరించారు. అనంతరం కలెక్టర్ ఆసుపత్రిలోని వివిధ విభాగాలను సందర్శిస్తూ అక్కడి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ఆసుపత్రుల ప్రధాన బాధ్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులపై విశ్వాసంతో వస్తున్నందున వారికి మెరుగైన వైద్య సేవలు అందించేం దుకు వైద్యులు, సిబ్బంది అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. రోగులకు, వారి ఆరోగ్య సమస్యలను పూర్తిగా తెలుసుకుని సరైన చికిత్స అందించాలని, అవసరమైతే ఉన్నత వైద్య కేంద్రాలకు సకాలంలో రిఫర్ చేయాలని ఆదేశించారు. అవసరమైన అన్ని రకాల మందులు ఆసుపత్రిలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. మందుల కొరత కారణంగా ఒక్క రోగి కూడా ఇబ్బంది పడకూడదని, ఔషధ నిల్వలను నిరంతరం సమీక్షిస్తూ అవసరమైన మేరకు ముందుగానే ఇండెంట్ పంపించాలని వైద్యాధికారులకు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన ప్రతి ఒక్కరికీ ఉచితంగా అందించాల్సిన మందులు పూర్తి స్థాయిలో అందించాలని ఆదేశించారు. ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న వైద్య సేవలపై జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా ఆరా తీశారు. గత నెలలో, ప్రస్తుత నెలలో నమోదైన గర్భిణీలు, నిర్వహించిన ప్రసవాలు, హైరిస్క్ గర్భిణీల వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. గత నెలలో నాలుగు ప్రసవాలు నిర్వహించగా, ప్రస్తుత నెలలో ఇప్పటివరకు ఒక్క ప్రసవం కూడా జరగలేదని వైద్యులు వివరించారు. దీనికి ప్రధాన కారణం ఆసుపత్రిలో ప్రస్తుతం రెగ్యులర్ స్టాఫ్ నర్స్ లేకపోవ డమేనని వైద్యాధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ప్రసూతి సేవలను పూర్తి స్థాయిలో నిర్వహించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ విషయంపై స్పందించిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, సమస్యను వెంటనే జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్‌వో)తో చర్చించి రెగ్యులర్ స్టాఫ్ నర్సును అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రసూతి సేవలు స్థానికంగానే అందుబాటులో ఉండేలా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం కలెక్టర్ ఆసుపత్రిలోని ఫార్మసీ విభాగాన్ని పరిశీలించి మందుల నిల్వలు, రికార్డులు, పంపిణీ విధానాన్ని పరిశీలించారు. రోగులకు వైద్యులు సూచించిన మందులు పూర్తిగా అందుతున్నాయా లేదా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రయోగశాలను (ల్యాబొరేటరీ) సందర్శించి నిర్వహిస్తున్న పరీక్షలు, అందుబాటులో ఉన్న



పరికరాలు, పరీక్షల నిర్వహణ విధానాన్ని పరిశీలించారు. అవసరమైన అన్ని పరీక్షలు సకాలంలో నిర్వహించి రోగులకు త్వరితగతిన ఫలితాలు అందించాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలు, వార్డులు, చికిత్స గదులు, ఔషధ నిల్వ గదులను పరిశీలించిన కలెక్టర్ పరిశుభ్రత నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఆసుపత్రి ఆవరణ పరిశుభ్రంగా ఉండడంతో పాటు రోగులు, వారి సహాయకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆదేశించారు. ప్రతి విభాగంలో పారిశుద్ధ్య ప్రమాణాలను పాటిస్తూ ప్రజలకు మెరుగైన వాతావరణంలో వైద్య సేవలు అందించాలని, ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో విశ్వాసం పెరిగేలా వైద్యులు, సిబ్బంది సేవాభావంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. అధికారులు, వైద్యులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తే గ్రామీణ ప్రాంత ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించవచ్చని తెలిపారు. అంతకుముందుడ కోడేరు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన కలెక్టర్ ఆసుపత్రి తనిఖీకి ముందు కోడేరు మండల పరిధిలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ పరిశీలించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం పనులు వేగంగా పూర్తి కావాలనే ఉద్దేశంతో పలు నిర్మాణ ప్రదేశాలను సందర్శించి పనుల పురోగతిని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎలికంటి లక్ష్మి (భర్త: మహేష్) నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇంటిని సందర్శించిన కలెక్టర్, నిర్మాణ పనులు ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. గృహ నిర్మాణం ఎప్పటిలోగా పూర్తవుతుందని, గృహప్రవేశం ఎప్పుడు నిర్వహించే అవకాశం ఉందని లబ్ధిదారులను ప్రశ్నించారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నిర్దేశిత గడువులోగా ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని సూచించారు. మండల పరిధిలో ఇప్పటివరకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల సంఖ్య, నిర్మాణం ప్రారంభమైన ఇళ్ల వివరాలు, వివిధ దశల్లో ఉన్న నిర్మాణాల పురోగతి గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. మంజూరైన ప్రతి ఇంటి నిర్మాణాన్ని వేగవంతం చేసి నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులకు అవసరమైన సాంకేతిక సహకారం, ఇంజినీరింగ్ పర్యవేక్షణ, ప్రభుత్వ మార్గదర్శకాలపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా అధికారులు క్రమం తప్పకుండా క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు అమలు చేస్తున్న ఈ పథకం లక్ష్యాలను సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు , ఎంపీడీవో విజయలక్ష్మి, హౌసింగ్ ఏఈ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి రాజు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు తమ వృత్తి ధర్మాన్ని కాపాడాలి

సిద్దిపేట మన నేషనలిస్ట్

ఉపాధ్యాయుల వృత్తి ధర్మం పాటిస్తూ, విద్యార్థుల అభివృద్ధి కోసం నైతిక విలువలు, బాధ్యతలు మరియు వృత్తిపరమైన ప్రమాణాలను పాటించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి ఉపాధ్యాయుల పని తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేస్తూ రిజిస్టర్ లో సంతకం చేయకుండా మధ్యాహ్న సమయంలో పలువురు ఉపాధ్యాయులు ఇంటికి వెళ్ళడం ఏంటని అసహనం వ్యక్తం చేశారు. రోజు ఇలాగే చేస్తున్నారా అంటూ ప్రిన్సిపల్ తో ఆరా తీశారు. టీచర్ డైరీ తనికి చేస్తూ టీచర్ డైరీ రాయకుండా టీచర్ డ్యూటీ చేస్తున్నారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీచర్ లను చూస్తుంటే విద్యార్థులకు పాఠాలు సక్రమంగా బోధిస్తున్నారా అని తరగతి గదిలోకి వెళ్ళి విద్యార్థులతో ఆరా తీశారు. ప్రిన్సిపల్ కు ఉపాధ్యాయులు, మిగతా సిబ్బంది వినకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న తీరు విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా ఉందని డిఈఓ రమేష్ కి ఫోన్ చేసి పాఠశాలపై, ఉపాధ్యాయులు పనితీరు, విద్యార్థులకు బోధించే పాఠ్యాంశాల గూర్చి విచారణ జరపాలని ఆదేశించారు. డిఈఓ సూచన మేరకు పాఠశాలకు విచ్చేసిన సెక్టోరియల్ అధికారి రామస్వామితో విద్యా సంవత్సరం నుండి పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యాంశ బోధనా, ఉపాధ్యాయులు పని తీరు, టీచర్ డైరీ, లెస్సన్ ప్లాన్ ప్రతిదీ ఇంకో ఇద్దరు అధికారులను పిలుచుకుని పూర్తి విచారణ జరిపి సాయంత్రం లోగా తన వద్దకు తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. ఉపాధ్యాయులు తమ వృత్తి విలువలు, వృత్తి ధర్మాన్ని కాపాడాలని, ఉపాధ్యాయుల విధుల్లో అశ్రద్ధ అంటే, విద్యార్థుల విద్య, భద్రత, పాఠశాల నిర్వహణ లేదా తమ అధికారిక బాధ్యతలను నిర్లక్ష్యం చేయడం అని సమయపాలన పాటించి, క్రమం తప్పకుండా పాఠాలు బోధించాలి. పాఠాలను నాణ్యంగా బోధించి, విద్యార్థుల్లో జ్ఞానం, నైపుణ్యాలు మరియు మంచి విలువలను పెంపొందించాలి. విద్యార్థులకు ఆదర్శప్రాయమైన ప్రవర్తనను చూపాలి. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ప్రోత్సాహం ఇవ్వాలి. తల్లిదండ్రులు మరియు పాఠశాల యాజమాన్యంతో సమన్వయంగా పనిచేయాలి. నిరంతరం కొత్త బోధనా పద్ధతులు నేర్చుకుంటూ తన వృత్తి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలి.



# ధారారం గ్రామంలో టమాట పంటను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి గుండూరు అనిల్

నాగర్ కర్నూల్, జూలై 28, మన నేషనలిస్ట్



లింగాల మండలంలోని ధారారం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి గుండూరు అనిల్ టమాట పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పరిశీలనలో పంటపై బ్యాక్టీరియల్ స్పాట్ వ్యాధి లక్షణాలు కనిపించినట్లు గుర్తించారు. రైతులకు ఈ వ్యాధి నివారణకు 10 లీటర్ల నీటికి కాపర్ ఆక్సీక్లోరైడ్ 30 గ్రాములు + ప్లాంటోమైసిన్ 1 గ్రాము లేదా లికాపర్ ఆక్సీక్లోరైడ్ 30 గ్రాములు + స్ట్రెప్టోసైక్లిన్ 0.5 గ్రాములి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. వ్యాధి లక్షణాలు కొనసాగినట్లయితే లి710 రోజుల తరువాత మరోసారి పిచికారీ చేయాలనిలి తెలిపారు. అదేవిధంగా పంటలో లికాల్షియం లోపంలి కూడా గమనించినందున, లిలీటరు నీటికి కాల్షియం నైట్రేట్ 5 గ్రాములులి కలిపి ఆకులపై పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. అలాగే పొలంలో వ్యాధి సోకిన ఆకులు, కాయలను తొలగించి నాశనం చేయడం, పొలంలో పరిశుభ్రత పాటించడం, ఆకులు తడిగా ఉన్న సమయంలో వ్యవసాయ పనులు చేయకుండా ఉండడం ద్వారా వ్యాధి వ్యాప్తిని తగ్గించవచ్చని రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులు పంటలో కనిపిస్తున్న సమస్యలను మండల వ్యవసాయ అధికారికి వివరించగా, వాటి నివారణకు అవసరమైన సాంకేతిక సూచనలు అందించారు. రైతులు వ్యవసాయ శాఖ సూచించిన సస్యరక్షణ చర్యలను పాటించి పంటను కాపాడుకోవాలని మండల వ్యవసాయ అధికారి కోరారు.

# అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

నాగర్ కర్నూల్, జూలై 28, మన నేషనలిస్ట్



బిజినపల్లి మండలం పాలెం శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ & సైన్స్ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో 202627 విద్యా సంవత్సరానికి డెయిరీ సైన్స్ విభాగంలో అతిథి అధ్యాపకుల (గెస్ట్ ఫ్యాకల్టీ) నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి మరియు అర్హత కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను అవసరమైన విద్యార్హతల ధృవపత్రాలు, మార్కుల మెమోలు, అనుభవ పత్రాలు మరియు ఇతర సంబంధిత పత్రాలతో కలిసి జూలై 29, 2026 సాయంత్రం 5.00 గంటలలోపు కళాశాల కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. ఇంటర్వ్యూ జూలై 30, 2026 ఉదయం 11.00 గంటలకు కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయంలో నిర్వహించబడుతుందని తెలిపారు. సంబంధిత సబ్జెక్టులో పీజీ లో జనరల్ అభ్యర్థులు కనీసం 55 శాతం, ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులు 50 శాతం మార్కులు సాధించి ఉండాలని పేర్కొన్నారు. సంబంధిత సబ్జెక్టులో పిహెచ్ డి/నెట్/ స్లెట్/సెట్ అర్హత కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని, అలాంటి అభ్యర్థులు అందుబాటులో లేని పక్షంలో సంబంధిత సబ్జెక్టులో పీజీ అర్హత కలిగిన వారిని పరిగణనలోకి తీసుకుంటామని వివరించారు. బోధన అనుభవం ఉన్న అభ్యర్థులకు అదనపు వెయిటేజ్ ఇవ్వబడుతుందని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. రాములు కోరారు.

# జల సిరి తో గ్రామాలకు జీవం అదనపు కలెక్టర్ హరి సింగ్

**పెన్ పహాడ్ జూలై 28 మన నేషనలిస్ట్ :**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జల సిరి కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరుల అభివృద్ధికి దోహదపడుతోంది. చెరువులు, కుంటలు, కాలువల పునరుద్ధరణతో వర్షపు నీటిని నిల్వ చేసే సామర్థ్యం పెరుగుతోంది అని సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ హరి సింగ్ అన్నారు. మంగళవారం పెన్ పహాడ్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జానయ్య అధ్యక్షతన జరిగిన జల సిరి అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ హరి సింగ్ ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఇంకుడు గుంత నిర్మించుకోవడం వలన భూమిలోకి నీరు పోయి జలాలు పెరిగే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు.జల సిరి కార్యక్రమం ద్వారా భూగర్భ జలాల మట్టం మెరుగుపడడంతో రైతులకు సాగునీటి అందుబాటు పెరిగే అవకాశం ఏర్పడుతోంది తాగునీటి సమస్యలు తగ్గడంతో పాటు పశువులకు కూడా నీటి కొరత నివారించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు.వర్షపు నీరు వృథా కాకుండా సంరక్షించడమే జలశ్రీ ప్రధాన లక్ష్యం. గ్రామాల అవసరాలకు అనుగుణంగా నీటి వనరులను అభివృద్ధి చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు కూడా ఈ కార్యక్రమం తోడ్పడుతోంది. ప్రజల భాగస్వామ్యంతో నీటి వనరులను కాపాడితే జలశ్రీ లక్ష్యాలు మరింత ఫలప్రదంగా మారుతాయని ఆయన సూచించినారు . భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించాలంటే ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణలో భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందని వారన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజశేఖర్ రెడ్డి, ఏపీఓ రవి, మండల వైద్యాధికారి రాజేష్, ఏవో అనిల్ కుమార్, ఎంపీ ఓ రాజేష్, ఏపిఎం అంజయ్య, వివిధ గ్రామాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# నల్లమల్ల నిర్వాసితులకు అన్ని వసతులతో పునరావాసం కల్పించాలి

## - 257 ఇళ్ల నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలి,

**నాగర్ కర్నూల్, జూలై 28, మన నేషనలిస్ట్**



బాచారం ఆర్ అండ్ ఆర్ కాలనీ అభివృద్ధి పనులపై జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో అధికారులకు కలెక్టర్ పలు కీలక ఆదేశాలు, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని నల్లమల్ల రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో నివసిస్తున్న నిర్వాసిత కుటుంబాలకు మెరుగైన జీవన వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం చేపడుతున్న పునరావాస కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. తొలి విడతలో నల్లమల్ల అటవీ ప్రాంతం నుంచి తరలించనున్న ఐదు గ్రామాలకు చెందిన 257 కుటుంబాల కోసం పెద్దకొత్తపల్లి మండలం బాచారం గ్రామ సమీపంలో ఏర్పాటు చేయనున్న రీహాబిలిటేషన్ అండ్ రీసెటిల్‌మెంట్ (ఆర్ అండ్ ఆర్) కాలనీ అభివృద్ధి పనులపై సోమవారం జిల్లా కలెక్టర్ తన చాంబర్‌లో జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ (డీఎంసీ) సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పునరావాసానికి సంబంధించిన అన్ని శాఖల అధికారులు పాల్గొని ఇప్పటివరకు అభివృద్ధి పనులకు అంచనాల ప్రతిపాదనలు , పనుల నిర్వహణ, భవిష్యత్ కార్యాచరణపై జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సవివరంగా చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ......, నల్లమల్ల అటవీ ప్రాంతం నుంచి పునరావాసం పొందుతున్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అన్ని మౌలిక వసతులతో కూడిన గృహాన్ని అందించేందుకు కట్టుబడి ఉందన్నారు. ఇందుకోసం బాచారం వద్ద గుర్తించిన స్థలంలో నిర్మించనున్న 257 గృహాల పనులను ఎలాంటి జాప్యం లేకుండా ప్రారంభించాలని స్పష్టం చేశారు. టెండర్ ప్రక్రియను అత్యంత వేగంగా పూర్తి చేసి అర్హత కలిగిన నిర్మాణ సంస్థను ఎంపిక చేయాలని, నిర్ణీత గడువులో నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా అన్ని ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశించారు. నిర్వాసిత కుటుంబాల జీవనోపాధికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వ్యవసాయ భూముల కేటాయింపును కూడా వేగవంతం చేయాలని కలెక్టర్ రెవిన్యూ అధికారులను ఆదేశించారు. లింగాల, పెద్దకొత్తపల్లి మండలాల పరిధిలో అటవీ శాఖ నుంచి రెవెన్యూ శాఖకు బదిలీ చేసిన భూములను వెంటనే రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేసేలా సి సి ఎల్ ఏ కు ప్రతిపాదనలు పంపి ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ప్రతి నిర్వాసిత కుటుంబానికి ఐదు ఎకరాల వ్యవసాయ భూమితో పాటు 250 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించి, ఇంటి నంబర్లు, సర్వే నంబర్లతో కూడిన పూర్తి పత్రాలను ఈ ఏడాది ఆగస్టు 10వ తేదీలోగా అందించేలా రెవెన్యూ శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని



ఆదేశించారు. భూముల కేటాయింపు ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. బాచారం వద్ద ఏర్పాటు చేస్తున్న ఆర్ అండ్ ఆర్ కాలనీలో నివసించనున్న కుటుంబాలకు అవసరమైన మౌలిక వసతులను సమగ్రంగా కల్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కాలనీకి విద్యుత్ సరఫరా కల్పించేందుకు అవసరమైన అనుమతులు ఇప్పటికే మంజూరైనట్లు సమావేశంలో అధికారులకు వివరించగా, మిగిలిన పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అదే విధంగా చిన్నారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అంగన్‌వాడీ కేంద్ర భవన నిర్మాణానికి, ప్రజల సౌకర్యార్థం పబ్లిక్ మూత్రశాలల నిర్మాణానికి జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో పరిపాలనా అనుమతులు జారీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. బాచారం ఆర్ అండ్ ఆర్ కాలనీలో రహదారులు, తాగునీటి సరఫరా, విద్యుత్ పంపిణీ, పారిశుద్ధ్య సదుపాయాలు, డ్రైనేజీ వ్యవస్థ, అంతర్గత రోడ్లు, వీధి దీపాలు, కమ్యూనిటీ అవసరాలకు సంబంధించిన మౌలిక వసతుల కోసం కృషి కల్పనపై ఆయా శాఖల వారీగా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ప్రతి శాఖ సమన్వయంతో పనిచేసి కాలనీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు. నిర్వాసిత కుటుంబాలు కొత్త ప్రాంతానికి వెళ్లిన తర్వాత ఎలాంటి అసౌకర్యం ఎదురుకాకుండా అన్ని సదుపాయాలు ముందుగానే సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, పునరావాస కార్యక్రమం ప్రభుత్వ అత్యంత ప్రాధాన్య అంశమని జిల్లా కలెక్టర్ చెప్పారు. ప్రతి శాఖ తనకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని అన్నారు. పనుల పురోగతిని నిరంతరం సమీక్షిస్తూ, ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించి ప్రాజెక్టు అమలులో జాప్యం లేకుండా చూడాలని సూచించారు. ఈ జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో కన్వీనర్ జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర, రెవెన్యూ అదనపు కలెక్టర్ బి. చిన్నయ్య, కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత మండలాల తహసీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తొర్రూరు పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రులను ఆకస్మికంగా తనిఖీ

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్.

విలేకరు ల కు సమాచారం లేకుండా తనిఖీలు.

ప్రయివేట్ హాస్పిటల్ ల కు క్లియరెన్స్ సర్టిఫికెట్ ఇచ్చుట కే నామ మాత్రపు తనికీలు.

ల్యాబ్ లు ఐ.వి సెట్ లు సర్జికల్ మెడిసిన్ ల పై బారి దోపిడీ.

**తొర్రూరు జూలై.28 మన నేషనలిస్ట్ )**



క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ లో భాగంగా మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ తొర్రూరు పట్టణంలోని డాక్టర్ గణేష్ స్కాన్ మరియు డెంటల్ హాస్పిటల్ ను, నిర్మల్ హాస్పిటల్ ను, సాయి మల్టీస్పెషల్టి హాస్పిటల్, విజయలక్ష్మి ప్రైవేట్ ఆస్పత్రులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో అధికారి ఆసుపత్రి రికార్డులను మరియు సర్టిఫికెట్లను, వ్యాధిగ్రస్తులకు కనీస సౌకర్యాలను పరిశీలించి, ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వాహకులకు మరియు డాక్టర్లకు నియమ, నిబంధనలు అనుసరించి, ఆసు పత్రులను కొనసాగించాలని మరి యు అనుమతులు లేకుండా కొన సాగిస్తే క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ మరియు పి ఎస్ సి పి ఎన్ డి టి ఆక్ట్ ప్రకారం స్కానింగ్ సెంటర్లు, ఆసుపత్రుల పై చట్టరీత్యచర్య, తీసుకుంటా మని ఆస్పత్రుల, నిర్వాహకులకు, డాక్టర్లకు సూచించి, అనుమతులు లేకుండా నడిపే ఆసుపత్రులను సీజ్ చేస్తామని అన్నారు. తొర్రూరు హాస్పిటల్ ఎలాంటి అవతవకులు లేవని నిర్వాహకుల కు క్లియర్ సర్టిఫికెట్ ఇచ్చుట కి తనికీలు.లిఏ ఒక్క పేషెంట్ కు సర్జికల్ ఐటమ్స్ కానీ మందులకు కానీ బిల్లులు ఇవ్వరూ. ఇది అధికారులకు కానరాదు.చర్యలు లేని తనిఖీలు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో రాజకుమార్, రాకేష్ మనోహర్, కృష్ణ, సత్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలిసిన శంషాబాద్ మండల ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (S.M.P.S.A) నూతన కార్యవర్గ సభ్యులు

**శంషాబాద్. జూలై 28. మన నేషనలిస్ట్ .**

నూతనంగా ఎన్నికైన శంషాబాద్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలిశారు. శంషాబాద్ మండలంలోని ప్రైవేట్ పాఠశాలల అభివృద్ధి, పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలు, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం తదితర అంశాలపై ఆయనతో చర్చించారు. చైర్మన్ మల్ రెడ్డి దేవేందర్ రెడ్డి, నూతన అధ్యక్షుడు లైజు థామస్, ప్రధాన కార్యదర్శి డి. సంతోష్ కుమార్, కోశాధికారి అమన్ రాయ్, రాజేష్, చంద్ర శేఖర్ గౌడ్, నిరంజన్ లు ఆయనను కలిశారు .ప్రైవేట్ పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల భవిష్యత్తుకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యే టీ. ప్రకాశ్ గౌడ్‌ను వారు కోరారు. తమకు సమయం కేటాయించి, సంఘం ప్రతినిధులతో ఆప్యాయంగా మాట్లాడిన ఎమ్మెల్యేకు నూతన కార్యవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



# కూరగాయల మార్కెట్ వద్ద ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలి

ఎమ్మెల్యేను కలిసిన అర్థిదారుల సంఘం నాయకులు

**శంషాబాద్. జూలై 28. మన నేషనలిస్ట్ .**

శంషాబాద్ కూరగాయల మార్కెట్ వద్ద ప్రతిరోజు ఎదురైతున్న ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆర్తి దారుల సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ సుభాష్ రెడ్డి, కృష్ణారెడ్డి, రమేష్, కూరగాయల మార్కెట్ ఆర్థిదారుల సంఘం సభ్యులు కలిసి మార్కెట్‌లో నెలకొన్న ట్రాఫిక్ సమస్యలు, పార్కింగ్ ఇబ్బందుల గురించి వివరించారు. వారి వినతిని ప్రకాష్ గౌడ్ సానుకూలంగా స్పందించి వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే కూరగాయల మార్కెట్‌లో రైతులు, వ్యాపారులు, సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ సీఐ ప్రమోద్ కుమార్ కు సూచించారు . . ట్రాఫిక్ నియంత్రణను మెరుగుపరచి, మార్కెట్ వద్ద పార్కింగ్ తో పాటు రాకపోకల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా మార్కెట్ ఆర్థిదారుల సంఘం సభ్యులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తమ సమస్యలపై వెంటనే స్పందించి చర్యలు తీసుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్, చలివేంద్రి సతీష్ రెడ్డి, సతీష్, సంజీవ్, దేవేందర్, బన్నీ, లింగం తదితరులు పాల్గొన్నారు.



# "జలసిరి" ఉంటేనే గ్రామం సస్యశ్యామలం కవ్వ గూడ గ్రామ సర్పంచ్ ఇందిరమ్మ ఈశ్వరయ్య

**శంషాబాద్. జూలై 28. మన నేషనలిస్ట్ .**

గ్రామంలో జలసిరి ఉంటేనే గ్రామం సస్యశ్యామలంగా ఉంటుందని కవ్వగూడ గ్రామ సర్పంచ్ కుక్కల ఇందిరమ్మ ఈశ్వరయ్య ముదిరాజ్ గ్రామస్తులకు సూచించారు. గ్రామంలో జలసిరిని పెంపొందించడానికి ఉద్దేశించి ఏర్పాటుచేసిన గ్రామసభ సర్పంచ్ అధ్యక్షతన మంగళవారం జరిగింది . గ్రామ సభలో ఆమె మాట్లాడుతూ భూగర్భ జలాలను కాపాడుకునే బాధ్యత గ్రామస్తుల చేతుల్లోనే ఉంటుందని ప్రతి ఒక్కరు తమ అభివృద్ధితో పాటు గ్రామ అభివృద్ధిలో కూడా పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు. ఇంటిదగ్గర పొలాలలో గ్రామంలో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాల్సిన ఆవశ్యకత గురించి ఇందిరమ్మ ఈశ్వరయ్య తెలియజేశారు. వాతావరణంలో ఏర్పడుతున్న మార్పుల కారణంగా సరి అయిన వర్షాలు కురువక తాగునీటికి సాగునీటికి కటకట ఏర్పడే పరిస్థితి ఉన్నదని తెలిపారు. వాతావరణ సమతుల్యాన్ని కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉన్నదని ఆమె తెలిపారు. ప్రత్యేక అధికారి ఎంపీడీఓ మున్ని గ్రామ అభివృద్ధి –జలసంరక్షణ గురించి ప్రజలతో చర్చించి వాటిని ఏర్పాటు చేయడం వలన జరిగే ప్రయోజనాలను వివరించారు. భూగర్భ జలాలను పెంచడం గ్రామంలో పచ్చదనాన్ని పెంచడం ఎంతో అవసరం అని మున్ని సూచించారు.ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టనున్న ఇంటింటికి ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ సోఫ్ పిట్స్, ప్రతి రైతుకు పంట కుంటలు, ప్రతి గ్రామానికి ఊట కుంటలు వంటి జల సంరక్షణ, భూగర్భ జలాల పెంపునకు సంబంధించిన కార్యక్రమాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు,మహిళా సంఘాల సభ్యులు, ప్రభుత్వ అధికారులు, రైతులు, గ్రామ పెద్దలు, యువకులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# కంటాయ పాలెం బాధితులకు ఆర్థిక సహాయం. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశానుసారం

**తొర్రూరు జూలై 28(మన నేషనలిస్ట్)**

తొర్రూరు మండలం కంటాయపాలెం గ్రామం లో వివిధ సామాజిక వర్గాలకు చెందిన గుండా బిక్షపతి, ఎండి యాకూబి, బండి భద్రమ్మ, రాగి భాస్కరాచారి, పల్లె పవన్, మొగిలి కొమురయ్య, ఈదునూరి సాయిలు గార్లు వివిధ కారణాల చేత మృతి చెందగా విషయం తెలుసుకున్న తొర్రుర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మడిపల్లి గ్రామ మాజీ ఎంపిటిసి జక్కా మహబూబ్ రెడ్డి మరియు జక్కా ఇంద్రసేన రెడ్డి లు వారి చిత్రపటాలకు పూలు వేసి నివాళులర్పించారు. అనంతరంవారి,కుటుంబాలనుఓదార్చిబాధిత,కుటుంబాలకు ఆర్థిక సహాయం ఒక్కొక్క కుటుంబానికి 3000 వేల చొప్పున ఏడు కుటుంబాలకు, 21000/–రూపాయలనగదును,మరియు ఒక్కొక్క కుటుంబానికి 25 కేజీల బియ్యం చొప్పున ఏడు కుటుంబాలకు కింటా 75 కేజీల బియ్యాన్ని అందించారు..మహబూబ్ రెడ్డిస్ఫూర్తితో, కంటయపాలెం గ్రామానికి చెందిన మల్యాల శ్రీశైలం గారు చనిపోయినప్రతి, కుటుంబానికి 1000 రూపాయలు చొప్పునఏడు,కుటుంబాలకు 7,000 రూపాయలు అందించారు. మల్యాల శ్రీశైలం గారు పుట్టుకతో వికలాంగుడు, అయినప్పటికీసొంత వ్యాపారం, ఏర్పాటు చేసుకుని,కంతాయపాలెంలోని నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడం ఆదర్శనీయం. పేదలకు తన వంతు సహకారం చేస్తున్న మల్యాల శ్రీశైలం ని అభినం దించి వారి సేవకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనం తరం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు టీపీసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డిల సహకారంతో అన్ని విధాలుగా ఆధుకుంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు గ్రామ ప్రజలు మహిళలు, యువకులుతదితరులు పాల్గొన్నారు.



# తహసిల్దార్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ హరి సింగ్ తనిఖీ

**పెన్ పహాడ్, జూలై 28 మన నేషనలిస్ట్ :**

పెన్ పహాడ్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని అడిషనల్ కలెక్టర్ హరి సింగ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించిన ఆయన, సిబ్బంది హాజరు పట్టికను, పలు ప్రభుత్వ రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.అనంతరం అడిషనల్ కలెక్టర్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియను వంద శాతం (100%) సజావుగా, ఎలాంటి లోపాలు లేకుండా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిశీలనలు వేగవంతం చేసి నివేదికలను సిద్ధం చేయాలన్నారు.అదేవిధంగా కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను, భూమి రికార్డుల అంశాలను ఆయన ప్రత్యేకంగా పరిశీలించారు. ధరణి సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించవద్దని, నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూడాలని స్పష్టం చేశారు. కార్యాలయానికి వచ్చే ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించి, వారికి అందుబాటులో ఉండాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ గుమ్మి రాజశేఖర్ రెడ్డి,, కార్యాలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ రాధారెడ్డి, ఆర్ఐ రంజిత్ రెడ్డి, అజీజ్ ఉన్నిసా బేగం, ఏఎస్ఓ నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నాణ్యమైన యూనిఫామ్‌లు అందించడమే లక్ష్యం

**కోడేరులో యూనిఫామ్ కుట్టు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ,**

**ఆగస్టు 15లోపు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు తొలి జత,**

**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్**

**నాగర్ కర్నూల్, జూలై 28, మన నేషనలిస్ట్**

ప్రభుత్వ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు (కేజీబీవీ), మోడల్ స్కూల్‌లు, మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల విద్యాలయాల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి ప్రభుత్వం అందించే ఉచిత స్కూల్ యూనిఫామ్‌లు నాణ్యతతో, సరైన కొలతలతో, నిర్దేశిత గడువులో అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కోడేరు మండల కేంద్రంలోని మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యూనిఫామ్ స్టిచ్చింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా క్లాత్ కటింగ్, దుస్తుల కుట్టు విధానం, నాణ్యత ప్రమాణాలు, పనుల పురోగతి, వస్త్రాల వినియోగం, కొలతల నమోదు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. యూనిఫామ్‌ల తయారీలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి దుస్తును విద్యార్థుల వ్యక్తిగత కొలతలకు అనుగుణంగా కుట్టాలని కలెక్టర్ సూచించారు. అనంతరం మహిళా టైలర్లతో మాట్లాడి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. కుట్టు పనుల్లో వేగంతో పాటు నాణ్యతకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని, విద్యార్థులు ధరించినప్పుడు సౌకర్యవంతంగా ఉండేలా కటింగ్, కుట్టు, ఫినిషింగ్ పనులను అత్యంత జాగ్రత్తగా పూర్తి చేయాలని ఆదేశించారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, కోడేరు మండలంలోని 33 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 2,138 మంది విద్యార్థులతో పాటు కేజీబీవీ, మోడల్ స్కూల్, మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల విద్యాలయాల్లోని 1,152 మంది విద్యార్థులకు మొత్తం 15 మంది మహిళా సంఘాల టైలర్లు యూనిఫామ్‌లను కుట్టుతున్నారు. ప్రభుత్వం మహిళా సంఘాలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ఈ బాధ్యతలను అప్పగించడం అభినందనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. మహిళా సంఘాలపై ప్రభుత్వం ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టే విధంగా బాధ్యతాయుతంగా పనిచేయాలని



సూచించారు. మండలంలోని మూడు గురుకుల విద్యాలయాల విద్యార్థులకు వచ్చే వారం రోజుల్లోనే రెండు జతల యూనిఫామ్‌లను పూర్తి చేసి అందజేయాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి స్వాతంత్ర్య దినోత్సవం అయిన ఆగస్టు 15లోపు ఒక జత యూనిఫామ్ తప్పనిసరిగా అందేలా చర్యలు తీసుకోవాలని, రెండో జత యూనిఫామ్‌ల పంపిణీని ఆగస్టు నెలాఖరులోగా పూర్తి చేసి ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫామ్‌లు అందేలా కార్యాచరణ చేపట్టాలని సూచించారు. కేజీబీవీ విద్యార్థులకు ఇప్పటికే రెండు జతల యూనిఫామ్‌లు పంపిణీ చేయడంతో మహిళా సంఘాల సభ్యులు, టైలర్లను కలెక్టర్ అభినందించారు. చివరిగా, యూనిఫామ్‌ల తయారీలో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, కుట్టు పనుల్లో ఎలాంటి లోపాలు లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అధికారులు మరియు మహిళా సంఘాలు సమన్వయంతో పనిచేసి నిర్ణీత గడువులో పనులను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట అదనపు డీఆర్‌డీఏ అధికారి రాజేశ్వరి, డీపీఎం కృష్ణ, ఏపీఎం సంతోష్, గౌస్, మండల స్థాయి అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, టైలర్లు తదితరులు ఉన్నారు.

# కాకతీయలో ఆషాడమాస గోరింటాకు ఉత్సవాలు

**సిద్దిపేట మన నేషనలిస్ట్**

స్థానిక సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కాకతీయ హైస్కూల్ లో ఆషాడ ఉత్సవాలలో భాగంగా గోరింటాకు పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లివిద్యార్థిని, విద్యార్థులు గోరింటాకు ఒకరికి ఒకరు పరస్పరం గోరింటాకు పంచుకొని ఆనందాన్ని పొందారు. అలాగే విద్యార్థులు పండుగ ప్రాముఖ్యతను తెలుసుకున్నారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ జగ్గు మల్లారెడ్డి హాజరయ్యారు అనంతరం మల్లారెడ్డి మాట్లాడుతూ మన సంప్రదాయం,మన సంస్కృతి, మన గర్వం, పిల్లల్లో చాటి చెప్పాలని కోరారు. సహజమైన గోరింటాకుతో ఆరోగ్యానికి ఆహ్లాదం, చల్లదనాన్ని పొందవచ్చు అన్నారు. ప్రకృతిలో లభించే ప్రతిదీ ఆస్వాదించాలని విద్యార్థులకు సూచించారు. తెలుగు సంప్రదాయాన్ని, పిల్లలకు అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని తెలిపారు గోరింటాకు ప్రాముఖ్యతను గూర్చి వివరించారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.




# వెన్న సీతారాం రెడ్డి జన్మదిన వేడుకలు తంగెళ్ళగూడెంలో కేక్ కట్ చేసిన పార్టీ శ్రేణులు

**పెన్‌పహాడ్ , జూలై 28 మన నేషనలిస్ట్ :**

బిఆర్ఎస్ పార్టీ నాయకులు వెన్న సీతారాం రెడ్డి జన్మదిన వేడుకలు తంగెళ్ళగూడెం గ్రామంలో సోమవారం ఘనంగా జరిగాయి. తంగెళ్ళగూడెం బిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు, 1వ వార్డు సభ్యులు కుక్కడపు నరేష్ గౌడ్, మాజీ సర్పంచ్ భాదే ధర్మయ్య, నాయకురాలు ఈశ్వరమ్మ, గ్రామ యూత్ అధ్యక్షులు కాకునూరి నాగరాజు గౌడ్ కలిసి కేక్ కట్ చేశారు. వెన్న సీతారాం రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మొలుగురి సుధాకర్, గునుగుట్ల కాశయ్య, చందా రామారావు, మామిడి శ్రీను, గునగంటి సైదులు, అనంతుల రవి పాల్గొన్నారు. వీరితో పాటు యూత్ నాయకులు అబ్బగాని వెంకటేష్, గునుగుట్ల రామారావు, అనంతుల యశ్వంత్, మామిడి ఆదర్శ్ గౌడ్, గ్రామ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



# రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరవేస్తున్న 'రైతు నేస్తం' కార్యక్రమం,

**కోడేరు రైతు వేదికలో రైతులతో కలిసి 100వ ఎపిసోడ్,**

**రైతులతో కలిసి వీక్షించిన జిల్లా కలెక్టర్, శాస్త్రీయ వ్యవసాయమే ప్రభుత్వ లక్ష్యం,**

**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్,**

**నాగర్ కర్నూల్, జూలై 28, మన నేషనలిస్ట్**

రైతులకు వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరవేయడం, మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగుపై అవగాహన కల్పించడం, వ్యవసాయంలో శాస్త్రీయ విధానాలను ప్రోత్సహించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'రైతు నేస్తం' కార్యక్రమం విజయవంతంగా 100వ ఎపిసోడ్‌ను పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా నాగర్‌కర్నూలు జిల్లా కోడేరు మండలంలోని కోడేరు రైతు వేదికలో రైతులు, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు మంగళవారం 100వ ఎపిసోడ్ కార్యక్రమాన్ని రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ వీక్షించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసిన, అనంతరం రైతు నేస్తం కార్యక్రమం 100 ఎపిసోడ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొని రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ....., రైతులకు సరైన సమయంలో సరైన సాంకేతిక సలహాలు అందించడం ద్వారా వ్యవసాయ రంగంలో గణనీయమైన మార్పులు తీసుకురావచ్చని తెలిపారు. రైతులు సంప్రదాయ సాగు విధానాలతో పాటు శాస్త్రీయ పద్ధతులను అవలంబిస్తే ఉత్పాదకత పెరగడంతో పాటు సాగు వ్యయాన్ని కూడా తగ్గించుకోవచ్చన్నారు. ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రైతుల ఆదాయాన్ని పెంచేందుకు పలు వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తోందని, వాటిని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమం ద్వారా వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులు, వ్యవసాయ అధికారులు నేరుగా రైతులతో మాట్లాడి పంటల సాగు, తెగుళ్ల నివారణ, వాతావరణ మార్పులు, నీటి యాజమాన్యం, వ్యవసాయ యాంత్రీకరణ, ఉద్యాన పంటలు, పశుసంవర్ధక రంగం, మత్స్యశాఖ, ప్రకృతి వ్యవసాయం, సేంద్రీయ సాగు, విలువ ఆధారిత వ్యవసాయం వంటి అనేక అంశాలపై సమగ్ర అవగాహన కల్పిస్తున్నారని చెప్పారు. నాగర్ కర్నూల్ జిల్లాలో రైతు నేస్తం కార్యక్రమానికి విశేష ఆదరణ లభిస్తోందని అధికారులు తెలిపారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన 100 ఎపిసోడ్ల ద్వారా దాదాపుగా లక్షన్నర మంది రైతులకు వ్యవసాయ సంబంధిత సాంకేతిక అంశాలపై శిక్షణ, అవగాహన కల్పించడం జరిగిందన్నారు. రైతులు తమ సందేహాలను నేరుగా నిపుణులను అడిగి నివృత్తి చేసుకునే అవకాశం కల్పించడం వల్ల ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా మారిందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వ్యవసాయ ఉత్పత్తి కమిషనర్ (గ్రాజ) రాష్ట్రస్థాయి రైతు నేస్తం కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల సాగు విధానాలను మార్చుకోవాల్సిన అవసరాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ అధికారులు శాస్త్రవేత్తలు వివరించారు. అధిక దిగుబడులు సాధించేందుకు శాస్త్రీయ సూచనలను తప్పనిసరిగా పాటించాలని రైతులకు సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటూ అవసరమైన సలహాలు, సేవలు అందించాలని కోరారు. రైతు నేస్తం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో విశేష కృషి చేసిన కోడేరు మండలానికి చెందిన ప్రగతిశీల రైతులు చీమర్ల వీరారెడ్డి, శెట్టిపల్లి లోకేశ్వర్, గడ్డంపల్లి బాలరాజులను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా శాలువాలతో సత్కరించి ప్రశంసాపత్రాలు అందజేశారు. వ్యవసాయ రంగంలో వినూత్న పద్ధతులను అనుసరిస్తూ ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నందుకు వారిని జిల్లా కలెక్టర్ అభినందించారు. అలాగే రైతులకు నిరంతరం సేవలందిస్తూ వ్యవసాయ శాఖ కార్యక్రమాల అమలులో కీలకపాత్ర పోషిస్తున్న కొమ్ము జనకిరాములు (ఏఈఓ, గంట్రావుపల్లె), అజ్జమోని రాధిక (ఏఈఓ, తెల్కపల్లి)లను కూడా ఘనంగా కలెక్టర్ ఈ సందర్భంగా సన్మానించారు. రైతులకు క్షేత్రస్థాయిలో సాంకేతిక సూచనలు అందిస్తూ వ్యవసాయ అభివృద్ధికి కృషి చేస్తున్న అధికారులు అభినందనీయులని కలెక్టర్ తెలిపారు.

పంటల ఎంపికలో స్థానిక వాతావరణ పరిస్థితులను తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలని, వ్యవసాయ శాఖ అధికారులు సూచించే శాస్త్రీయ సలహాలను పాటించాలని రైతులకు సూచించారు. వర్షపాతం తగ్గిన పరిస్థితుల్లో నీటి వృథాను నివారిస్తూ ప్రతి నీటి బొట్టును సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. వ్యవసాయంలో ఆధునిక సాంకేతికతను వినియోగించడం ద్వారా పంటల నష్టాలను తగ్గించడంతో పాటు అధిక దిగుబడులు సాధించే అవకాశం ఉంటుందని తెలిపారు.





రైతు నేస్తం కార్యక్రమం ద్వారా ప్రతి వారం రైతులకు వ్యవసాయ విశ్వవిద్యాలయాల శాస్త్రవేత్తలు, వివిధ శాఖల నిపుణులు, వ్యవసాయ అధికారులు ప్రత్యక్షంగా సాంకేతిక సూచనలు అందించడం వల్ల గ్రామీణ స్థాయిలో రైతుల్లో శాస్త్రీయ వ్యవసాయంపై అవగాహన గణనీయంగా పెరుగుతోందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు వెంటనే పరిష్కార మార్గాలు లభిస్తున్నాయని, వ్యవసాయంలో ఆధునిక పద్ధతుల అమలు విస్తరిస్తోందని, భవిష్యత్తులో కూడా రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరింత విస్తృతంగా రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధక, మత్స్య, అనుబంధ రంగాలకు సంబంధించిన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు చేరవేస్తామని నాగర్ కర్నూల్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చంద్రశేఖర్ తెలిపారు. రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చంద్రశేఖర్, కొల్లాపూర్ డివిజన్ ఆర్టికల్చర్ అధికారి లక్ష్మణ్, కోడేరు స్థానిక సర్పంచ్, కొల్లాపూర్ ఏడీఏ చిన్న హుస్సేన్, కోడేరు వ్యవసాయ అధికారి జ్యోతి, పెద్దకొతపల్లి వ్యవసాయ అధికారి శిరీష, వ్యవసాయ విస్తరణ అధికారి మధుసూదన్ రెడ్డి, ఇతర వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముదుమాల్ నిలువురాళ్ల ఎకో టూరిజం పార్కు అభివృద్ధి పనులకు మంత్రి వాకిటి శ్రీహరి శంకుస్థాపన

**కృష్ణ మన నేషనలిస్ట్**

చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమాభివృద్ధి, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని కృష్ణ మండలం లోని ముదుమాల్ గ్రామంలో ఉన్న చారిత్రక నిలువురాళ్ల ఎకో టూరిజం పార్కు అభివృద్ధి పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ..చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడంతో పాటు పర్యాటక కేంద్రాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. నిలువురాళ్ల పార్కును మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్ది, సందర్శకులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేలా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయితే ముదుమాల్ నిలువురాళ్ల పార్కుకు మరింత గుర్తింపు లభించడంతో పాటు పర్యాటకుల సంఖ్య పెరిగి స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయని మంత్రి పేర్కొన్నారు ఈ సందర్భంగా దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మన్ వేద కుమార్ మాట్లాడుతూ...ముదుమల్ నిలువు రాళ్లకు యునెస్కో గుర్తింపు కోసం ప్రపంచ వారసత్వ తాత్కాలిక జాబితాలో చోటు దక్కడం తెలంగాణకు గర్వకారణం అని, యూనెస్కో శాశ్వత గుర్తింపు కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. నిలువురాళ్ల ప్రాంతాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇది వరకు ఇక్కడ ఉన్న కలెక్టర్లు నిలువు రాళ్ళ పరిరక్షణ కోసం అవసరమైన చర్యలు చేపట్టారని గుర్తు చేశారు. యునెస్కో శాశ్వత గుర్తింపు కొరకు కొన్ని సూచనలు ఇచ్చారని వాటిని పాటించి గుర్తింపు పొందేలా కృషి చేయాలన్నారు. ఇదివరకే మంత్రి వాకిటి శ్రీహరి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని, ఇందుకు తగిన వసతులు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని 400 పాఠశాలల హెడ్మాస్టర్లకు శిక్షణ ఇచ్చి దాదాపు 60 వేల మంది విద్యార్థులు మూడుమాల్ నిలువు రాళ్ళను సందర్శించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే 20 మంది టూరిస్ట్ గైడ్లను ఏర్పాటు చేసి చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఇందుకు తగిన మ్యాప్ తయారు చేయాలన్నారు. ప్రజలు భాగస్వాములై ఇక్కడి విశిష్టతను ప్రపంచానికి తెలియజేసేలా అవగాహన కల్పించుకోవాలన్నారు. శాస్త్ర విజ్ఞానం రాకముందే 3 వేల సంవత్సరాల క్రితం నిలువురాళ్ల రూపంలో నక్షత్ర మండలాన్ని ఆనాడే రూపొందించారని తెలిపారు. మనకు వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో విశిష్టతను చాటేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ నాగలక్ష్మి, తహశీల్దార్ శ్రీనివాస్,ఎంపీడీవో కిషోర్ కుమార్, జీపీఓ సునీత, పంచాయతీ కార్యదర్శి రాజు,అధికారులు రషీద్, వెంకటేశ్ శెట్టి, స్థానిక సర్పంచ్ బాలరాజు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విజయప్ప గౌడ్, యూత్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్, కృష్ణ సర్పంచ్ నాగేంద్ర , విజయ్ గౌడ్, తమ్మప్ప,దేవేంద్రప్ప, రాజప్ప గౌడ, రాఘవేంద్ర, ఆంజనేయులు, ఆనంద్ గౌడ్, పల్లె సురేష్,గడుగు వెంకటేష్ ,నర్సప్ప, వేంకటేష్,నాయకులు పలువురు ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణం, భారీగా తరలివచ్చిన భక్తులు.

**శంషాబాద్. జూలై 28. మన నేషనలిస్ట్ .**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఘాన్సీమియా గూడ లోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో అమ్మవారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి, జమదగ్ని మహాముని కళ్యాణం మంగళవారం వందలాది మంది భక్తుల సమక్షంలో కన్నుల పండుగగా నిర్వహించారు. ప్రతి ఏటా ఆషాడ మాసంలో నిర్వహించే కళ్యాణ వేడుకలకు శంషాబాద్ లోని నలుమూలలతో పాటు షాద్నగర్ కొత్తూరు హైదరాబాద్ తదితర ప్రాంతాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. కళ్యాణ మహోత్సవాన్ని తిలకించడానికి భక్తులు ఉదయం నుండి ఆలయానికి చేరుకున్నారు. భారీ సంఖ్యలో భక్తులు తరలి రావడంతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. ఆలయ పండితులు మంత్రుచారణలతో స్వామివారి కల్యాణాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. కళ్యాణ మహోత్సవంలో ఆలయ ఈవో కే వెంకన్న, రికార్డ్ అసిస్టెంట్ మైపాల్ యాదవ్, ఆలయ అర్చకులు పగుడాల శ్రీశైలం, మడపతి మల్లికార్జున, అటెండర్ నవీన్, ఆలయ మాజీ చైర్మన్ రామ్నాథ్ ముదిరాజ్, పెద్ద షాపూర్ సర్పంచ్ దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్, మాజీ ఎంపిటిసి పూసలపాటి యాదయ్య గౌడ్, గుగ్గిళ్ళ కృష్ణ ముదిరాజ్ , మాజీ సర్పంచ్ దేవిక జగన్ గౌడ్,, జంగయ్య గౌడ్, షెడ్డు దాతలు షాద్ నగర్ కు చెందిన శ్రీదేవి సత్యనారాయణ , దేవాదాయ కమిటీ మాజీ సభ్యులు కుమ్మరి అనిత వెంకటేష్, మహేందర్ గౌడ్, అర్జున్ ముదిరాజ్, బండారి యాదయ్య, చేవెళ్ల మున్సిపాలిటీ ఆరో వార్డు కౌన్సిలర్ కందవాడ సుచితా బలవంత రెడ్డి, నాగం గిరి, కేశంపేట నవీన్ తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్నదాన దాతలు : కాటేదాన్ ప్రాంతానికి చెందిన భక్తుడు గణేష్ గౌడ్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



# శంషాబాద్ నూతన సిఐ సురేందర్ రెడ్డి ని కలిసిన మాజీ సర్పంచ్ పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

**శంషాబాద్. జూలై 28. మన నేషనలిస్ట్.**

ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని శంషాబాద్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన సురేందర్ రెడ్డిని జూకల్ గ్రామ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు . మంగళవారం జూకల్ మాజీ సర్పంచ్ పో రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మన్నే మల్లారెడ్డి, పాలమాకుల సింగిల్ విండో వైస్ చైర్మన్ పోరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, గ్రామ సీనియర్ నాయకుడు కోడూరి సదానందం, అల్లికలు తండా మాజీ ఉపసర్పంచ్ కే రాజు నాయక్, పగుడాల నరేష్ గౌడ్ తదితరులు నూతన ఇన్స్పెక్టర్ సురేందర్ రెడ్డి ని కలిసి శాలువా పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రశాంతి భద్రత పరిరక్షణ కోసం పాము పూర్తి సహకారాన్ని అందిస్తామని తెలిపారు.



# "ఝురి "లో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి 28 జూలై (మన నేషనలిస్ట్ )**



కెరమెరి మండల పరిధిలోగల ఝురి గ్రామంలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను మంగళవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పరిశీలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలు,బూత్ స్థాయి అధికారులతో మాట్లాడి ప్రక్రియ పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్ణీత గడువులోగా 100 శాతం పూర్తి చేయాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులు, పార్టీ ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఆత్రం సుగుణక్క సూచించారు. ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన ఓటర్ల వివరాలను నమోదు చేసి, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుజాయిత్ ఖాన్,ఇందిరా ఫెల్లోషిప్ జిల్లా కోఆర్డినేటర్ కొవ ఇందిర,యూత్ కాంగ్రెస్ ఆసిఫాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు కమల్ నాథ్ రెడ్డి, నియోజకవర్గం కోఆర్డినేటర్ ఎలగల సాయి కుమార్, మొహమ్మద్, అయుబ్ ఖాన్,గిడ్డప్ప, పెందోర్ బిల్లు బి ఎల్ ఎ కోవ బాధిరావు, బి ఎల్ ఓ లు మీరాబాయి, సావిత్రిబాయి, పద్మక్క ,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మానే సంతోష్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి 28 జూలై (మన నేషనలిస్ట్ )**



నార్నూరు మండలం తాడిహత్నూర్ గ్రామానికి చెందిన మానే సంతోష్ ను అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంతోష్ మానే మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి కుటుంబానికి తీసుకెళ్లి వారి ప్రగతి కోసం పాటుపడతానన్నారు. అదేవిధంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ టిపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కన్వీనర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఎమ్మెల్యే మనకొండూరు , ,ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా చైర్మన్, పరమేశ్వర్ కొల్లెట్కర్, డిసిసి జిల్లా అధ్యక్షులు నరేష్ జాదవ్, డిసిసి కార్యదర్శులకు మండల అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పెబ్బేరు రామలింగేశ్వర స్వామి ఆలయం దగ్గర వనమహోత్సవం

**- మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు, సిబ్బందితో కలిసి మొక్కలు నాటిన చైర్మన్.**

**పెబ్బేరు జులై28 మన నేషనలిస్ట్**

పరిశ పరిశుభ్రమైన పర్యావరణం, పచ్చని సమాజ స్థాపన కోసం నాటిన ప్రతి మొక్కను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన 'వన మహోత్సవం' కార్యక్రమంలో భాగంగా మంగళవారం పెబ్బేరు పురపాలక సంఘం పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ దగ్గర మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ గణేష్, కౌన్సిలర్లు శివ సాయి, పర్వీన్ షకీల్, భాగ్యలక్ష్మి శివ, కార్యాలయ సిబ్బందితో కలిసి ఆలయ పరిసరాల్లో వివిధ రకాల నీడనిచ్చే, పూల మొక్కలను నాటారు. మున్సిపల్ కమిషనర్ గణేష్ మాట్లాడుతూ... పట్టణంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు మున్సిపాలిటీ వ్యాప్తంగా అన్ని వార్డులు, బహిరంగ ప్రదేశాలు, ఆలయ ప్రాంగణాల్లో విస్తృతంగా మొక్కలు నాటుతున్నామని తెలిపారు. నాటిన మొక్కలకు రక్షణగా ట్రీ గార్డులు ఏర్పాటు చేయడంతో పాటు, నిత్యం నీరు అందించేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు ఆఫీసర్లు, స్థానిక నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.



# పారదర్శక ఓటరు జాబితా రూపొందించడమే లక్ష్యం

**ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి,**

**ఓటర్ల డిజిటలైజేషన్‌లో వేగం పెంచండి,**

**పస్పుల గ్రామంలో ఆకస్మికంగా తనిఖీ,**

**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్,**

**నాగర్ కర్నూల్, జూలై 28, మన నేషనలిస్ట్**

నాగర్‌కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని కోడేరు మండలం పస్పుల గ్రామంలో కొనసాగుతున్న ప్రత్యేక ఇంటేన్సివ్ రివిజన్ ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న డిజిటలైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలోని డిజిటలైజేషన్ కేంద్రాలను సందర్శించి, బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) నిర్వహిస్తున్న డిజిటలైజేషన్ పనులను నిశితంగా పరిశీలించారు. ఓటర్ల వివరాల నమోదు, మ్యాపింగ్, పెండింగ్ దరఖాస్తులు, వలస వెళ్లిన ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాల నమోదుపై అధికారులను ప్రశ్నించి పురోగతిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,డ.. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి ఓటరు వివరాలను పూర్తిస్థాయిలో ధృవీకరించి డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఓటరు జాబితా పారదర్శకంగా, తప్పుల్లేకుండా రూపొందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు.గ్రామంలోని 71వ పోలింగ్ కేంద్రంలో మొత్తం 1,116 మంది ఓటర్లు ఉండగా, ఇప్పటివరకు 938 మంది ఓటర్ల వివరాలను డిజిటలైజేషన్ చేసి 84 శాతం ప్రక్రియ పూర్తి చేసినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. అలాగే 72వ పోలింగ్ కేంద్రంలో మొత్తం 852 మంది ఓటర్లు ఉండగా, 727 మంది ఓటర్ల వివరాలను డిజిటలైజేషన్ చేసి 85 శాతం ప్రక్రియ పూర్తయినట్లు తెలిపారు.ఈ వివరాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్, మిగిలిన ఓటర్ల సమాచారాన్ని వేగంగా నమోదు చేసి నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. రెండు పోలింగ్ కేంద్రాల పరిధిలో ఇంకా ఎంత మంది ఓటర్ల మ్యాపింగ్ పెండింగ్‌లో ఉందని, దీర్ఘకాలంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి వివరాలు నమోదు చేశారా, మరణించిన ఓటర్ల



వివరాలను ఎన్నికల నిబంధనల ప్రకారం తొలగించేందుకు అవసరమైన ఆధారాలను సేకరించారా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ పెండింగ్‌లో ఉన్న వివరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వలస వెళ్లిన ఓటర్లను ఫోన్ ద్వారా సంప్రదించి వారి వివరాలను సేకరించాలని, అవసరమైతే కుటుంబ సభ్యుల ద్వారా సమాచారం పొందాలని కలెక్టర్ సూచించారు. మరణించిన ఓటర్లకు సంబంధించిన ధృవీకరణ పత్రాలను సేకరించి ఎన్నికల నిబంధనల ప్రకారం నమోదు చేయాలని, ఎటువంటి తప్పిదాలు చోటుచేసుకోకుండా పూర్తి జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఓటర్ల వివరాల నమోదు ప్రక్రియలో ఖచ్చితత్వం అత్యంత ముఖ్యమని, ప్రతి నమోదును మరోసారి పరిశీలించిన అనంతరం మాత్రమే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని బీఎల్‌వోలకు సూచించారు.డిజిటలైజేషన్ ప్రక్రియను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆలస్యం చేయరాదని, పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువైన ఆగస్టు 3వ తేదీలోగా 100 శాతం డిజిటలైజేషన్ పూర్తి అయ్యేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని, ప్రతి పోలింగ్ కేంద్రంలో రోజువారీ పురోగతిని పర్యవేక్షిస్తూ లక్ష్య సాధన దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట తహసిల్దార్ జమీల్,ఆర్.ఐ సురేందర్ , పోలింగ్ బూత్ స్థాయి అధికారులు తదితరులు ఉన్నారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం

**పొట్ట కూటి కోసం కోటి విద్యలు సమస్త ప్రాణకోటి నినాదం**

**అన్ని దానాల కన్నా అన్నదానం సమాప్త జీవరాశుల మనుగడ**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో మన నేషనలిస్ట్ జూలై 28.**



కొత్తగూడెం జిల్లా హెడ్ కోటర్ లో బస్టాండ్ మరియు రైల్వే స్టేసన్ పరిధిలో ఉన్న శరణార్థులకు మానవతా దృక్పథంతో మానవత్వం చాటిన జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ కారం.రాజారావు అన్ని దానాల్లో అన్నదానం మిన్న ఆకలితో ఎవరు అలమటించకూడదు అనే ఉద్దేశ్యంతో తన వంతు అప్పుడు అప్పుడు సహకారం ప్రతి మంగళవారం చేస్తూ శరణార్థులకు ఆకలి బాధలు తీరుస్తున్న జిల్లా అధికారికి ధన్యవాదాలు తెలుపుతున్న శరణార్థులు వీరి మంచి ఆలోచనలు అందరిలో ఉండాలి అని మానవత్వం చాటాలి అని వారి అభిమానులకు పిలుపునిచ్చారు.

# సీఎం సహాయానిధి చెక్కులు పంపిణి

**పెబ్బేరు జులై28 మన నేషనలిస్ట్**

డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు గారి ఆదేశాల మేరకు పెబ్బేరు పట్టణ కేంద్రానికి చెందిన ఆఫీఫా బేగం, కుటుంబ సభ్యులు గఫార్ కి 15,000/- వేల రూపాయల విలువైన జవీ=ఖీ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. కుటుంబ సభ్యులు జిల్లెల చిన్నరెడ్డి కి గౌని బుచ్చారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు ముస్తాక్, పాతపల్లి చంద్రశేఖర్, వీస ఖాజా, శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు.



# కర్ణాటక మాజీ మంత్రి బోసురాజుతో మంత్రి వాకిటి శ్రీహరి భేటీ

**కృష్ణ మన నేషనలిస్ట్**



తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి కర్ణాటక రాష్ట్ర మాజీ మంత్రి బోసురాజుతో రాయచూరు లో మంగళవారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ.,కర్ణాటక రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల అభివృద్ధికి కీలకమైన కొల్పూరు కుర్తికొండ బ్రిడ్జ్ కమ్ బ్యారేజీల నిర్మాణంపై విస్తృతంగా చర్చించారు. కృష్ణా నదిపై ప్రతిపాదిత బ్రిడ్జ్ కమ్ బ్యారేజీల నిర్మాణం ద్వారా రెండు రాష్ట్రాల ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగు పడటంతో పాటు సాగు, తాగునీటి అవసరాలకు కూడా ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ ప్రాజెక్టుల అమలుకు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని ఇరువురు నేతలు ఆకాంక్షించారు. సాధ్యమైనంత తొందరగా ఈ ప్రాజెక్ట్ ను ముందుకు తీసుకెళ్లాలని ఇరువురు నేతలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట కృష్ణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయప్ప గౌడ , సీనియర్ నాయకులు రాజప్ప గౌడ , ఆనంద్ గౌడ్ , యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్ , కృష్ణ మూర్తి , కీరప్ప పాటిల్ , రవి పాటిల్ , సంతోష్ పాటిల్,సోమ సంతోష్ , నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్‌రూం గృహాల నిర్మాణాలను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**పెబ్బేరు జులై28 మన నేషనలిస్ట్**

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటిస్తూ వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ పెబ్బేరు మండలం పాతపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్‌రూం గృహాల పనులను పరిశీలించి నిర్మాణాల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా నిర్మాణాల ప్రస్తుత స్థితిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. మొత్తం 48 గృహాలు స్లాబ్ దశలో ఉండగా, మరో 2 గృహాలు బేస్‌మెంట్ దశలో ఉన్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. పనులు ఎప్పటి వరకి పూర్తవుతాయనే అంశంపై కాంట్రాక్టర్‌తో మాట్లాడిన కలెక్టర్, నిర్ణీత గడువులోగా అన్ని గృహాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటిస్తూ, పనుల వేగాన్ని మరింత పెంచాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. పనులకు సంబంధించిన బిల్లులు త్వరితగతిన విడుదలయ్యేలా జిల్లా యంత్రాంగం తరఫున అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నిర్మాణాల అమలులో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని కాంట్రాక్టర్‌కు సూచించిన కలెక్టర్, అధికారులు కూడా పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు పురోగతిని సమీక్షించాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో హౌసింగ్ పీడీ విటోభా, సంబంధిత శాఖ అధికారులు, పీ ఆర్ ఇంజినీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# నార్సింగి ఓటర్ల నమోదు ప్రక్రియ పై బి.ఆర్.ఎస్ పార్టీ ఆరా

**- నార్సింగి డిప్యూటీ కమిషనర్ కు వినతి పత్రం అందించి వివరాలు తెలుసుకున్న నాయకుల బృందం**

**నార్సింగి, జూలై28, (మన నేషనలిస్ట్):**

నార్సింగి మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' (ూ×=) మరియు ఓటర్ల నమోదు ప్రక్రియ మందకొడిగా సాగుతోందని దీ=ూ నార్సింగి సర్కిల్ అధ్యక్షుడు కె. విష్ణువర్ధన్ రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఆధ్వర్యంలో పార్టీ నాయకుల ప్రతినిధి బృందం నార్సింగి డిప్యూటీ కమిషనర్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో బిఎల్ఓ ల పనితీరును ఆయన అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు కేవలం 50 శాతం పనులే పూర్తయినట్లు వారు తెలిపారు. ఇంకా చాలా మంది అర్హులైన పౌరుల పేర్లు ఓటర్ల జాబితాలో చేరాల్సి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ దృష్టికి కొన్ని ప్రధాన అంశాలు తీసుకువచ్చారు. మైనారిటీల సౌకర్యార్థం ఎస్ఐఆర్ వివరాలు కేవలం తెలుగులో ఉండటం వల్ల మైనారిటీ వర్గాలకు పూర్తిస్థాయిలో అవగాహన అందడం లేదని, దాన్ని ఉర్దూలోకి కూడా అనువదించి అందుబాటులో ఉంచాలని కోరారు. మున్సిపల్ ప్రాంతంలో అత్యధిక శాతం మంది అద్దెదారులుగా నివసిస్తున్నందున, వారి ఓట్ల నమోదుకు అనుసరిస్తున్న మార్గదర్శకాలపై స్పష్టత ఇవ్వాలని చర్చించారు. ఎన్నికల జాబితా సవరణలో భాగంగా ఎలాంటి తప్పుడు లేదా బోగస్ ఓట్లు నమోదు కాకుండా కఠినమైన నిఘా పెట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు షేక్ ముక్తార్, పార్టీ నాయకులు పెద్దపులి కిషన్, గణేష్ ముదిరాజ్, నరసింహా, మల్లేష్, గణేష్ రెడ్డి, చిరంజీవి, మహిపాల్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఊపిరితిత్తుల వ్యాధులకు శస్త్రచికిత్స అవసరం లేదు

**అత్యాధునిక ఇంటర్వెన్షనల్ పల్మనాలజీతో కోత లేకుండానే చికిత్స**

**యశోదా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ప్రణయ్ సాయి చంద్రగిరి**

**ఖమ్మం, బ్యూరో మన నేషనలిస్ట్ జూలై 28జూలై 28 :**

ఊపిరితిత్తుల క్యాన్సర్, శ్వాసనాళాల అవరోధం, ఊపిరితిత్తుల్లో నీరు చేరడం, దీర్ఘకాలిక దగ్గు, రక్తంతో దగ్గు, తీవ్రమైన శ్వాసకోశ వ్యాధులు వంటి సమస్యల నిర్ధారణ, చికిత్స కోసం గతంలో చాలాసార్లు పెద్ద శస్త్రచికిత్సలు అవసరమయ్యేవని, ఇప్పుడు ఆధునిక వైద్య సాంకేతికత అభివృద్ధితో ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ ద్వారా శరీరాన్ని పెద్దగా కోయకుండా, అత్యల్ప గాట్లతోనే అనేక క్లిష్టమైన ఊపిరితిత్తుల వ్యాధులను గుర్తించి సమర్థవంతంగా చికిత్స చేయడం సాధ్యమవుతోందని హైదరాబాద్ మలక్‌పేట్ యశోదా ఆసుపత్రి వైద్యులు, ఎం.డి(రెస్పిరేటరీ మెడిసిన్), డి.ఎం(పల్మనరీ, క్రిటికల్ కేర్ స్లీప్ మెడిసిన్) డాక్టర్ ప్రణయ్ సాయి చంద్రగిరి పేర్కొన్నారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మలక్‌పేట్‌లోని యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో అత్యాధునిక ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఊపిరితిత్తుల క్యాన్సర్, శ్వాసనాళాల ఇరుకుదనం, పునరావృతమయ్యే ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్లు, ప్లూరల్ ఎఫ్యూషన్, ఎంపిసీమా వంటి క్లిష్టమైన శ్వాసకోశ వ్యాధులకు అత్యల్ప జోక్యంతో, తక్కువ నొప్పితో, వేగవంతమైన కోలుకునే విధంగా ఆధునిక చికిత్సలు అందిస్తున్నామని తెలిపారు. ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ అంటే... ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ అనేది శ్వాసకోశ వైద్యశాస్త్రంలో అత్యాధునిక సూపర్ స్పెషాలిటీ. ఇందులో ప్రత్యేక బ్రాంకోస్కోపీలు, అల్ట్రాసౌండ్ ఆధారిత సాంకేతికతలు, చిన్న రంధ్రాల ద్వారా చేసే చికిత్సా విధానాలను ఉపయోగించి ఊపిరితిత్తులు, శ్వాసనాళాలు, ఛాతీ లోపలి భాగంలోని అనేక క్లిష్టమైన వ్యాధులను నిర్ధారించి చికిత్స అందిస్తారు. సాంప్రదాయ శస్త్రచికిత్సలతో పోలిస్తే ఇవి అత్యల్ప జోక్యంతో పూర్తవుతాయి. ఫలితంగా రోగికి నొప్పి తక్కువగా ఉండటంతో పాటు త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని డాక్టర్ ప్రణయ్ సాయి తెలిపారు. అందుబాటులో ఉన్న అత్యాధునిక సేవలు : యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ సేవలు అందుబాటులో ఉన్నాయి. ఎండోబ్రాంకియల్ అల్ట్రాసౌండ్ (ఉఴఖీ) ద్వారా ఊపిరితిత్తుల క్యాన్సర్ నిర్ధారణ, స్టేజింగ్, అడ్వాన్స్డ్ ఫ్లెక్సిబుల్, రిజిడ్ బ్రాంకోస్కోపీ, శ్వాసనాళాల్లో ఏర్పడిన కణితులు, అవరోధాల తొలగింపు, ఎయిర్వే స్టెంటింగ్, క్రయోథెరపీ, ఎలక్ట్రోకాటరీ ద్వారా శ్వాసనాళాల చికిత్స, ఊపిరితిత్తుల చుట్టూ పేరుకునే ద్రవం తొలగింపు (ప్లూరల్ ఇంటర్వెన్షన్స్), మెడికల్ థొరాకోస్కోపీ, ఎంపిసీమా రోగులకు బ్రాంకోస్కోపిక్ లంగ్ వాల్యూమ్ రిడక్షన్, ఇమేజ్ గైడెడ్ బయాప్సీలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.రోగులకు కలిగే ప్రయోజనాలు ఈ ఆధునిక చికిత్సా విధానాల ద్వారా రోగులకు అనేక ప్రయోజనాలు లభిస్తున్నాయన్నారు. పెద్ద శస్త్రచికిత్స అవసరం తగ్గుతుంది, వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించే అవకాశం, నొప్పి తక్కువ, సంక్లిష్టతలు తగ్గుతాయి, ఆసుపత్రిలో ఉండే రోజులు తగ్గుతాయి, శ్వాసనాళాల అవరోధం, ఊపిరితిత్తుల్లో నీరు వంటి సమస్యలకు తక్షణ ఉపశమనం కలుగుతుంది. పెద్ద శస్త్రచికిత్స చేయించుకోలేని వృద్ధులు, ఇతర అనారోగ్య సమస్యలున్న రోగులకు కూడా సమర్థవంతమైన చికిత్స అందించవచ్చని తెలిపారు.



**విప్లవాత్మక మార్పులకు నాంది...**

'ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ శ్వాసకోశ వైద్యంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికింది. గతంలో పెద్ద శస్త్రచికిత్స అవసరమైన అనేక ఊపిరితిత్తుల వ్యాధులను ఇప్పుడు అత్యాధునిక మినిమల్లీ ఇన్వేసివ్ విధానాలతో సురక్షితంగా నిర్ధారించి చికిత్స చేయగలుగుతున్నామన్నారు. ముఖ్యంగా ఎండోబ్రాంకియల్ అల్ట్రాసౌండ్, అడ్వాన్స్డ్ బ్రాంకోస్కోపీ, మెడికల్ థొరాకోస్కోపీ, ఎయిర్వే ఇంటర్వెన్షన్స్, ఇమేజ్ గైడెడ్ విధానాల ద్వారా వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి, రోగికి తక్కువ నొప్పితో, తక్కువ రోజుల్లో కోలుకునేలా సమర్థవంతమైన చికిత్స అందించడం సాధ్యమవుతోందన్నారు. దీర్ఘకాలిక దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, రక్తంతో దగ్గు వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే పరీక్షలు చేయించుకోవడం వల్ల ప్రాణాంతక వ్యాధులను కూడా సకాలంలో గుర్తించి విజయవంతంగా చికిత్స చేయవచ్చని తెలిపారు. ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ ద్వారా చికిత్స : ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ ద్వారా క్రింది సమస్యలకు సమర్థవంతమైన చికిత్స అందించవచ్చు. ఊపిరితిత్తుల క్యాన్సర్, దీర్ఘకాలిక దగ్గు, శ్వాసనాళాల అవరోధం, పదేపదే వచ్చే ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్లు, ఊపిరితిత్తుల చుట్టూ నీరు చేరడం, ఛాతీలో లింఫ్ గ్రంథుల వాపు, తీవ్రమైన ఎంపిసీమా, ఇతర క్లిష్టమైన శ్వాసకోశ వ్యాధులకు చికిత్స అందుతుందన్నారు. దీర్ఘకాలిక దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, రక్తంతో దగ్గు, పదేపదే ఛాతీ ఇన్ఫెక్షన్లు, ఊపిరితిత్తుల్లో అనుమానాస్పద మార్పులు వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే నిపుణులను సంప్రదిస్తే అనేక ప్రాణాంతక వ్యాధులను సకాలంలో గుర్తించి సమర్థవంతంగా చికిత్స చేయవచ్చని మలక్పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యం తెలిపింది. యశోదా హాస్పిటల్స్ డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె. శ్రీనివాసరెడ్డి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర మాట్లాడుతూ, అత్యాధునిక బ్రాంకోస్కోపీ సూట్లు, ఎండోబ్రాంకియల్ అల్ట్రాసౌండ్, మెడికల్ థొరాకోస్కోపీ, ఆధునిక ఇమేజింగ్ సదుపాయాలు, అనుభవజ్ఞులైన ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ నిపుణులతో క్లిష్టమైన ఊపిరితిత్తుల వ్యాధులకు కూడా ప్రపంచ స్థాయి వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. అత్యాధునిక సాంకేతికత, శాస్త్రీయ చికిత్సా విధానాలు, బహుళ విభాగాల నిపుణుల సమన్వయంతో రోగులకు సురక్షితమైన, నాణ్యమైన వైద్య సేవలు అందించడం యశోదా ఆసుపత్రుల లక్ష్యమని వారు పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

**సాంకేతిక సమస్యల అధిగమించి నిర్మాణాలు పూర్తి చేయాలి**

**పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలి**

**రెండో విడత నిర్మాణాలకు పక్కా ప్రణాళిక రూపొందించండి**

**సమీక్షా సమావేశంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో మన నేషనలిస్ట్ జూలై 28.**

కొత్తగూడెం మొదటి విడత కింద ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేయాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అధికారులను ఆదేశించారు. మంగళవారం కొత్తగూడెంలోని క్యాంపు కార్యాలయంలో గృహ నిర్మాణ శాఖ, మున్సిపల్ కార్పొరేషన్, మండల ప్రజాపరిషత్ అధికారులతో ఇండ్ల నిర్మాణ పురోగతిపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. క్షేత్రస్థాయిలో నిర్మాణాల్లో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించి, పనులు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఇండ్ల నిర్మాణాలను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్క పేదవానికి సొంతింటి కల నెరవేరేలా యంత్రాంగం పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. అదేవిధంగా రాబోయే రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు సంబంధించి ఎలాంటి లోటుపాట్లు లేకుండా ముందస్తుగానే పక్కా ప్రణాళికలతో సంసిద్ధంగా ఉండాలని అధికారులను కోరారు. ప్రజాధనం వృథా కాకుండా, నాణ్యతా ప్రమాణాలకు పెద్దపీట వేస్తూ పేదలకు నాణ్యమైన ఇళ్లను అందించడంలో అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. నియోజకవర్గంలో జరుగుతున్న ఇతర అభివృద్ధి పనులపై ద్రుష్టి సారించి నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. సమీక్షా సమావేశంలో కార్పొరేషన్ కమిషనర్ సుజాత, చుంచుపల్లి ఎంపిడివో సుభాషిణి, లక్ష్మీదేవిపల్లి ఎంపిడివో సుస్మిత, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేస్తే పాలకులకు పుట్టగతులుండవు

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ విమర్శ**

**సిపిఎం సర్వేలో వెల్లడవుతున్న వాస్తవాలు.**

**వందమంది విద్యార్థులకు ఒకే ఒక్క టీచర్.**

**మంచినీళ్ళు లేక అల్లాడుతున్న విద్యార్థులు.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో మన నేషనలిస్ట్ జూలై 28.**

సిపిఎం కొత్తగూడెం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నేడు కూలీ లైన్ పాఠశాల యందు సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సర్వే బృందంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్, పట్టణ కమిటీ సభ్యులు సూరం ఐలయ్య, నాయకులు వై వెంకటేశ్వరరావు, గుగులోత్ గణేష్, రాజు, షేక్ అల్తాఫ్ పాల్గొన్నారు. ముందుగా కూలీ లైన్ పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలన చేయడం జరిగింది. స్తానిక పాఠశాల విద్యార్థుల చదువుతున్న తీరుని, మౌలిక సదుపాయాలు కల్పన విషయంలో, ఉదయం అల్పాహారం, బోజనాలు వండుతున్న తీరు పై చర్చించడం జరిగింది. అనంతరం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన అనంతరం విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలు తీవ్రంగా ఉన్నాయని ఆయన అన్నారు 100 మంది పైచిలుకున్న విద్యార్థులకు కూలీ లైన్ ప్రాథమిక పాఠశాలలో పర్మినెంట్ పోస్ట్ ఒకే ఒక్క టీచర్ మాత్రమే పాఠాలు బోధించడం ఏమిటని అన్నారు. మంచినీళ్లు సరిగా లేక ఉన్న వాటర్ ట్యాంక్ ని ఉపయోగించని పరిస్థితి ఉందన్నారు . వర్షం వస్తే క్లాసు బయట బురద మాయమైపోయి అధ్వానంగా తయారవుతుందన్నారు. ఐదు క్లాసు రూములు ఉండాల్సిన స్థానంలో మూడు




క్లాసులు రాములు మాత్రమే ఉన్నాయన్నారు రెండు రెండు క్లాసులను క్లబ్ చేసి కలుపుతూ పాఠాలను బోధిస్తున్నారన్నారు .అలా బోధించడం వల్ల చిన్నతరగతి విద్యార్థులకు పెద్ద తరగతి విద్యార్థులకు పాఠాలు ఎలా అర్థం అవుతాయని వారన్నారు. మినరల్ వాటర్ ప్లాంట్ ను, నీటి బోరు ఏర్పాటు చేసి మంచినీటి శాశ్వత పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రాథమిక విద్యార్థుల పాఠశాల సమస్యలకు నిలయాలుగా ఉంటే విద్యార్థులు ఎలా చేరతారని ప్రశ్నించారు. అందరికీ నాణ్యమైన విద్యా ప్రమాణాలు అందించాలని ప్రభుత్వం చెబుతున్న కల్లబొల్లి మాటలు నీటి మూటలే అని ఆయన విమర్శించారు. భవిష్యత్ లో విద్య వ్యవస్థను ప్రక్షాళన చేసే విధంగా ప్రభుత్వం చర్యకు చేపట్టాలని , అధిక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.

# సార్ పై ప్రత్యేక సమావేశం

**మన నేషనలిస్ట్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

నేడు 29-07-2026 (బుధవారం) ఉదయం 11.00 గంటలకు వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సర్ పై ప్రత్యేక సమావేశం ఈ సమావేశానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివసేన రెడ్డి హాజరవుతారు కావున ఈ సమావేశానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గం, అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్లు, మున్సిపల్ చైర్మన్లు వైస్ చైర్మన్లు,ముఖ్య నాయకులు హాజరు కావలసిందిగా విజ్ఞప్తి అదేవిధంగా ్యపట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మార్కెట్ యార్డ్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, సింగిల్ విండో అధ్యక్షులు,ఉపాధ్యక్షులు జిల్లాయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొనాలని కోరడమైనది







# తెలంగాణ ఉద్యమకారులకు తక్షణమే గుర్తింపు కార్డులు ఇవ్వాలి

**- కేకే కమిటీ పేరుతో కాలయాపన వద్దు**

**- గంధమల్ల బాలయ్య ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు**

**మన నేషనలిస్ట్ రామన్నపేట మండలం జులై 28**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన నిజమైన ఉద్యమకారులను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే గుర్తింపు కార్డులు జారీ చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు గంధమల్ల బాలయ్య డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ పిలుపుమేరకు సోమవారం రామన్నపేట మండల కేంద్రంలో ఉద్యమకారుల ఫోరం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేకే కమిటీని స్వాగతిస్తున్నప్పటికీ, కమిటీ పేరుతో కాలయాపన చేయకుండా రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల వారీగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న నిజమైన ఉద్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డులు అందజేయాలని కోరారు.ఉద్యమకారుల న్యాయమైన హక్కులను అమలు చేయాలని,ప్రతి ఉద్యమకారునికి 250 చదరపు గజాల ఇంటి స్థలం, రూ.25 వేల నెలవారీ పింఛన్,హెల్త్ కార్డు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఉద్యమంలో పాల్గొని కేసులు ఎదుర్కొన్నవారితో పాటు బైండోవర్ కేసులు ఎదుర్కొన్న ఉద్యమకారులను కూడా గుర్తించి వారికి న్యాయం చేయాలని,తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు ప్రత్యేకంగా న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో సాంస్కృతిక విభాగం కళాకారుల సంఘం జిల్లా కన్వీనర్ గంధమల్ల వెంకటేశం, ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకుడు రెబ్బాసు రాములు, టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం యాదగిరి, సీపీఐ మండల మాజీ కార్యదర్శి గంగాపురం యాదయ్య, స్థానికం దినపత్రిక చీఫ్ ఎడిటర్ డాక్టర్ కొండ మల్లేశం గౌడ్, రామన్నపేట మండల అధ్యక్షుడు నోముల శంకర్, ఉపాధ్యక్షుడు బొడ్డుపల్లి లింగయ్య,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి ఇమామ్, మాజీ ఉపాధ్యక్షుడు మద్దెగల్ల నరసింహ,కైరంకొండ సంతోష్,ఎర్ర రమేష్ గౌడ్, పెండం రవీందర్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



# ఆయిల్ పామ్ ఆదర్శ రైతుకు సత్కారం

**బయ్యారం,మన నేషనలిస్ట్ ,జులై 28.**

జిల్లా రైతువేదికలో రైతునేస్తం కార్యక్రమం విజయవంతంగా 100వ సంచిక పూర్తి చేసుకున్న సందర్భంగా బయ్యారం మండలం గంధంపల్లి గ్రామానికి చెందిన ఆదర్శ ఆయిల్ పామ్ రైతు వాంకుడోత్ వీర్యా ని జిల్లా వ్యవసాయ శాఖ ప్రత్యేకంగా సన్మానించి ప్రశంసాపత్రం అందజేశారు.ఆయిల్ పామ్ సాగులో ఆధునిక సాగు విధానాలను అనుసరిస్తూ రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నందుకు ఈ పురస్కారం అందజేసినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్,జిల్లా వ్యవసాయ అధికారి రైతును అభినందిస్తూ ఆయిల్ పామ్ వంటి అధిక ఆదాయం అందించే పంటలను రైతులు విస్తృతంగా సాగు చేయాలని సూచించారు.ఈ సందర్భంగా బయ్యారం మండల వ్యవసాయ అధికారి కే.రాజు వాంకుడోత్ వీర్యా కి అభినందించారు.వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మండలంలోని రైతులు కూడా ఆయిల్ పామ్‌తో పాటు ఇతర ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించి వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా మార్చుకోవాలని కోరారు.



# ప్రధాన రహదారి మరోసారి మృత్యుకూపంగా మారిన వైనం

**- వర్షాల కారణంగా రోడ్డు పూర్తిగా గుంతల మయం**

**- నడిరోడ్డులో ఏర్పడిన గొయ్యిలు వాహనదారులకు పెను ప్రమాదం**

**- పట్టించుకోని ఆర్ అండ్ బీ అధికారులు**

**(మన నేషనలిస్ట్) జులై 28, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం- మణుగూరు మార్గంలో ప్రతి రోజూ వందలాది మంది ప్రయాణికులు ఆర్టీసీ బస్సులు, పాఠశాల వాహనాలు, అంబులెన్స్‌లు, రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులతో రాకపోకలు సాగిస్తుండగా, ప్రతి ప్రయాణం ప్రాణాలతో చెలగాటంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణం..**

రోడ్డు మధ్యలో ఏర్పడిన లోతైన గొయ్యిలో వర్షపు నీరు నిల్వ ఉండటంతో దాని లోతు అంచనా వేయడం కష్టంగా మారింది. గుంతల చుట్టూ పేరుకుపోయిన ఇసుక కారణంగా ద్విచక్ర వాహనాలు జారి పడుతున్నాయి. రాత్రి వేళల్లో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారి, వాహనదారులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఆర్టీసీ బస్సులు కూడా గుంతల్లో ఇరుక్కుపోయి ఒకవైపు ఒరిగే పరిస్థితులు ఎదురవుతున్నాయని ప్రయాణికులు చెబుతున్నారు. ఈ రహదారి సమస్య కొత్తది కాదని స్థానికులు చెబుతున్నారు. గత వర్షాకాలంలో కూడా ఇదే పరిస్థితి నెలకొనగా, అప్పట్లో అధికారులు నామమాత్రంగా గుంతలను పూడ్చి చేతులు దులుపుకున్నారని ఆరోపిస్తున్నారు. నాణ్యతలేని మరమ్మతుల కారణంగా కొద్దిరోజుల్లోనే రోడ్డు మళ్లీ పాడై ప్రస్తుతం మరింత ప్రమాదకరంగా మారిందని అంటున్నారు. ప్రతి ఏడాది వర్షాకాలం వస్తే ఇదే దుస్థితి పునరావృతమవుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం..**

రోడ్డుపై భారీ గొయ్యిలు ఏర్పడిన విషయాన్ని పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి శాశ్వత చర్యలు చేపట్టలేదని స్థానికులు మండిపడుతున్నారు. ప్రమాదం జరిగాక స్పందించడం కాకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.








# ప్యారడైజ్ స్పెషల్ సాంగ్ కోసం కీర్తి సురేశ్?

నేచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా చిత్రం ది ప్యారడైజ్ పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. 'దసరా' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత వీరిద్దరి కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో సినిమాకు సంబంధించిన ఓ వార్త ఇప్పుడు ఫిలింనగర్‌లో చర్చనీయాంశంగా మారింది. తాజా ప్రచారం ప్రకారం, ఈ చిత్రంలో ఉండే ఓ హై-వోల్టేజ్ మాస్ స్పెషల్ సాంగ్ కోసం జాతీయ అవార్డు గ్రహీత కీర్తి సురేష్‌ను తీసుకోవాలని మేకర్స్ ఆలోచిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అయితే దీనిపై ఇప్పటివరకు చిత్రబృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఈ ప్రచారం నిజమైతే నాని, కీర్తి సురేష్ కాంబినేషన్ మరోసారి ప్రేక్షకుల ముందుకు రానుంది. గతంలో వీరిద్దరూ కలిసి నటించిన 'నేను లోకల్' మంచి విజయాన్ని అందుకుంది. అనంతరం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో వచ్చిన దసరాస లోనూ ఈ జంట మరోసారి ఆకట్టుకుని బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని నమోదు చేసింది. ఇప్పుడు అదే దర్శకుడు తెరకెక్కిస్తున్న ది ప్యారడైజ్ లో కీర్తి సురేష్ ప్రత్యేక గీతంలో కనిపించే అవకాశం ఉందనే వార్త అభిమానుల్లో ఆసక్తిని మరింత పెంచుతోంది. ఈ చిత్రానికి సంగీత దర్శకుడిగా అనిరుధ్ రవిచందర్ పని చేస్తున్నారు. ఇప్పటికే ఆయన అందించిన పాటలు దేశవ్యాప్తంగా భారీ ఆదరణ పొందుతున్నాయి. ఒకవేళ కీర్తి సురేష్ స్పెషల్ సాంగ్‌లో కనిపిస్తే, అనిరుధ్ మాస్ బీట్‌కు ఆమె డ్యాన్స్ మరో ప్రత్యేక ఆకర్షణగా నిలిచే అవకాశముందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. కీర్తి సురేష్ తెలుగు ప్రేక్షకులకు 'నేను శైలజ' సినిమాతో పరిచయమయ్యారు. తొలి చిత్రంతోనే తన సహజ నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఆమె, తర్వాత మహానటి లో సావిత్రి పాత్రను అద్భుతంగా పోషించి జాతీయ ఉత్తమ నటి అవార్డును అందుకున్నారు. ఆ తర్వాత 'సర్కారు వారి పాట', 'భోళా శంకర్' వంటి పెద్ద చిత్రాల్లో నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. కమర్షియల్ చిత్రాలతో పాటు నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్రలను కూడా సమానంగా ఎంపిక చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ప్రస్తుతం కీర్తి సురేష్ పలు క్రేజీ ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నారు. విజయ్ దేవరకొండ సరసన తెరకెక్కుతున్న 'రౌడీ జనార్దన్' చిత్రంతో పాటు, దర్శకుడు అనిల్ రావిపూడి రూపొందిస్తున్న వెంకటేష్,కళ్యాణ్ రామ్ మల్టీస్టారర్ చిత్రంలో కూడా ఆమె కథానాయికగా నటిస్తున్నారు. ఈ క్రమంలో ది ప్యారడైజ్ లో స్పెషల్ సాంగ్ చేసే అవకాశం ఉందనే ప్రచారం మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది.

# ట్రోల్స్‌ను అస్సలు పట్టించుకోవద్దు

## అభిమానులకు అల్లు అర్జున్ సూచన



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన అభిమానులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. హైదరాబాద్‌లోని యూసుఫ్‌గూడ శౌర్య భవన్‌లో అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 600 మందికి పైగా అభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన అల్లు అర్జున్, సోషల్ మీడియాలో నిత్యం ఎదురయ్యే అనవసరపు ట్రోల్స్, నెగెటివిటీపై తీవ్రంగా స్పందించారు. నెట్టింట జరిగే దుష్ప్రచారాలను, అనవసర వివాదాలను అస్సలు పట్టించుకోవద్దని, వాటికి ఎలాంటి స్పందన ఇవ్వకుండా సంయమనం పాటించాలని తన అభిమానులకు ఆయన హితవు పలికారు. అభిమానులందరూ సానుకూల ధోరణితో ముందుకు సాగాలని, తమ సమయాన్ని, శక్తిని మంచి పనులకే వెచ్చించాలని బన్నీ ఈ వేదికగా సందేశమిచ్చారు. అభిమానుల ఆప్యాయతకు కృతజ్ఞతలు తెలిపిన ఆయన, వారితో కలిసి ఫోటోలు దిగుతూ సందడి చేశారు. సినిమాల విషయానికి వస్తే.. అల్లు అర్జున్ ప్రస్తుతం అట్లీతో రాకా సినిమా చేస్తున్నాడు ఈ చిత్రంలో దీపికా పదుకొనే కథానాయికగా నటిస్తుండగా.. కళనిధి మారాన్ భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నాడు. ఈ చిత్రం అనంతరం లోకేష్ కనగరాజ్‌తో సినిమా చేయబోతున్నాడు బన్నీ.

# హారర్ థ్రిల్లర్ '418' విడుదల వాయిదా

మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో రూపొందుతున్న హారర్ థ్రిల్లర్ '418' కోసం ఎదురుచూస్తున్న సినీ అభిమానులకు స్వల్ప నిరాశ ఎదురైంది. జూలై 31న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కావాల్సిన ఈ చిత్రాన్ని వాయిదా వేస్తున్నట్లు చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. సోషల్ మీడియా వేదికగా ఈ విషయాన్ని వెల్లడించిన మైత్రీ మూవీ మేకర్స్, సినిమా విడుదలను వాయిదా వేస్తున్నామని తెలిపింది. అయితే ఈ నిర్ణయం వెనుక ఉన్న కారణాలను మాత్రం వెల్లడించలేదు. త్వరలోనే కొత్త విడుదల తేదీని ప్రకటిస్తామని అభిమానులకు హామీ ఇచ్చింది. ప్రస్తుతం చిత్రబృందం విడుదల వాయిదాకు సంబంధించి ఎలాంటి అధికారిక కారణం చెప్పలేదు. దీంతో సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు, విజువల్ ఎఫెక్ట్స్, సాంకేతిక అంశాలు లేదా విడుదల ప్రణాళికలో మార్పుల వల్ల ఈ నిర్ణయం తీసుకున్నారా అనే చర్చ సినీ వర్గాల్లో సాగుతోంది. అయితే ఈ అంశాలపై అధికారిక స్పష్టత రావాల్సి ఉంది. '418' ఒక ఇంటెన్స్ హారర్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది. ఇప్పటికే విడుదలైన ప్రచార సామగ్రి సినిమాపై ఆసక్తిని పెంచింది. ముఖ్యంగా సస్పెన్స్, భయానక అంశాలతో కథను తెరకెక్కిస్తున్నట్లు ప్రచారం జరుగుతుండటంతో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు ఏర్పడ్డాయి. ఈ చిత్రంలో ప్రీతి పగడాల కథానాయికగా నటిస్తున్నారు. ఆమెతో పాటు చరణ్ లక్కరాజు, సూర్య రాజ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. కొత్త తరహా కథాంశంతో తెరకెక్కుతున్న ఈ సినిమాలో ప్రతి పాత్రకూ కథలో ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఈ చిత్రానికి మరో ప్రధాన ఆకర్షణ దర్శకుడు ప్రశాంత్ నీల్ మద్దతు.

# రిజర్వేషన్లపై తన పేరుతో తప్పుడు ప్రచారాలు

## వాటిని నమ్మవద్దని కోరిన నటి శిల్పాశెట్టి



రిజర్వేషన్ల అంశంపై తన పేరుతో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న పోస్టులు పూర్తిగా అబద్ధమని, తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని నటి శిల్పా శెట్టి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆమె ఎక్స్ వేదికగా ఒక ప్రకటన విడుదల చేస్తూ.. తన పేరును ఉపయోగిస్తూ కొందరు కావాలని నిందలు వేస్తున్నారని, అది పూర్తిగా కల్పితమైన వార్త అని స్పష్టం చేశారు. నా పేరును ఉపయోగిస్తూ రిజర్వేషన్లపై వైరల్ అవుతున్న తప్పుడు ప్రకటనలు చూసి తీవ్ర షాక్‌కు గురయ్యాను. ఇది పూర్తిగా కల్పితం మరియు దుర్బుద్ధితో కూడిన చెత్త ప్రచారం. ఇలాంటి ఫేక్ న్యూస్‌ను ఎవరూ నమ్మకండి అంటూ శిల్పా రాసుకోచ్చింది.రిజర్వేషన్ వ్యవస్థను ఉద్దేశించి వైద్యులు, కులాల ఆధారంగా రోగులకు చికిత్స చేయాలంటూ శిల్పా శెట్టి ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ పెట్టినట్లుగా ఒక స్క్రీన్‌షాట్ నెట్టింట తీవ్ర కలకలం రేపింది. అయితే ఈ వివాదం ముదరకముందే శిల్పా స్పందించి ఆ వార్తలకు తెరదించింది. ఇక సినిమాల విషయానికొస్తే, శిల్పా శెట్టి ఇటీవల ధ్రువ సర్జా, సంజయ్ దత్, రవిచంద్రన్ ప్రధాన పాత్రల్లో నటించిన 'కేడీ: ది డెవిల్' అనే కన్నడ చిత్రంలో కనిపించారు. ప్రస్తుతం ఆమె 'మా హై నా' అనే ప్రముఖ రియాలిటీ కుకింగ్ షోకి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు.



# డిఫరెంట్ లవ్ స్టోరీ.. చెన్నై లవ్ స్టోరీపై నాగచైతన్య...

తనకు ప్రేమకథలంటే ఇష్టమన్నారు నటుడు నాగ చైతన్య. కొవిడ్ తర్వాత లవ్‌స్టోరీలు తెరకెక్కట్లేదని తాను బాధపడినట్లు చెప్పారు. కిరణ్ అబ్బవరం హీరోగా వచ్చిన తాజా చిత్రం 'చెన్నైలవ్ స్టోరీ'. ఈ సినిమా ప్రేక్షకాదరణ సొంతం చేసుకోవడంతో సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు నాగచైతన్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కొవిడ్ తర్వాత ప్రేమకథలు రావట్లేదని భయపడ్డా. ప్రేక్షకులు థియేటర్‌లకు వెళ్తారా.. ప్రేమకథలు చూస్తారా? అని అనుకున్నాను. ఇప్పుడు మళ్లీ ఆ ట్రెండ్ ప్రారంభమైంది. 'చెన్నై లవ్‌స్టోరీ'తో మంచి ప్రేమకథను అందించారు. ఇప్పటి వరకూ ఇద్దరు ప్రేమించుకోవడం పెళ్లి చేసుకోవడం ఇలాంటి కథలే చూశాం. కానీ, బ్రేకప్ ప్రేమకథ ఎలా ఉంటుందనేది ఇందులో చూపించారు. ఇప్పటి తరానికి బాగా కనెక్ట్ అయ్యే కథ ఇది. ఇలాంటి స్టోరీలు రావాలని ఎంతో ఎదురుచూశా. ఈ చిత్రం చూసిన తర్వాత చాలా ఆనందించా' అని నాగచైతన్య అన్నారు. సాయి రాజేశ్ ఈ కథను చాలా గొప్పగా రాశారని ప్రశంసించారు. కిరణ్ అబ్బవరం ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొని ఈ స్థాయికి వచ్చారని నాగచైతన్య అన్నారు. 'క' సినిమా ఈవెంట్‌లో కిరణ్ స్పీచ్ విని తాను ఎంతో బాధపడినట్లు చెప్పారు. సినిమా కోసం కిరణ్ ఎంతో కష్టపడతాడని తెలిపారు. శ్రీ గౌరీ ప్రియ కెరీర్‌లో ఈ సినిమా ఎప్పటికీ నిలిచిపోతుందన్నారు. ఈ చిత్రబృందమంతా ఎంతో కష్టపడి వర్క్ చేసిందని.. కొత్త వాళ్లను ప్రోత్సహించడంలో నిర్మాత ఎస్‌కేఎన్, దర్శకుడు సాయి రాజేశ్ ఎప్పుడు ముందుంటారని తెలిపారు. ఒక సినిమా పోస్టర్ మీద కలెక్షన్‌లు వేయడం కంటే ప్రేక్షకుల ఆదరణ సొంతం చేసుకోవడం నిజమైన విజయమని నాగచైతన్య అన్నారు.

PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656